ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

4-9-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 215, పేజీలు : 8+4 వెల : 8.00


## విపక్ష ఐక్యతకోసం నితీశ్ యత్నాలు

5లో

## జమ్ములో నేడు గులాం నబీ మొదటి సభ

# శిశు సంరక్షణకు చర్యలు

- బాలింతలు, చూలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ
- పిల్లల్లో న్యూమోనియా నియంత్రణకు న్యూమోకోకల్ వ్యాక్సిన్ కచ్చితంగా అందించాలి
- క్రమపద్ధతిలో పిల్లలకు 10వ్యాక్సిన్‌లు వేయాలి: సిఎం జగన్



**విజయవాడ, సెప్టెంబరు3 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో శిశు మరణాల నియంత్రణకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కార్యచరణను చేపట్టింది. అందులో భాగంగా నిర్దేశిత ప్రోటోకాల్‌ను అనుసరించి వారికి 10 వాక్సిన్‌లు అందించేందుకు చర్యలను తీసుకుంటుంది. ఇదే సమయంలో బాలింతలు, చూలింతల ఆరోగ్యం కోసం ప్రత్యేక శ్రద్ద పెట్టింది. కాన్పు సమయంలో గర్భిణీ స్త్రీలకు సుఖప్రసవం జరిగేందుకు అన్ని చర్యలను చేపట్టింది. చిన్న పిల్లల్లో ప్రాణాంతక వ్యాధులను ముందుస్తుగానే నియంత్రించే వ్యాక్సినేషన్ ప్రక్రియను క్రమపద్ధతిలో నిర్వహించేందుకు ప్రణాళికను అమలు చేయాలని పభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి నిర్దిష్ట వయస్సులోపు ప్రభుత్వం వైద్యఆరోగ్యశాఖ ద్వారా తొమ్మిది వ్యాక్సిన్‌లు అందించేది. ఇప్పుడు వీటితో పాటుగా పిల్లల్లో న్యూమోనియా మరణాల నివారణకు 10వ వ్యాక్సినేషన్ అందజేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వైద్యఆరోగ్య శాఖ అధికారులు ఆదేశించారు. ఈ ప్రక్రియను పూర్తి స్థాయిలో పిల్లలకు అందుబాటులోకి తీసుకుని రావాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వైద్య ఆరోగ్యశాఖను ఆదేశించారు.

ఈ సందర్భంగా ఆయన వైద్య, ఆరోగ్యశాఖాధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. శిశు మరణాలను నియంత్రించడంలో మన ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి కార్యక్రమంలో పారదర్శకత ఉండాలని సీఎంజగన్మోహనరెడ్డి సూచించారు. ఏయే వ్యాధులు ప్రాణాంతకమో ప్రపంచ ఆరోగ్యసంస్థ గుర్తించింది. వీటిని నియంత్రించేందుకు పిల్లలకు వ్యాక్సిన్‌లను క్రమ పద్ధతిలో అందజేస్తోంది. ఇందులో భాగంగా పిల్లల్లో న్యూమోనియా ప్రాణాంతక సమస్య మారుతున్నట్లు గుర్తించారు. అందుకే ఈ సమస్యను చిన్నతనంలోనే నియంత్రించేందుకు 10 వ్యాక్సిన్‌గా న్యూమోకోకల్ కాంజ్యుగట్‌వ్యాక్సిన్‌ను అందిస్తోంది. పిల్లల్లో ప్రాణాంతక వ్యాధుల నియంత్రణ అత్యంత కీలకంశంగా సీం జగన్ తీసుకోవాలని అధికారులకు మార్గనిర్దేశనం చేసారు. ప్రభుత్వం వైద్యఆరోగ్య విషయంలో తీసుకుంటున్న ప్రతి చర్య కచ్చితంగా అమలు చేయాల్సి వుందన్నారు. ఆస్పత్రుల్లో పిల్లలకు వైద్యంతో పాటుగా వారికి అవసరమైన అన్ని మందులు ఆస్పత్రుల్లో ఉండాలన్నారు. పిల్లలు, మహిళలకు వైద్యం అందించే విషయంలో చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లోని మందుల్లో నాణ్యత లేకపోతే ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతింటుందన్నారు. అందువల్ల అక్కడ డ్రగ్ స్టోర్లలో కూడా తరచూ కచ్చితంగా తనిఖీలు చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం వద్ద ఔషధ కంపెనీల రిజిష్ట్రేషన్ అంశాన్ని కూడా పరిశీలించాలన్నారు. క్రమం తప్పకుండా రిజిష్ట్రేషన్ ప్రక్రియ జరిగేలా చూడాలని, తద్వారా వారి ఉత్పత్తులపై ఎప్పటికప్పుడు తనిఖీలు జరుగుతాయని పేర్కొన్నారు. సమర్ధవంతమైన ఔషధ నియంత్రణ, పరిపాలన కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన వెబ్‌సైట్ నిర్వాహణపై సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వాలని సిఎం సూచించారు. ఆస్పత్రుల్లో ఎక్కడా సిబ్బందిలేరనే మాట రాకూడదన్నారు. వైద్యసేవలు అందడంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకూడదన్నారు. ఇక ఆస్పత్రుల్లో సమర్ధవంతమైన ఔషద నియంత్రణ కోసం, పరిపాలన కోసం రెండు కొత్త వెబ్‌సైట్లను అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు తెలిపారు. 18-44 ఏళ్లవారికి వ్యాక్సినేషన్‌ను అందించే క్రమంలో కార్యచరణ అవసరమన్నారు. ప్రజా సంబంధాలుండే ఉద్యోగులు, సిబ్బందికి అధిక ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధిగా ఆక్సిజన్ కాన్‌సన్‌ట్రేటర్లు అందుబాటులో ఉంచాలన్నారు. కోవిడ్‌నివారణచర్యల్లో భాగంగా కొనుగోలుచేసిన కాన్‌సన్‌ట్రేటర్లు. డీ-టైప్ ≫2

## రాష్ట్రంలో సీజనల్ వ్యాధుల బెడద

**సచివాలయం. సెప్టెంబరు 3. ప్రభాతవార్త:** రాష్ట్రంలో డెంగీ, మలేరియా, టైఫాయిడ్ కేసుల సంఖ్య క్రమంగా పెరగటంతో ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నప్పటికి, ఎడతెరిపిలేని వర్షాల తరువాత రాష్ట్రంలోని అనేక లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు, మురుగునీరు నిల్వ ఉండటంతో పాటు పారిశుద్య సమస్యలు ఏర్పడి దోమల సంఖ్య క్రమంగా పెరిగి పలు జిల్లాల్లో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. అనారోగ్య పాలైన వారిలో ఎక్కువగా జ్వరం, చలి, ఒంటినొప్పులు, తలనొప్పి, జలుబు వంటి లక్షణాలు ఉంటున్నాయి. సాదారణ వైరల్ ఫీవర్ అనుకొని చాలా మంది బాధితులు మెడికల్ షాపుల నుంచి మందులు తెచ్చుకొని రెండు, మూడురోజులు వాడినకూడా వారికి జ్వరం, జలుబు, ఒంటినొప్పులు తగ్గకపోవటంతో బాధితులు ప్రభుత్వ, ప్రవేటు వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకుంటున్నారు. వీరిలో చాలామందికి డెంగీ, మలేరియా, టైఫాయిడ్ లాంటి లక్షణాలు ఉన్నట్లు వైద్యులు గుర్తించి తగినచికిత్స అందిస్తు న్నారు. గ్రామీణ ప్రాంతాలు, మన్యం ప్రాంతాలతో పాటు ముంపు ప్రాంతాల్లో సీజనల్ వ్యాధుల ప్రాభావం కొంత ఎక్కువ ఉన్నట్లు అధికారులు గుర్తించి నివారణ చర్యలు తీసుకుంటున్నారు. రోజుకి రోజుకి పెరుగుతున్న సీజనల్ వ్యాధులను అరికట్టడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించినట్లు అధికారులు తెలిపారు.



## రూ. 136 కోట్లతో ఇంటింటికి కుళాయి

### - మంత్రి ఆదిమూలపు

**ఒంగోలు, సెప్టెంబరు3, ప్రభాతవార్త ప్రతినిధి:** కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో ఏఐబీ స్కీం ద్వారా రూ.136 కోట్లతో మంజూరైన ఇంటి ఇంటికి కుళాయి పథకాన్ని ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, జడ్పీచైర్మన్ వెంకాయమ్మ, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌లు శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరిగింది. తర్వాత మున్సిపాలిటీ కార్యాలయం దగ్గర పైలాన్ ప్రారంభించడం జరిగింది. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతున్న కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ ≫2



శనివారం తిరువనంతపురంలో జరిగిన దక్షిణాదిరాష్ట్రాల జోనల్ కౌన్సిల్‌కు హాజరైన కేంద్ర హోంమంత్రి అమితిషా, తెలంగాణ గవర్నర్ తమిళిసై, తదితరులు

- ప్రత్యేక హోదా సహా

# విభజన హామీలు అమలు చేయండి

## దక్షిణాది రాష్ట్రాల జోనల్ కౌన్సిల్‌లో రాష్ట్ర ప్రభుత్వం

**విజయవాడ, సెప్టెంబరు3, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పిండడంతో పాటుగా విభజన హామీలన్నింటిని అమలు చేయాలని దక్షిణాది రాష్ట్రాల జోనల్ కౌన్సిల్‌లో ఎపి ప్రభుత్వం డిమాండ్‌చేసింది. ఈ విషయంలో కేంద్రం సానుకూలరీతిలో స్పందించాలని విజ్ఞప్తి చేసింది. 8ఏళ్లుగా విభజన హామీలు అమలు విషయంలో తాత్సర్యం జరగడం వల్ల ఎపి ఆర్థికంగా నష్టాలను చవిచూస్తోందని స్పష్టం చేసింది. కేరళ రాజధాని తిరువనంతరపురంలో శనివారం దక్షిణాది రాష్ట్రాల జోనల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆర్ధిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, విద్యుత్తుశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేతృత్వంలో పలువురు అధికారులతో కూడిన ప్రతినిధి బృందం ≫2

## పోలీసులు తలదించుకునే పరిస్థితి రాకూడదు

### - పవన్ కల్యాణ్

**అమరావతి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** పోలీసులు నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని, లేకపోతే తలదించుకునే పరిస్థితులు ఎదురౌతాయని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. విజయవాడ పశ్చిమ జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణలను వైఎస్సార్సీ వర్గాలు అడ్డుకున్న తీరు వారిలోని భయాన్ని తేటతెల్లం చేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. విజయవాడలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్‌ను జనసేన జెండా ఆవిష్కరించకుండా అడ్డుకోవడం దురదృష్టకరమన్నారు. జగ్గయ్యపేటలో జనసేన పతాక ఆవిష్కరణ కోసం పార్టీ శ్రేణులు నిర్మించుకున్న జెండా దిమ్మెను అర్ధరాత్రి వైఎస్సార్సీ వర్గానికి చెందిన కొందరు జెసీబీతో కూల్చివేసిన ఘటనలో దోషులపై కేసు నమోదు చేయడానికి బదులు ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం సరికాదని ఆయన విచారం వ్యక్తంచేశారు. ఇది ఎంతవరకు సమంజసమో పోలీసులు ఆలోచించుకోవాలని ఆయనసూచించారు. జనసేన శ్రేణులు తల పెట్టిన ప్రతికార్యక్రమాన్ని అను ≫2

# మేల్‌ఛాట్ వస్త్రం రగడ

## రూ.50లక్షలు చెల్లించాలని టిటిడికి వినియోగదారుల కోర్టు ఆదేశం

**తిరుమల,సెప్టెంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** సేవ టిక్కెట్‌కోసం నగదు చెల్లించిన భక్తుడికి ఆ సేవలో పాల్గొనే భాగ్యం కల్పించకపోవడంతో విసిగిపోయి ఆవేదనతో వినియోగదారుల కోర్టును ఆశ్రయించడంతో కోర్టు ఏకంగా 50లక్షల రూపాయలు చెల్లించాలని టిటిడికి సంచలన ఆదేశాలిచ్చింది. ఈ తీర్పుతో టిటిడి షాక్‌కు గురైంది. వివరాల్లోకి వెళితే..



అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు... కలియుగప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామికి జరిపించే సేవల్లో వారపు సేవ ప్రతి శుక్రవారం నిర్వహించే అభిషేకం, వస్త్రం సేవలకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. ఈ సేవలకోసం ధనవంతుల నుంచి సామాన్యభక్తులు కూడా పడిగాపులు కాస్తుంటారు. అదృష్టంకొద్దీ ఈ సేవలో పాల్గొనే భక్తులకు జన్మజన్మల పుణ్యం కలుగుతుందనే ప్రగాఢ విశ్వాసం ఉంది. దీన్ని గుర్తించిన టిటిడి అధికారులు ఈ సేవలను ఆన్‌లైన్‌లో లక్కీడిప్ విధానంలో కేటాయిస్తుంది. ఈ సేవా టిక్కెట్లు అదృష్టంకొద్దీ బుక్‌చేసుకున్న భక్తులు దర్శనం కోసం ఎదురుచూస్తుంటారు. అయితే 2019 అక్టోబర్ నుంచి దేశవ్యాప్తంగానేగాక ప్రపంచాన్ని కరోనా వైరస్ పట్టిపీడించడంతో 2022 వరకు దాదాపు రెండు సంవత్సరాలు స్వామివారి ఆర్జిత సేవలన్నీ రద్దుచేసి, ఆలయంలో ఏకాంతంగా నిర్వహించారు. దీంతో ఆయా సేవా టిక్కెట్లు పొందిన భక్తులకు టిటిడి సేవలో పాల్గొని స్వామిదర్శనం చేయించలేకపోయింది. అయితే ఆ సేవలకు బదులు విఐపి బ్రేక్‌దర్శనాలకు అనుమతించింది. అయితే కొందరు భక్తులు సేవకు మాత్రమే హాజరుకావాలని వేచిచూస్తుంటారు. ఇలా తమిళనాడు సేలంకు చెందిన హరిభాస్కర్ భక్తుడు మేల్‌ఛాట్ వస్త్రంకోసం 2006లో టిటిడికి 12,500 రూపాయలు చెల్లించాడు. అయితే ఇప్పటివరకు ఆయనకుసేవకు సంబంధించి పాల్గొనే సమాచారంగానీ అవకాశంగానీ ఇవ్వలేదు. అప్పటినుంచి తరచూ ఆయన టిటిడిని సంప్రదిస్తూనే వస్తున్నారు. దాదాపు 16సంవత్సరాలుగా చూస్తున్నా టిటిడి నుంచి స్పందన లేకపోయింది.

కరోనా సమయంలో విఐపి బ్రేక్ దర్శనం కల్పిస్తామని టిటిడి తెలిపింది. అయితే ఇందుకు భక్తుడు హరిభాస్కర్ సుముఖత చూపలేదు. మేల్‌ఛాట్‌వస్త్రం సేవ(ప్రతి శుక్రవారం స్వామివారికి జరిపే)కావాలని పట్టుబట్టాడు. అతని విన్నపాన్ని టిటిడి పట్టించుకోకపోవడంతో భక్తుడు సేలంలోని వినియోగదారుల ఫోరం కోర్టును ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు.

దీనిపై విచారణ జరిపిన వినియోగదారుల కోర్టు భాస్కర్‌కు సంవత్సరం లోపు సేవకు అనుమతించాలని లేకుంటే 50లక్షలు రూపాయలు బాధితునికి ఇవ్వాలని ఆదేశించింది. ఇప్పుడు సంచలనంగా మారిన ఈ తీర్పుతో టిటిడి సందిగ్ధంలో పడింది.


అయితే సేవకు అనుమతించడం మంచిదని టిటిడి వర్గాలు భావిస్తున్నాయి. మరీ దీనిపై టిటిడి ఎలా స్పందిస్తుందో చూడాల్సిందే. శనివారం వరకు టిటిడికి ఈ తీర్పుపై ఎలాంటి ఆదేశాలు, సమాచారం అందలేదని ఆలయ వర్గాలు చెబుతున్నాయి.

# చతికిల పడిన టిడిపి

## 20 శాతమైనా నమోదుకాని సభ్యత్వం: ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ఎంతగా మభ్యపెడుతున్నా సభ్యత్వ నమోదులో 20 శాతం కూడా చేరుకోలేక టిడిపి చతికిల పడిందని రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి ఎద్దేవా చేశారు. 70 లక్షల టార్గెట్‌గా పెట్టుకొని నాలుగునెలలైనా, టిడిపి నాయకులే బల్క్‌గా దొంగ సభ్యత్వాలు నమోదు చేస్తున్నా ఉపయోగం లేదని శనివారం ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. ఆ పార్టీ కార్యకర్తలే టిడిపి లేదు, ఏమీ లేదంటున్నారు. అధికారంలోకి రాలేనన్న ఫ్రస్టేషన్‌తో సొంత పార్టీనేతలను కరిచేలా ఉన్నాడు. నేనులేస్తే మనిషికాను, కేసులు పెట్టండి, లేకపోతే సహించమంటూ టిడిపి నేతలపై చంద్రబాబు చిందలేస్తున్నారన్నారు. తానెపుడూ పొత్తుల గురించి మాట్లాడలేదంటూ మళ్లీ బొల్లి కబుర్లే చంద్ర బాబు చెబుతున్నారని, వన్‌సైడ్ లవ్ అంటూ విరహవేదనతో ఢిల్లీలో షేక్ హ్యాండ్ ఇవ్వగానే మిత్ర విందలా మెలికలు తిరగలేదా బాబూ? ఆయన ప్రశ్నించారు. మీది ఏ సైడ్ లవ్ అయినా 2024మాత్రం వార్ వన్‌సైడ్ అదీ వైఎస్ఆర్సీ సైడే అని ఆయన వ్యాఖ్యానించారు.

చంద్రబాబుకు రాబోయే ఎపి అసెంబ్లీ ఎన్నికలపై క్లారిటీ రావడం లేదన్నారు. పార్టీ కార్యకర్తలకు ఆయన తన ఆయోమయాన్ని పంచుతున్నారన్నారు. అంతా సవ్యంగాజరిగితే జగన్ అధికారంలో ఉండేది ఇక 18 నెలలే అని, మంగళగిరి పార్టీ సమావేశంలో చంద్రబాబు అన్నారంటే మనం ఏమనుకోవాలని? ఆయన ప్రశ్నించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో సమర్థ పాలకపక్షం మరింత ప్రజారంజకంగా పరిపాలించాలంటే ... మంచిబాధ్యత, వివేకం గతప్రతిపక్షం కూడా ఉండాలన్నారు. ప్రసుత్తం ఉన్న జగన్ ప్రభుత్వం నిజంగా చలనశీలత, నిరంతర చైతన్యం ఉన్న పాలకపక్షమన్నారు. కానీ, 40 ఏళ్ల చరిత్ర ఉన్న టిడిపి చంద్రబాబు నాయకత్వంలో నూరు సంవత్సరాల వయస్సులో ఉండే వృద్ధాప్యాన్ని సంపాదించిందన్నారు. చినబాబు లోకేష్ 2017లో తండ్రి మంత్రివర్గంలో చేరాక టిడిపి పాలన, పార్టీ యంత్రాంగం పూర్తిగా భ్రష్టుపట్టాయని విమర్శించారు. బాధ్యతగల చురుకైన ప్రతిపక్షంగా తనపాత్రను టిడిపి సవ్యంగా పోషించలేకపోతుందన్నారు. చినబాబుకు పరిపక్వత లేదనుకుందాం, పోనీ 72 ఏళ్ల చంద్రబాబు ఏమైనా టిడిపిని సమరశీల ప్రతిపక్షంగా ముందుకు దూకించగలుగుతున్నారాని ఆయన ప్రశ్నించారు. పార్టీ కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పి పార్టీ మీటింగ్‌లో చంద్రబాబు అన్నారంటే ఆయన మైండ్‌సెట్ ఏమాత్రంమారలేదని స్పష్టమవుతుందన్నారు. 44 ఏళ్ల రాజకీయ అనుభవం పెట్టుకుని ఆయన పనికిమాలినమాటలు పార్టీ నేతలతో మాట్లాడుతున్నారంటే ఆంధ్రా జనం ఏమనుకోవాలని ఆయన అన్నారు.




## తహసిల్దారు కార్యాలయంలో గుండెపోటుతో రైతు మృతి

### 47 సంవత్సరాలుగా స్థలం కోసం ఒంటరి పోరాటం

### చివరికి స్థలం సాధించకుండానే మృతిచెందిన రత్నం బోయదు

**చిత్తూరు, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా పెనుమూరు మండల తహసిల్దారు కార్యాలయంలో శనివారం ఓ రైతు గుండెపోటుతో మృతి చెందాడు. తనకు చెందిన స్థలం తనకు ఇప్పించాలని 47 సంవత్సరాలుగా ఒంటరి పోరాటం చేసిన పెనుమూరు మండలం రామకృష్ణాపురానికి చెందిన రత్నం బోయడు(64) చివరికి ఆ స్థలం సాధించకుండానే తహసిల్దారు కార్యాలయంలోనే గుండెపోటుతో సొమ్మసిల్లిపడి మృతి చెందాడు. తహసిల్దారు కార్యాలయంలో రైతు రత్నం బోయడు మృతి చెందిన సమాచారం తెలిసిన వెంటనే వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తహసిల్దారు కార్యాలయంను ముట్టడించారు. రైతు రత్నం బోయడుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా వున్నాయి. పెనుమూరు మండలం రామకృష్ణాపురం గ్రామంకు చెందిన రత్నం బోయడుకు గ్రామ సమీపంలో 2.52 ఎకరాలు డికెటి పట్టా వుంది. అయితే ఈ స్థలంపై కన్నేసిన కొంతమంది ఈ స్థలం రత్నం బోయడుకు దక్కనీయ కుండా రెవెన్యూ అధికారుల ద్వారా అడ్డుకొన్నారు. ఈ స్థలం కోసం 47 సంవత్సరాలుగా రత్నం బోయడు అధికారంలో వున్న పార్టీ నాయకులతో పాటు రెవెన్యూ అధికారులతో పోరాటం సాగిస్తున్నాడు. 2008 సంవత్సరంలో ఈ స్థలంలోనే రెవెన్యూ అదికారులు కొంతమందికి ఇంటి పట్టాలు ఇవ్వడంతో ప్రస్తుతం 13 మంది లబ్దిదారులు ఈ స్థలంలో ఇళ్లను నిర్మించుకొన్నారు.

ఈ 13 మంది లబ్దిదారులకు ఇచ్చిన స్థలం మినహాయించి మిగిలిన స్థలంను తనకు ఇవ్వాలని రత్నం బోయడు రెవెన్యూ అధికారులపై ఏళ్ల తరబడి పోరాటం సాగిస్తున్నాడు. ఈ వ్యవహారంపై రైతు రత్నం బోయడు కోర్టును సైతం ఆశ్రయించాడు. రెండు రోజుల క్రితం రత్నం బోయడు తన స్థలంను చదును చేయడానికి ప్రయత్నించడంతో రెవెన్యూ అధికారులు అడ్డుకొన్నారు. దీనిపై నిరసన తెలపాలని నిర్ణయించిన రత్నం బోయడు శుక్రవారం పెనుమూరు తహసిల్దారు కార్యాలయం ఎదుట నిరాహారదీక్ష చేశాడు. శుక్రవారం సాయత్రం వరకు దీక్ష సాగించిన రత్నం బోయడు ఆపై మళ్లీ శనివారం ఉదయం తహసిల్దారు కార్యాలయంకుచేరుకొని దీక్ష ప్రారంభించాడు. ఈ సమయంలో ఆర్ఐ నారాయణ రెడ్డి రత్నం బోయడును తహసిల్దారు కార్యాలయంలోకి పిలడంతో ఆయన వెళ్లాడు. అక్కడ ≫2



## కరోనా సమాచారం

| ప్రపంచంలో |
| --- |
| మొత్తం బాధితులు 60.97 కోట్లు |
| మరణాలు-65.01 లక్షలు |
| దేశంలో |
| తాజా కేసులు - 7211 |
| మరణాలు - 25 |
| తెలంగాణలో |
| తాజా కేసులు- 151 |
| మృతులు -0 |

## కీచక సైకాలజిస్టుకు 16 రోజుల జైలు

2లో




తిరువనంతపురంలో శనివారం జరిగిన దక్షిణాది జోనల్ కౌన్సిల్ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ఘనంగా సన్మానించిన దృశ్యం

## తెలంగాణలో 17న జాతీయ
# సమైక్యతా దినోత్సవం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు3:** హైదరాబాద్ సంస్థానం... అధికారికంగా స్వతంత్ర భారత దేశంలో 1948 సెప్టెంబర్ 17వ తేదీన విలీనం అయింది. ఈ తేదీపై రాజకీయంగానూ ఎన్నో ఏళ్లనుంచి చర్చ నడుస్తోంది కూడా. తాజాగా... శనివారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. 2022 సెప్టెంబర్ 17ను 'తెలంగాణ జాతీయ సమైక్యతా దినం'గా పాటించాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది. అంతేకాదు.... 'సెప్టెంబర్ 16,17,18 తేదీల్లో మూడు రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా.... 'తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల' ప్రారంభ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామిక వ్యవస్థలోకి జరిగిన తెలంగాణ సమాజ పరిణామక్రమానికి 2022 సెప్టెంబర్ 17 నాటికి 75 సంవత్సరాల్లోకి అడుగిడుతున్న నేపథ్యంలో.... సెప్టెంబర్ 17ను 'తెలంగాణ జాతీయ సమైక్యతా దినం'గా పాటిస్తూ సెప్టెంబర్ 16,17, 18 తేదీల్లో మూడు రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా... 'తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల' ప్రారంభ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేబినెట్ సమావేశం నిర్ణయించింది. ఈ వజ్రోత్సవాల ముగింపు వేడుకలను వచ్చే ఏడాది 2023 సెప్టెంబర్ 16,17,18 తేదీల్లో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించాలని కేబినెట్ తీర్మానించింది.

**తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల ప్రారంభం**

తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల ప్రారంభంలో భాగంగా 3రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలను కేబినెట్ నిర్ణయించింది. 'సెప్టెంబర్ 16వ తేదీన... రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో విద్యార్థులు, యువతీ యువకులు, మహిళలతో భారీ ర్యాలీలు నిర్వహించాలని తీర్మానించింది.

**సెప్టెంబర్ 17న జాతీయ జెండాను ఆవిష్కరించనున్న సిఎం కెసిఆర్**

'సెప్టెంబర్ 17న సిఎం కెసిఆర్ పబ్లిక్ గార్డెన్‌లో జాతీయజెండా ఆవిష్కరణ చేసి ప్రసంగిస్తారు. అదే రోజు అన్ని జిల్లా కేంద్రాల్లో మంత్రులు, మున్సిపాలిటీ, పంచాయతీకేంద్రాల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించాలని కేబినెట్ స్పష్టంచేసింది. అదే రోజు మధ్యాహ్నం, హైదరాబాద్‌లోని బంజారాభవన్, ఆదివాసీభవనాలను సిఎం కెసిఆర్ ప్రారంభిస్తారు. నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజా నుంచి ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం మీదుగా ఇందిరా పార్కు వద్ద గల ఎన్టీఆర్ స్టేడియం వరకు గుస్సాడీ, గోండు, లంబాడి తదితర కళారూపాలతో సాంస్కృతిక ప్రదర్శనలతో భారీ ఊరేగింపు ఉంటుంది.

# శిశు సంరక్షణకు చర్యలు

>> సిలెండర్లు, ఆక్సిజన్ జనరేషన్ (పీఎస్‌ఏ) ప్లాంట్ల నిర్వహణ కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.దీని కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు జిల్లాల వారీ ఆక్సిజన్ ఆక్సిజన్ ప్లాంట్ల నిర్వహణ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించాలన్నారు. జిల్లా విస్తీర్ణం,ఆస్పత్రుల సంఖ్యను బట్టి తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు.అలా నియమించే సిబ్బందికి అవసరమైన శిక్షణను అందించాలన్నారు. ఏపీఎంఎస్ఐడీసీలో ఇందు కోసం ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలన్నారు.శిక్షణ అనంతరం వీరిని ఆస్పత్రి మేనేజ్‌మెంట్‌కు అప్పగించాలన్నారు.ఆక్సిజన్ ప్లాంట్లు నిర్వహణకు సంబంధించి ఐటీఐ,డిప్లొమో కోర్సుల్లో ప్రత్యేకత కల్పించడం ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.ఆక్సిజన్ ప్లాంటు నిర్వహణ, ఎలక్ట్రికల్, ఏసీరిపేర్, ప్లంబింగ్‌తో పాటు ఇతర అనుబంధ వైద్య విభాగాల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్నారు.నైపుణ్యం ఉన్న మానవ వనరుల సేవలకారణంగా. ఆస్పత్రుల నిర్వహణ మెరుగ్గా ఉంటుందన్నారు.అంతేకాకుండా ఉద్యోగావకాశాలు మెరుగు పడతాయన్నారు.ప్రభుత్వాస్పత్రుల్లో వినియోగించే మందుల నాణ్యత ప్రమాణాల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో పారదర్శకతను విధానాలను అవలంభిస్తోంది.నాణ్యత కలిగిన ఔషధాలే ప్రజలకు అందుబాటులో ఉండాలనే పలు చర్యలు చేపట్టింది.ఈ క్రమంలో భాగంగానే క్షేత్ర స్థాయి నుంచి ఆస్పత్రులపై తరచుగా విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని నిర్ణయించింది.ఈ విషయంలో అలిగితే, అవకతవకలకు అవకాశం లేకుండా తనిఖీ ఆధారంగా వ్యవహరించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఆ మేరకు ఆయన విలేజ్‌క్లినిక్కులు,ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, సీహెచ్‌సీలు, ఏహెచ్‌సీలు, జీజీహెచ్‌లు, టీచింగ్ హాస్పటళ్లకు ఆదేశాలు జారీచేసారు. ఎప్పటికప్పుడు మందుల ప్రామాణికత, నాణ్యతపై నివేదికలుండాలని ఆదేశించారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు.పిల్లల్లో న్యూమోనియా నివారణకు ఇకపై న్యూమోకోకల్ కాంజుగేట్ వ్యాక్సిన్‌ను (పిసివి) ఇవ్వనున్నట్లు అధికారులు గతంలో ఇచ్చిన నివేదికల అనంతరం ప్రగతిని సీఎం జగన్మోహనరెడ్డి అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ఈ వ్యాక్సిన్ ఇచ్చేందుకు తీసుకుంటున్న చర్యల శాస్త్రీయంగా అమలు చేయాలన్నారు. పిల్లలకు న్యూమోకోకల్‌తో కలిపి మొత్తంగా 10 రకాల వ్యాక్సి కలి ప్తంగా పిల్లలకు ఇవ్వాలన్నారు. వ్యాక్సినేషన్ కోసం గ్రామ, వార్డు సచివాలయాలను వినియోగించుకోవాల్సిందిగా సీఎం జగన్ సూచించారు. విలేజ్, వార్డు క్లినిక్‌లు ఏర్పాటైన తర్వాత ఆక్కడి నుంచి పిల్లలకు సమగ్రవంతంగా వ్యాక్సినేషన్ అందించాలని ఆదేశించారు. ఆస్పత్రుల్లో నాడు–నేడు పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు.పీడియాట్రిక్ సింప్టమ్స్ (పిల్లల్లో కరోనా లక్షణాలు)ను గుర్తించడానికి ఆశావర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ ఇవ్వాలన్నారు.ఇందుకు అనుగుణంగా తక్షణం చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ (టీచింగ్ హాస్పిటల్స్)లో పిల్లల వైద్యచికిత్సను అందించేందుకు ప్రత్యేకంగా వార్డులు అందుబాటులో తీసుకురావాలన్నారు.పిల్లలకు అత్యుత్తమ వైద్యం అందించే విధంగా వాటిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.జాతీయ ప్రమాణాలను అనుసరించి పీడియాట్రిక్ వార్డులను ఏర్పాటు చేయాలన్నారు.ప్రాథమిక,సామాజిక,ప్రాంతీయ వైద్యకేంద్రాలను పరిశీలించి అవకాశం ఉన్న చోట పిల్లలకు చికిత్స ను అందించాలన్నారు.పాఠశాలలు తెరిచిన నేపథ్యంలో ఉపాధ్యాయులందరికీ వ్యాక్సినేషన్ జరిగిందా!, లేదా అనే అంశంపై పర్యవేక్షణ జరగాలన్నారు.పాఠశాలలు తెరిచినందున అక్కడ కోవిడ్ నిబంధనలు సమగ్రంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎం జగన్మోహనరెడ్డి సూచించారు.పాఠశాల్లో కరోనా నిర్ధారణ పరీక్షల నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు.ఎవరికైనా లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్షలు నిర్వహించే విధంగా చూడాలన్నారు.పిల్లల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు.

# కుళాయి

>> ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు ప్రసంగించారు. కనిగిరి ఆర్డీఓ సందీప్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ నారాయణరావు, ఎంపీపీ చైర్మన్ యనమల సరితారెడ్డి, డాక్టర్ పెరుగు మురళికృష్ణ, వైస్ చైర్మన్ పులిశాంతి, వైస్‌చైర్ పర్సన్ రాచపూడి మానిక్యరరావు, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, పామూరు హుస్సేన్‌రెడ్డి, ఎస్‌కే మీరావలి, కంటు గురవయ్య, సంగు సుబ్బారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, లావణ్య, మేడం, కనిగిరి నగర పంచాయతీ కౌన్సిలర్ రామనబోయిన ప్రశాంతి, వేల్పుల వెంకటేశ్వర్లు, పెన్నా నాగమ్మ, నక్క ఉమా, ఎర్రబల్లి దేవరాజు, పోలిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, తమ్మినేని సుజాత, ఎస్‌కే జాస్మిన్, సిహెచ్ మాధవి, దాసరి పద్మ, శ్రీరామ్ సతీష్, సయ్యద్ రిజ్వాన, జేం దేవకి సత్యవతి, దేవకి సాయి రాజీవ్, ఎస్‌కే కరిమున్, పసుపులేటి దీప, పులి వియలక్ష్మి, చింతం శ్రీనివాసులు, గూడూరి అబ్రహం లింకన్, ఎస్‌కే సాహెరాబాను, పట్టణ ప్రజలు, వైఎస్సార్సీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



తిరువనంతపురంలో శనివారం జరిగిన దక్షిణాది జోనల్ కౌన్సిల్ మీటింగ్‌లో తెలంగాణ గవర్నర్ తమిళిసైకి మొమెంటో బహూకరిస్తున్న కేరళ సిఎం పినరయ్ విజయన్

## కీచక సైకలాజిస్టుకు
# 16 రోజుల జైలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** అతని పేరు డాక్టర్ బి.పి నాగేష్. వయస్సు 42 సంవత్సరాలు. భార్య పిల్లలు కూడా వున్నారు. గుంటూరు జిల్లా ఈపూర్ సొంత స్థలం. ప్రస్తుతం హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో హాస్టల్‌లో వుంటున్నాడు. మానసిక విభాగంలో డాక్టరేట్‌పట్టా అందుకునిఈ విభాగంలో అనర్గళంగా ఉపన్యాసాలు ఇవ్వడంలో ఇతగాడు మంచి దిట్ట. హైదరాబాద్‌లోని అనేక పేరెన్నికగల కాలేజీల్లో గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేస్తూ దండిగా సంపాదిస్తున్నాడు. అయితే తాను లెక్చరర్‌గా వెళ్లే కాలేజీలలో అమ్మాయిలు, మహిళల వద్దకు వెళ్లి తన సెల్‌ఫోన్ నంబర్‌ఇచ్చి మానసిక అంశంలోఏదైనా అనుమానాలు వుంటే తనను సంప్రదించాలని, అన్ని వివరాలు చెబుతానని, అనుమానాలు తీరుస్తానని నమ్మబలికేవాడు. నాగేష్ చెబుతున్న మాటలను నమ్మిన వందమందికిపైగా అమ్మాయిలు, వివాహితలు ఇతనికి ఫోన్ చేస్తే సెక్స్ చాటింగ్ చేయడంతో పాటు వారితో అసభ్యంగా మాట్లాడేవాడు. దీంతో కొందరుబాధితులు షీ బృందాలకు ఫిర్యాదు చేశారు. దీనిపై నిఘా వుంచిన సిటీ షీ బృందాలు కీచకసైకలాజిస్టు నాగేష్ ఆటకట్టించారు. ఇతగాడి శృంగారలీలల వ్యవహారానికి సంబంధించిన ఛాటింగ్ వివరాలను సేకరించారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా దీనిపై విచారించిన న్యాయస్థానం 16 రోజుల జైలు శిక్షతో పాటు జరిమానాను విధించింది.

# రాకూడదు

>> మతి లేదన్న సాకుతో పోలీసులు అడ్డుపడటం అధికార పార్టీకి వత్తాసు పలకడంగానే భావించాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. అధికార పార్టీ నేతలు అన్ని కార్యక్రమాలను ముందస్తు అనుమతితనే చేస్తున్నారా అని ప్రశ్నించారు. వాడవాడల్లో పెట్టిన విగ్రహాలకు, జెండా దిమ్మలకు వారు వేస్తున్న రంగులకు మున్సిపల్, పంచాయితీల నుంచి అనుమతులు పొందుతున్నారా అని అన్నారు. అనుమతులు లేని వాటిని పోలీసులు తొలగిస్తారా అని ఆయన చెప్పారు. జనసేన ఉనికిని తీసిపారేయడం ఎవరితరం కాదని, ప్రజలే పార్టీని కాపాడుకుంటారని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశ్యంతోనే ఇంత జరుగుతున్నా ఇంకా రోడ్డు మీదకు రాలేదన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే తాను రోడ్డెక్కక తప్పదని హెచ్చరించారు. పోలీసులు సర్వీసు కాలమంతా డ్యూటీలోనే కొనసాగుతారని, రేపు మరో పార్టీ అధికారంలోకి వస్తే తలదించుకునే పరిస్థితి రాకూడదని కోరుకుంటున్నట్లు పవన్ చెప్పారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:03/09/22

| DAY - SINGAM SERIES Dr No:150 | DAY - KUIL SERIES Dr No:150 |
|---|---|
| 1st Prize Rs.100000/- 358493 | 1st Prize Rs.100000/- 625747 |
| 2nd Prize Rs.7000/- 94102 | 2nd Prize Rs.7000/- 07342 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19126 20574 34836 41302 44048 | 20420 20618 21264 22875 23415 |
| 50215 63856 67998 97701 98072 | 37300 56831 77202 90019 93096 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0631 0724 4230 5004 5949 6144 6482 | 0412 0647 1728 1957 2685 3781 7043 |
| 6817 8716 8824 | 8383 8589 9714 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0512 1547 3063 3426 3526 6996 7063 | 0356 0889 1053 2419 4319 4361 5860 |
| 7855 8699 9992 | 6234 7638 8721 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0126 1542 2915 3976 5448 7027 8909 | 0056 0896 2595 4453 6052 7416 8789 |
| 0439 1554 2932 4011 5462 7033 8934 | 0101 1038 2601 4728 6147 7424 9103 |
| 0563 1711 2968 4012 5576 7123 9189 | 0113 1207 2893 4730 6196 7520 9140 |
| 0608 1719 2984 4058 5754 7245 9351 | 0171 1260 3060 4742 6407 7669 9147 |
| 0842 1828 3011 4076 5829 7515 9409 | 0189 1333 3106 4747 6489 7961 9256 |
| 0945 2162 3143 4081 6021 7852 9412 | 0324 1360 3302 4759 6512 8076 9266 |
| 0947 2167 3481 4121 6069 8066 9598 | 0355 1398 3333 4835 6524 8120 9741 |
| 1022 2175 3627 4145 6181 8200 9634 | 0437 1554 3703 4848 6703 8281 9783 |
| 1355 2266 3731 4151 6376 8222 9815 | 0441 1611 4028 4927 6776 8309 9861 |
| 1388 2434 3797 4355 6380 8272 9925 | 0465 1870 4071 5135 6900 8315 9874 |
| 1409 2496 3820 4421 6395 8329 | 0498 1901 4276 5465 7144 8434 |
| 1413 2515 3866 4906 6432 8643 | 0512 1971 4304 5702 7191 8690 |
| 1422 2547 3872 5261 6523 8777 | 0661 2362 4306 5784 7357 8723 |
| 1498 2665 3884 5290 6680 8781 | 0664 2363 4427 6011 7376 8731 |
| 1500 2748 3968 5430 6911 8830 | 0698 2371 4435 6014 7399 8748 |

**ROSA DEER DIAMOND SATURDAY**
DrawDate on:03/09/22

| DAY - ROSA SERIES Dr No:150 | DAY - DEER SERIES Dr No:150 |
|---|---|
| 1st Prize Rs.100000/- 782769 | 1st Prize Rs.100000/- 489168 |
| 2nd Prize Rs.7000/- 73463 | 2nd Prize Rs.7000/- 18851 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01734 03830 04566 09530 10537 | 07252 11310 14743 55003 55593 |
| 27276 33343 85345 95914 99454 | 57498 65366 79748 84522 98447 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0425 2042 2844 5425 5624 6431 7032 | 0652 1158 1804 2286 3115 4784 6519 |
| 7548 7995 8750 | 8071 9085 9907 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0386 2044 3706 4005 4179 4756 6739 | 0505 0784 1473 4276 6247 7054 8793 |
| 7141 8861 9601 | 8919 9074 9979 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0069 1814 3460 4158 6033 7883 9286 | 0090 1425 2769 4404 6187 7811 9210 |
| 0082 1825 3602 4183 6110 7970 9321 | 0163 1581 2859 4635 6262 8031 9238 |
| 0101 1886 3627 4261 6570 8223 9329 | 0199 1666 3108 4967 6289 8142 9275 |
| 0204 1985 3636 4540 6628 8353 9339 | 0222 1717 3131 5043 6467 8155 9432 |
| 0273 2238 3759 4605 6733 8380 9502 | 0358 1944 3350 5051 6533 8219 9507 |
| 0401 2255 3808 4669 6940 8388 9693 | 0374 1977 3376 5194 6648 8228 9548 |
| 0416 2273 3846 4924 7108 8400 9740 | 0635 1990 3468 5263 6651 8241 9557 |
| 0640 2411 3875 5093 7171 8435 9826 | 0684 2288 3584 5281 6741 8354 9772 |
| 0667 2719 3896 5111 7176 8565 9859 | 0692 2293 3977 5365 6951 8443 9779 |
| 0752 2747 3897 5218 7366 8907 9983 | 0799 2359 3992 5377 6998 8508 9963 |
| 1058 2777 3978 5464 7498 8990 | 1020 2382 4053 5408 7174 8546 |
| 1355 3040 4014 5589 7630 9053 | 1058 2583 4160 5749 7384 8550 |
| 1459 3162 4016 5641 7778 9071 | 1092 2591 4190 5755 7456 8687 |
| 1638 3163 4056 5699 7825 9185 | 1278 2686 4279 5781 7520 8768 |
| 1692 3407 4081 5819 7857 9194 | 1360 2765 4285 5869 7661 8951 |

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:03/09/22

| DAY - THANGAM SERIES Dr No:150 | DAY - VAIRAM SERIES Dr No:9 |
|---|---|
| 1st Prize Rs.100000/- 143682 | 1st Prize Rs.50000/- 845735 |
| 2nd Prize Rs.7000/- 40565 | 2nd Prize Rs.7000/- 63997 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01113 24291 32888 38980 49823 | 01686 14851 30657 40735 46365 |
| 50729 71592 72375 74925 83693 | 46373 82585 83418 83937 84832 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0655 0840 1045 1946 2992 5780 5899 | 0877 1444 3160 4258 7463 7501 8351 |
| 7481 9346 9991 | 8477 8730 9263 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0679 1332 2784 4782 4882 6147 6626 | 0522 1354 2033 2389 3982 5394 8392 |
| 8771 9102 9669 | 9205 9343 9364 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0018 1027 2342 3968 5308 7098 8715 | 0305 1779 3225 5036 6360 8150 8993 |
| 0024 1293 2384 4119 5684 7284 8913 | 0330 1836 3313 5155 6386 8214 9208 |
| 0078 1302 2415 4148 5717 7333 9198 | 0356 1859 3343 5320 6421 8230 9212 |
| 0099 1312 2480 4222 5728 7534 9348 | 0424 1912 3366 5322 6452 8264 9373 |
| 0103 1456 2486 4296 5731 7742 9630 | 0549 2176 3581 5338 6667 8282 9397 |
| 0183 1510 2782 4301 5817 7769 9654 | 0570 2241 3702 5371 6722 8341 9456 |
| 0266 1517 3116 4347 5858 7902 9713 | 1138 2245 3868 5474 6906 8408 9499 |
| 0317 1579 3212 4440 5920 7966 9848 | 1149 2328 3911 5491 6990 8433 9641 |
| 0322 1835 3214 4481 6057 8180 9851 | 1164 2344 4156 5552 7016 8475 9716 |
| 0363 1947 3336 4520 6236 8285 9932 | 1468 2401 4192 5683 7094 8515 9854 |
| 0447 2052 3354 4794 6252 8337 | 1507 2450 4442 5716 7154 8842 |
| 0630 2189 3503 4972 6356 8434 | 1555 2849 4465 5727 7360 8846 |
| 0838 2201 3712 5163 6366 8465 | 1656 2900 4587 5790 7863 8915 |
| 0928 2267 3759 5235 6763 8689 | 1751 3032 4629 5860 7874 8968 |
| 1025 2292 3881 5276 6856 8713 | 1768 3121 4719 6063 7978 8973 |

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:03/09/22

| DAY - NALLANERAM SERIES Dr No:150 | DAY - MANI SERIES Dr No:9 |
|---|---|
| 1st Prize Rs.50000/- 975998 | 1st Prize Rs.50000/- 748349 |
| 2nd Prize Rs.7000/- 64092 | 2nd Prize Rs.7000/- 92355 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00259 03896 16771 41431 47491 | 01955 03391 08639 16543 22446 |
| 57384 67663 75467 77639 90019 | 22479 32339 32798 59729 67821 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0058 1165 5310 5497 5752 6102 6808 | 0944 2201 3622 5349 5936 6604 6979 |
| 7661 7850 8114 | 9074 9655 9845 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0000 1428 3007 4364 4501 5309 6671 | 0182 1402 2688 2781 3370 4009 4431 |
| 6921 7239 8167 | 4772 7904 9893 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0021 1514 3326 5141 7045 7746 9120 | 0097 1190 2469 4305 5274 7049 9150 |
| 0070 1565 3380 5153 7046 7922 9185 | 0333 1337 2578 4391 5449 7074 9198 |
| 0106 1609 3566 5343 7051 7971 9191 | 0339 1430 2663 4568 5539 7109 9237 |
| 0267 1727 3589 5351 7145 8143 9192 | 0350 1501 2841 4616 5892 7179 9288 |
| 0369 1978 3715 5834 7209 8361 9225 | 0474 1794 2951 4734 5913 7306 9378 |
| 0663 2032 3852 5920 7262 8586 9272 | 0513 1995 3216 4747 5981 7629 9562 |
| 0717 2120 4133 6064 7318 8597 9364 | 0531 2005 3244 4884 5994 7752 9596 |
| 0829 2417 4233 6288 7347 8661 9368 | 0702 2057 3270 4924 6006 7780 9699 |
| 0874 2605 4357 6438 7417 8710 9601 | 0769 2106 3354 4975 6018 7902 9741 |
| 0876 2645 4473 6449 7428 8823 9736 | 0881 2112 3469 5059 6067 8250 9843 |
| 0978 2799 4553 6534 7505 8954 | 0920 2126 3546 5061 6298 8662 |
| 1131 2841 4697 6553 7513 8968 | 0988 2145 3766 5176 6322 8665 |
| 1176 2962 5009 6829 7524 8991 | 1170 2287 4146 5226 6553 8677 |
| 1204 3019 5017 6902 7570 8997 | 1176 2438 4148 5270 6563 8795 |
| 1457 3129 5034 7039 7699 9082 | 1183 2466 4234 5272 6676 9079 |

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:03/09/22

| DAY - KUMARAN SERIES Dr No:150 | DAY - VISHNU SERIES Dr No:150 |
|---|---|
| 1st Prize Rs.50000/- 422608 | 1st Prize Rs.50000/- 632613 |
| 2nd Prize Rs.7000/- 27464 | 2nd Prize Rs.7000/- 36150 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03701 05699 26209 26286 26961 | 09584 23665 23697 28195 48682 |
| 30197 44173 68945 72980 81016 | 58631 66918 76176 84000 94080 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1261 1568 3264 3680 3836 4655 4736 | 0098 1111 2000 2573 6468 6820 7553 |
| 7087 9534 9821 | 8193 8836 9730 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0098 0186 4355 4431 5222 5330 6344 | 0004 3081 3416 3459 5470 5809 6309 |
| 6627 9885 9985 | 6539 7081 9418 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0067 1275 2329 4252 5835 7110 8882 | 0058 0729 2071 3687 5748 7137 8714 |
| 0214 1437 2637 4365 5924 7134 8918 | 0091 0744 2090 3811 5757 7170 8743 |
| 0245 1446 2745 4418 6086 7243 9095 | 0195 0781 2117 3827 5935 7268 9097 |
| 0285 1478 2752 4468 6131 7476 9110 | 0243 1051 2133 3904 6032 7706 9359 |
| 0359 1595 2946 4630 6136 7551 9327 | 0257 1052 2150 4071 6039 7715 9381 |
| 0363 1656 2964 4748 6216 7656 9484 | 0368 1079 2443 4144 6097 7913 9417 |
| 0461 1700 2969 4840 6343 7679 9511 | 0437 1102 2514 4336 6261 8047 9539 |
| 0582 1713 3145 4945 6402 7795 9597 | 0481 1171 2599 4483 6359 8325 9816 |
| 0645 1924 3260 5164 6488 7844 9683 | 0493 1254 2675 4502 6372 8353 9920 |
| 0696 2039 3422 5234 6571 7988 9854 | 0514 1280 2713 4628 6434 8446 9984 |
| 0820 2060 3458 5241 6686 8110 | 0564 1355 3118 4864 6452 8479 |
| 0878 2119 3490 5247 6767 8346 | 0588 1569 3210 5047 6622 8545 |
| 0922 2144 3506 5356 6796 8393 | 0597 1769 3214 5176 6847 8568 |
| 1035 2194 3545 5380 6834 8524 | 0635 1792 3246 5214 6868 8601 |
| 1180 2303 3843 5796 7007 8831 | 0727 1835 3574 5591 6974 8655 |

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:03/09/22

| SWARNALAXMI SERIES Dr No:150 | DAY - LION SERIES Dr No:9 |
|---|---|
| 1st Prize Rs.50000/- 583433 | 1st Prize Rs.50000/- 836934 |
| 2nd Prize Rs.7000/- 48737 | 2nd Prize Rs.7000/- 58945 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15406 26654 37917 48836 59548 | 14166 25135 36326 47375 47515 |
| 61215 61747 72300 83897 94308 | 58711 69941 71801 82842 93560 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3583 5342 5696 6578 6841 7662 8385 | 0992 2319 2381 2470 3039 4386 6244 |
| 8626 8876 9422 | 8605 8909 9771 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 5022 5481 5566 5940 6122 8320 8847 | 1454 1613 3691 3957 4318 4607 5033 |
| 9280 9294 9906 | 5597 7431 8986 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0085 1167 2701 3743 5065 6955 8940 | 0019 2026 3126 4347 5390 7421 8901 |
| 0164 1251 2762 3747 5218 7234 8965 | 0029 2164 3161 4447 5540 7441 8907 |
| 0211 1332 2862 3905 5323 7248 9042 | 0188 2265 3321 4591 5580 7566 9003 |
| 0325 1621 2865 3910 5423 7387 9059 | 0397 2293 3426 4604 5718 7574 9038 |
| 0475 1652 2957 3928 5839 7454 9063 | 0441 2344 3449 4763 5787 7653 9069 |
| 0506 1735 3084 3993 5963 7492 9124 | 0587 2345 3659 4823 5866 7698 9098 |
| 0534 1784 3160 4083 6337 7525 9275 | 0827 2373 3721 4867 5903 7754 9348 |
| 0565 1881 3177 4106 6357 7815 9406 | 0993 2558 3814 5050 6710 7817 9394 |
| 0598 1882 3299 4275 6576 7911 9555 | 1162 2573 3817 5138 6900 8141 9461 |
| 0633 1955 3346 4312 6646 7949 9914 | 1245 2584 3822 5162 6906 8321 9846 |
| 0728 1993 3381 4318 6657 7952 | 1601 2649 3832 5206 6928 8334 |
| 0745 2114 3434 4349 6733 7966 | 1771 2688 4016 5216 6993 8364 |
| 0776 2236 3564 4429 6809 8386 | 1822 2778 4084 5262 7150 8445 |
| 0911 2368 3677 4598 6892 8409 | 1854 2913 4165 5366 7171 8707 |
| 1140 2429 3687 4756 6953 8644 | 1958 2965 4194 5386 7371 8855 |

## మోడీ, జగన్‌లు తిరిగి
# అధికారంలోకి రాలేరు!
## బిజెపిలో అలకలు మొదలయ్యాయి
## దేశానికి ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీనే
## కేంద్ర మాజీ మంత్రి డా॥చింతా మోహన్



**తిరుపతి ప్రెస్‌క్లబ్,సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** దేశంలో మోడీ,రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డిలు ఎట్టి పరిస్థితుల్లోనూ తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశం ఏమాత్రం లేదని,కారణం ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉండటం వల్లేనని కాంగ్రెస్ సీనియర్ నేత,మాజీ కేంద్రమంత్రి డా॥చింతామోహన్ జోస్యం చెప్పారు.శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ 250 మంది ఎంపీల మద్దతు ఉన్న నితిన్ గడ్కరీని పార్లమెంట్ బోర్డు నుండి తొలగించడం దారుణమన్నారు. బిజెపిలో రాజ్‌నాథ్ సింగ్, వెంకయ్యనాయుడులు లాంటి వారు కూడా సంతోషంగా లేరు.అందుకే ఆ పార్టీలో అలకలు ప్రారంభమయ్యాయని అన్నారు. పేదప్రజల ఆంకాంక్షలు నెరవేర్చే కాంగ్రెస్ ప్రభుత్వం 2024లో కేంద్రంలో అధికారంలోకి రావడం తథ్యమన్నారు. ఈనెల 7 నుండి కన్యాకుమారి నుండి మొదలయ్యే రాహుల్‌గాంధీ పాదయాత్ర సఫలమవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడిగా కాంగ్రెస్ విధేయుడిని త్వరలో ఎన్నుకోవాలనేది అందరి ఆకాంక్ష అని ఆయన అన్నారు.దానికోసం అన్వేషణ ఇప్పటికే ప్రారంభమయిందన్నారు. ఏపిలో విద్యా ప్రమాణాలు నాశనమవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వ వైఖరే కారణమన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు అందుబాటులో లేని కారణంగా సరైన వైద్యం రోగులకు అందడంలేదని వాపోయారు. మోడీ గద్దె దిగడానికి ఒక్క గ్యాస్ బండ విషయం చాలన్నారు. దీంతో పాటు జిఎస్టీ,డీ మానిటైజేషన్ లాంటివికూడా మోడీ పరాజయానికి కారణమవుతాయన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి చేతగాని పరిపాలనలో ప్రజలు నిత్యం నరకం చూస్తున్నారని, దేశ ప్రజలు మునుపటిలా సంతోషంగా ఉండాలంటే తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన సమయం ఆసన్నమయిందని అన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ రవి, కిసాన్ సెల్ అధ్యక్షుడు రాజేంద్రనాయుడు,పంటా శ్రీనివాస్‌రెడ్డి,పూల చంద్రశేఖర్,పూతలపట్టు ప్రభాకర్, యార్లపల్లి గోపిగౌడ్,తేజోవతి,శాంతి యాదవ్, మునిశోభ,మీడియా తసమన్వయకర్త చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# అమలు చేయండి

>> పాల్గొంది. ప్రభుత్వం వాదనను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఈ సమావేశంలో విన్పించారు.తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.విద్యుత్తు బకాయిల చెల్లించాలని తెలంగాణా ప్రభుత్వంపై కేంద్రం మరింత ఒత్తిడి పెంచాలన్నారు. దీంతో పాటుగా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. పోలవరం ప్రాజెక్ట్‌కు పూర్తి నిధులు ఇవ్వాలని కోరారు.పోలవరం ప్రాజెక్ట్‌ను శరవేగంగా పూర్తి చేయడానికి కేంద్ర సహయ,సహకారాలు కోసం ప్రయత్నం చేయాలన్నారు.పోలవరం సత్వరం పూర్తి కావాల్సిన అవసరతను వివరించాలన్నారు.2017-18 ధరల ప్రకారం సవరించిన అంచనాల మేరకు నిధులు ఇవ్వాలన్న మన వాదనను గట్టిగా విన్పించాలన్నారు.కంద్ర జలసంఘం సాంకేతిక సలహా కమిటీ(టీఏసీ) నిర్ధారించినట్లు ప్రాజెక్ట్ నిర్మాణ వ్యయం రూ.55.656.87కోట్లు వ్యయాన్ని ఆమోదించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యయం వ్యయం చేసిన రూ.2,863కోట్లును రీయింబర్సుమెంటు చేయాలని డిమాండ్ గట్టిగా విన్పించాలన్నారు.ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయడానికి రూ.10వేల కోట్లును అడ్‌హక్‌గా ఇవ్వాలని కోరాలన్నారు.ఇప్పటికే కేంద్రం దృష్టిలో పెట్టిన ఈ అంశాన్ని నిర్దిష్టకాలంలో అమలు చేయించాల్సిన అవసరాన్ని వివరించాలన్నారు.సహయ,పునరావాస(ఆర్అండ్ఆర్) ప్యాకేజీ కింద నిర్వాసితులకు చెల్లించాల్సిన పరిహారాన్ని ప్రత్యక్ష నగదు బదిలీ (డిబిటి) రూపంలో చెల్లించాలని విజ్ఞప్తి చేసారు.రెవెన్యూ గ్రాంట్‌తో సాటుగా ఏడు ఉమ్మడి జిల్లాల ప్యాకుజీ నిధులు,రామాయపట్నం పోర్టు,బోగాపురం ఎయిర్ పోర్టు,కృష్ణా జలాల పంపిణీ, నీటిపారుదల శాఖ పరిధిలోని పలు సమస్యల గురించి ఈ సమావేశంలో ఆర్థిక మంత్రి బుగ్గన,విద్యుత్తు శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రస్తావించారు,ఏపీ,తెలంగాణా రాష్ట్రాల నడుమ సమస్యలు చర్చలు ద్వారానే పరిష్కారం కావాలని కేంద్రమంత్రి అమిత్‌షా సమావేశంలో వ్యాఖ్యానించారు.

# రైతు మృతి

>> ఆర్ఐ నారాయణరెడ్డికి రైతు రత్నం బోయడుకు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. రత్నం బోయడు తన పేరిట వున్న స్థలంను తనకు అప్పగించాలని డిమాండ్ చేశాడు. ఈ క్రమంలో ఇరువురి మధ్య వాగ్వివాదం పెరిగడంతో ఇద్దరి మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగాయి. ఈ క్రమంలో రత్నం బోయడికి గుండెపోటు రావడంతో తహసిల్దారు కార్యాలయంలోనే ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. కుప్పకూలిపోయిన రత్నం బోయడును చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా అప్పటికే రత్నం బోయడు మృతి చెందాడు. దీంతో ఆగ్రహించిన రత్నం బోయడు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తహసిల్దారు కార్యాలయం ఎదుట చేరుకొని కార్యాలయంను ముట్టడించారు.

**వారం - వర్జ్యం**

4-9-2022 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తి పుబ్బ
అష్టమి ఉ.7-22; త.నవమి తె.5-07
జ్యేష్ఠ రా.7-39
వర్జ్యం లేదు
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

**వార్తాఫలం**

**మేషం:** సాహస నిర్ణయాలు అమలు. కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**వృషభం:** చిరు వ్యాపారులకు బాగుంటుంది. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**మిథునం:** వ్యాపారులకు కొన్ని చోట్ల స్వల్ప నష్ట సూచనలున్నాయి.

**కర్కాటకం:** దుష్ట సాంగత్యం మంచిది కాదని తెలుసుకుంటారు. ధన వృద్ధి.

**సింహం:** మొండి బకాయిలు వసూలు. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**కన్య:** అనుకోని ధన లాభ సూచనలు. విద్యార్థులు అధిక శ్రమ చేయాల్సి ఉంటుంది.

**తుల:** సమయస్ఫూర్తితో వ్యవహరిస్తారు. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**వృశ్చికం:** ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి. శత్రువులు మిత్రులవుతారు.

**ధనుస్సు:** క్రీడాకారులకు సానుకూలం. ఆశించిన ఫలితాలు ఉంటాయి.

**మకరం:** కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం.సకాలంలో పనులు పూర్తి కావు.

**కుంభం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. ధన వృద్ధి.

**మీనం:** అకారణంగా ఆందోళనకు లోనవుతారు. నూతన వ్యక్తులతో పరిచయం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 12 మంది ఉత్తమ గురువులుగా ఎంపిక

**ఇద్దరు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక**

**5వ తేదీన జరిగే గురుపూజోత్సవం రోజు సన్మానం**

**ప్రభాతవార్త-ఏలూరు:** ప్రతీ ఏడాది గురుపుజోత్సవం సందర్భంగా ఉత్తమ గురువులను ఎంపిక చేసి వారికి అవార్డులు ప్రధానం చేసి సన్మానం చేసే కార్యక్రమం అనాదిగా కొనసాగుతుంది. ఇందులో భాగంగానే ఏలూరు జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో మొత్తం 12 మంది జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక కాగా 2 రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. వీరందరికీ ఈ నెల 5వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు ఏలూరులోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగే గురుపూజోత్సవం కార్యక్రమంలో అవార్డులు అందజేయనున్నారు. వివిధ కేటగిరిల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో కొందరిని ఎంపిక చేసి వారికి అవార్డులు ప్రధానం చేయడానికి విద్యాశాఖ అన్ని చర్యలు తీసుకుంది. ఏలూరులోని శనివారపుపేట జడ్పీహెచ్ఎస్‌కు చెందిన జి.శారద, కామవరపుకోట జడ్పీహెచ్ఎస్‌కు చెందిన పి.నాగరాజు, భుజబలపట్నం జడ్పీహెచ్ఎస్‌కు చెందిన వి.వెంకట రాజారావు, బండివారిగూడెం ఎంపియుపి పాఠశాలకు చెందిన కె.శ్రీనివాసరావు, రంగాపురం జడ్పీహెచ్ఎస్‌కు చెందిన షేక్ వహ్మన్ పాషా, ముసునూరు శిల్క్ నగర్ ఎంపిపి పాఠశాలకు చెందిన కె.బాబూరావు, ఈదర మెయిన్ ఎంపిపి పాఠశాలకు చెందిన ఎం.వేణుగోపాలరావు, ఉప్పాకపాడు ఎంపిపి పాఠశాలకు చెందిన ఏ.శ్రీనివాసరావు, కలరాయనగూడెం ఎంపిపి పాఠశాలకు చెందిన కె.కుటుంబరావు, సీతంపేట ఎంపిపి పాఠశాలకు చెందిన కె.సుబ్బారావు, ఏలూరు శ్రీరామ్‌నగర్ ఎంపిపి పాఠశాలకు చెందిన ఆర్.నాగేంద్ర సింగ్, ఎస్‌కె.పల్లి ఎంపిపి పాఠశాలకు చెందిన వి.ఉదయలక్ష్మిలను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా విద్యాశాఖ ఎంపిక చేసింది. వీరందరినీ 5వ తేదీన జిల్లా కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్, మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళనాని, జడ్పీ సిఇఒ రవికుమార్, డిఇఒ ఆర్ఎస్. గంగాభవాని, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేస్తారు. అదే విధంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లాకు చెందిన ఇరువురు ఎంపికయ్యారు. బుట్టాయగూడెం జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన పి.శ్రీనివాసరావు, అయ్యప్పరాజుగూడెం ఎంపియుపి పాఠశాలకు చెందిన ఎం.తిరుపతిలు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. వీరిరువురికి ఈ నెల 5వ తేదీన విజయవాడలోని మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీలో గల ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే గురుపూజోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర అధికారులు అవార్డులు అందజేయనున్నారు.




# శ్రీకాళహస్తిలో లోక కల్యాణం కోసం

# వినాయక హోమాలు, పూజలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** లోక కళ్యాణార్థం ప్రతి ఏడాది ఇక్కడి బేరివారి మండపం వద్ద నిర్వహించే వినాయక చవితి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వినాయక హోమాలు శనివారం భక్తి శ్రద్దలతో నిర్వహించారు.రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి కోలా ఆనంద్ సారధ్యంలో ఇక్కడ భారీ ఎత్తున నవగ్రహ హోమాల్ని ఏర్పాటు చేశారు. 1994 నుంచి ఇక్కడి బేరివారి మండపం వద్ద హోమాలు నిర్వహించటం ఆనవాయితి. పంటలకు నిలయమైన జిల్లాలోని తూర్పు మండలాల్లో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు పండాలని గాదులు నిండాలని, ప్రజలు అభివృద్ధి పథంలో నడవాలని హోమాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో శనివారం ఉదయం నుంచి బేరి వారి మండపం వద్ద భారీ ఎత్తున రెండు హోమ గుండాలను ఏర్పాటు చేసి వేదపండితులు పర్యవేక్షణలో ప్రత్యేకంగా రప్పించిన వేదపండితుల వేదఘోషతో పట్టణం దద్దరిల్లింది. హోమాల పొగతో పునీతమైంది.ఈ ప్రాంతాల్లో ఓ వైపు వర్షాభావం మరో వైపు రైతులకు గిట్టుబాటు ధరల్లేక తల్లడిల్లుతున్నారు. ఈ పరిస్థితిల్లో ప్రకృతిని పూజించటమే శరణ్యంగా హోమాలు నిర్వహిస్తున్నారు. సాధారణంగా వర్షాల కోసం శ్రీకాళహస్తీశ్వరాలయంలో వరుణ జపం నిర్వహించటం ఆనవాయితి. సాంప్రదాయబద్ధంగా ఈ జపాన్ని నిర్వహించటం మృత్యుంజయ ఆలయం వద్ద అభిషేకం నిర్వహిస్తే వర్షాలుసమృద్ధిగా కురుస్తాయనే నమ్మకం ఈ ప్రాంతాల్లో ఉంది. శనివారం పట్టణ నడిబొడ్డులోని బేరివారి మండపం వద్ద వినాయక హోమాల్ని నిర్వహించారు. వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు, హోమాలు జరిపి వినాయకుని ప్రార్థించారు.ఈ కార్యక్రమాలకు బిజెపి నాయకులు కార్యకర్తలు సహకరించారు. పట్టణ ప్రముఖులు హాజరై వినాయకుని ప్రార్థించారు. ఉదయం నుంచి హోమాలు నిర్వహించి మధ్యాహ్నం పూర్ణాహుతి గావించారు. నిలువెత్తు వినాయకునికి పూజలు జరిపారు. ఈ కార్యక్రమాల్లో కోలా.విశాలాక్షి, కోలా.బాలాజీ, బిజెపి నాయకులు పట్టణ ప్రముఖులు హాజరయ్యారు. సహపంక్తి భోజనాలు: వినాయక హోమాల సందర్భంగా బేరివారి మండపం వద్ద కోలా ఆనంద్ సారధ్యంలో భారీ ఎత్తున సహపంక్తి భోజనాల్ని ఏర్పాటు చేశారు. వేలాది మందికి ఇక్కడ భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు ట్రాఫిక్‌ను మధ్యాహ్నం వరకు వివంసి సర్కిల్ నుంచి అనుమతించలేదు.ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించటంలో పట్టణ సిఐ అంజూ యాదవ్, ట్రాఫిక్ నిర్వాహకులు రియాజ్‌బాషా, జనార్ధన్ నాయుడు వారి సహచరులు పర్యవేక్షించారు. పట్టణంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద ప్రతిరోజూ అన్నదానాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం చాలా చోట్ల నిమజ్జనం కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. హోమాల్లో పాల్గొన్న ధర్మకర్తల మండలి.. శ్రీకాళహస్తిలో నిర్వహిస్తున్న బేరివారి మండపం వినాయక చవితి సంబరాల్లో భాగంగా శనివారం నిర్వహించిన హోమాలు అభిషేకాల్లో శ్రీకాళహస్తి ధర్మకర్తల మండలి ఛైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు పాల్గొన్నారు. లోకకళ్యాణార్థం నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయం అన్నారు.

## శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రెండో దశలో 111 ఆలయాలు

## టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,సెప్టెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** సనాతనధర్మ వ్యాప్తిలో భాగంగా ఎస్‌సి, ఎస్టీ,బిసి మత్స్యకార ప్రాంతాల్లో మతమార్పిడులను అరికట్టేందుకు శ్రీవాణిట్రస్ట్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాల్లో 111 ఆలయాల నిర్మాణం చేపట్టాలని తీర్మానించినట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఈ ఆలయాలను సమరసత సేవా ఫౌండేషన్ సహకారంతో రెండోదశలో నిర్మించేందుకు ఆమోదించారు. శనివారం ఉదయం తిరుపతిలోని టిటిడి పరిపాలనభవనంలో ఇఒ ఛాంబర్‌లో శ్రీవాణిట్రస్ట్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ శ్రీవాణి ట్రస్టు నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 1342 ఆలయాల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని, మొదటి దశలో 502 ఆలయాలను నిర్మించడం జరిగిందన్నారు. రెండో దశలో ఎస్సీ,ఎస్టీ,బిసి మత్స్యకార ప్రాంతాల్లో ఎంపికచేసిన గ్రామాల్లో 10లక్షల రూపాయలు వ్యయంతో ఆలయాల నిర్మాణం జరగనుందన్నారు. వీటిలో శ్రీవారి ఆలయాలు 9, రామాలయాలు 77, హనుమంతుని ఆలయాలు 2, శివాలయాలు 3,గ్రామదేవతల ఆలయాలు 20 ఉన్నాయని వివరించారు. ప్రతిరెండునెలలకోసారి ఆలయాల నిర్మాణంపై సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. నిర్మాణం పూర్తయిన 502 ఆలయాలకు, నిర్మాణం జరగనున్న 111 ఆలయాలకు భజన సామాగ్రి అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని హిందూ ధర్మప్రచారపరిషత్ అధికారులను ఆదేశించారు. ఈ ఆలయాల్లో అర్చకులుగా నియమించేవారికి శ్వేత భవనంలో నిత్యపూజా విధానంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఎఫ్ఎసిఎఓ బాలాజీ, సిఇ నాగేశ్వరరావు, సమరసత సేవా ఫౌండేషన్ ఛైర్మన్ తాళ్ళూరు విష్ణు, కార్యదర్శి త్రినాధ్, సంయుక్తకార్యదర్శి సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## భగవంతుడి సేవే పరమావధిగా

# తిరుమలనంబి కైంకర్యం

## అవతారమహోత్సవంలో వరాహమహాదేశికన్

**తిరుమల,సెప్టెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** భగవంతుడి సేవే పరమావధిగా భావించి తిరుమలనంబి జీవితం మొత్తాన్ని శ్రీవేంకటేశ్వరస్వామి కైంకర్యానికి అంకితం చేశారని తమిళనాడు శ్రీరంగానికి చెందిన శ్రీమద్ఆండవన్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీవరాహమహాదేశికన్ జీయర్‌స్వామి తెలిపారు. తిరుమలనంబి తాతగారు శ్రీయమునాచార్యుల ఆజ్ఞతో తిరుమలకు వచ్చి పాపవినాశనంతీర్థం నుంచి ప్రతిరోజూ జలాన్ని తీసుకువచ్చి ఏడుకొండలవాడిని అభిషేకించేవారన్నారు. ప్రముఖ వైష్ణవాచార్యులు తిరుమలనంబి 1049వ అవతార మహోత్సవాలు తిరుమలలో ఆలయానికి దక్షిణమాఢవీధిలో ఉన్న తిరుమల నంబి ఆలయంలో శాస్త్రోక్తంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీవరాహమహాదేశికన్ జీయర్‌స్వామి అనుగ్రహభాషణం చేస్తూ తిరుమలనంబి వృద్ధాప్యంలో కూడా పాపవినాశనం నుంచి తీర్థం తీసుకువచ్చే సమయంలో స్వామివారు జాలిపడి అంజనాద్రిలో ఉద్భవింపచేసిన ఆకాశ గంగతీర్థంతో అభిషేకం చేయాలని ఆజ్ఞాపించినట్లు పురాణాల కథనం. సాక్షాత్తు భగవంతుడు భగవద్గీతలో ఉపదేశించిన 700శ్లోకాలను సంగ్రహించి యమునాచార్యులు 32 శ్లోకాలతో గీతార్థ సంగ్రహం పేరుతో గ్రంథం రచించారని చెప్పారు. ఈ శ్లోకాలు బ్రహ్మవిద్యతో సమానమైనవని కొనియాడారు. తిరుపతిలోని జాతీయ సంస్కృత వేదవిశ్వవిద్యాలయం ఆచార్యులు ఆచార్య చక్రవర్తి రంగనాధన్ కీలకోపన్యాసం చేస్తూ శ్రీవారి కైంకర్యాలు చేసేందుకు తిరుమలనంబి 973వ సంవత్సరంలో తిరుమలకు చేరుకున్నారని తెలిపారు. స్వామివారికి పుష్పకైంకర్యం, మంత్ర పుష్ప కైంకర్యం, వేదపారాయణకైంకర్యం, ఇతర కైంకర్యాలను చేస్తూ తిరుమలలో ఉంటూ తిరుమల నంబి ఆపరభక్తుడిగా నిలిచాడని చెప్పారు. తిరుమలనంబి తనజీవితాన్ని స్వామివారి కైంకర్యానికి అంకితంచేసి వెంకన్న చేత తాత అని పిలిచుకున్నారని, అందుకు తాతాచార్య వంశీయులుగా పేరు వచ్చింది. అంతకుముందు తిరుమలనంబి ఆలయంలో వేడుకగా పూజలు చేసి ప్రసాద నివేదన సమర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుమలనంబి వంశీయుకులు కృష్ణమూర్తి తాతాచార్యులు, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ పురుషోత్తం,తాతాచార్య వంశీయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవాన్ని బహిష్కరిస్తున్నట్లు

## ఎపిటిఎఫ్ ప్రకటన

**విజయవాడ,సెప్టెంబరు3,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య(ఏపీటీఎఫ్) ఈ నెల5న టీచర్స్‌డేని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. ఆ రోజున జరిగే ప్రభుత్వ సత్కారాలు, సన్మానాలను తిరస్కరించాలని పిలుపును ఇచ్చింది. ఆ మేరకు ప్రకటన విడుదల చేసింది.అక్రమ నిర్భంధాలు,బైండోవర్లు వంటి చర్యలు ద్వారా ఉపాధ్యాయుల ఆందోళనలను అణచివేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. సొంత ఫోన్లలో ఫోటోలతో హాజరు వేసేలా ఒత్తిడి చేస్తున్నారని పేర్కొంది.సీపీఎస్ రద్దు హామీని ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఏపీటీఎఫ్ ఆరోపించింది.ప్రభుత్వం వైఖరిని తాము ఖండిస్తున్నామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ సీపీఎస్‌ను రద్దు చేసి తీరాల్సిందేనని ఏపీటీఎఫ్ కోరింది. ఏపీటీఎఫ్ బాటలో మరి కొన్ని ఉపాధ్యాయ సంఘాలు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

## సాగునీటి ప్రాజెక్టుల గేట్లు రిపేర్‌లో ఉన్నది వాస్తవమే : మంత్రి అంబటి



**విజయవాడ,సెప్టెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని సాగునీటి ప్రాజెక్టు ల గేట్లు అయిదారేళ్ళగా రిపేర్‌లో ఉన్న మాట వాస్తవమేనని ఏపీ జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేసారు.చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రాజెక్టు ల గేట్లు కాదు కదా,చిన్న మరమ్మత్తులున్నా నిర్లక్ష్యం చేసారన్నారు.చిల్లిగవ్వ కుడా చంద్రబాబు ప్రాజెక్ట్‌లకు విడుదల చేయలేదన్నారు.గుండ్లకమ్మ గేట్లు కూరుకుపోవడం వల్ల 700ల క్యూసెకు ్కల మేర నీరు వృథాగా సముద్రంలో కలిసిపోతుందంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణలపై అంబటి రాంబాబు తీవ్ర స్థాయిలో స్పందించారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్ బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రాజెక్టులకున్న సమస్యలు,మరమ్మత్తులపై దృష్టి పెట్టారన్నారు.తమ ప్రభుత్వంలో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్ట్‌ల సేఫ్టీ పట్ల తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అంబటి రాంబాబు అన్నారు.గుండ్లకమ్మ ప్రాజెక్ట విషయంలో విపక్షాలందంతా రాద్ధాంతమన్నారు.గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేటు కూరుకుని పోవడం వల్ల నీరు సముద్రంలోకి చేరుతుందన్నారు.నీటి ప్రవాహం అధికంగా ఉన్నందున గత రెండు రోజులుగా స్టాప్‌లాక్ ఏర్పాటు చేయలేక పోయామన్నారు.కొన్ని గేట్లు బాగోలదని అధికారులు ఇప్పటికే నివేదిక ఇవ ్వడంతో మరమ ్మత్తులకు అనుమతిని ఇచ్చామన్నారు. గేట్లు బాగుచేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.అవసరమైతే నాగారు ్జనసాగర్ నీటితో రిజర్వాయర్ నింపుతామన్నారు. కొందరు కావాలనే అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారన్నారు.అయిదారేళ్ళ నుంచి తుప్పు పట్టడం వల్లే ఈ ఘటన చోటు చేసుకుందన్నారు.రెండు గేట్లు బాగోలేకపోవడంతో ఇప్పటికే స్టాప్ లాక్స్ ఏర్పాటు చేసామని మంత్రి అంబటి రాంబాబు తెలిపారు.గత ప్రభుత్వం డ్యాం సేఫ్టీకోసం ఎటువంటి వ్యయం చేయలేదన్నారు.రాజకీయంగా ఈ విషయాన్ని వాడుకోవాలని చూడటం సరికాదన్నారు.తను అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేకపోయిన చంద్రబాబు ఇప్పుడు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు,పులిచింతలలో కూరుకుని పోయిన గేట్లు రిపేర్ చేస్తున్నామన్నారు.

## నేడురాష్ట్ర రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ ఎన్నికలు

**ప్రభాతవవార్త-ఏలూరు:** ఈ నెల 4వ తేదీన ఏలూరులోని ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి బి.నిల్సన్ పాల్‌బాబు చెప్పారు. జిల్లాలో మొత్తం 21 పదవులకు ఎన్నికలు నిర్వహిస్తుండగా వీటిలో ఒకటి అధ్యక్ష, ఒకటి అసోసియేట్ అధ్యక్షులు, నాలుగు ఉపాధ్యక్షులు, ఒకటి కార్యదర్శి, ఒకటి ఆర్గనైజింగ్ కార్యదర్శి, ఒకటి క్రీడా మరియు కల్చరల్ కార్యదర్శి, నాలుగు సహాయ కార్యదర్శులు, ఒకటి కోశాధికారి, 7 ఎగ్జిక్యూటివ్ సభ్యుల పదవులకు ఎన్నికలు జరుగుతాయని చెప్పారు.

ఈ ఎన్నికలు ఏలూరులోని ఫైర్‌స్టేషన్ సెంటర్‌లో గల రెవెన్యూ భవనంలో పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు నిల్సన్ తెలిపారు.

## నవరాత్రులకు మొదలైన

# క్యూలైన్ల పనులు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** అమ్మలగన్న అమ్మ బెజవాడ కనకదుర్గమ్మ ఆలయంలో ఈ ఏడాది నిర్వహించే దసరా ఉత్సవాలకు విఘ్నేశ్వర దేవస్థానం నుండి ఇంద్రకీలాద్రి వరకు సాగే భక్తుల క్యూలైన్ల పనులను ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ సమక్షంలో ఆలయ స్థానాచార్యులు శ్రీవిష్ణుభట్ల శివప్రసాద శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో ఈవోతో పాటు ఆలయ ఈఈ కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, ఎఈఈ బొప్పన అశోక్ బాబు, ఇంజనీరింగ్ సిబ్బంది, అర్చకులు ఉండి శ్రీను పాల్గొన్నారు.

- నిత్యన్నదాన విరాళం : శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో నిర్వహించే నిత్య అన్నదాన పథకానికి పశ్చిమ గోదావరి జిల్లా, గోపాలపురంకు చెందిన సుతావల్లి రమ్య సత్య వాసవి శ్రీజ కుటుంబసభ్యులతో సహా ఆలయ అధికారులకు రూ.1,69,037/-లు అందచేశారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.



# పిడుగుపాటు బాధితునికి

# పునర్జన్మనిచ్చిన వైద్యులు

## దేశంలో రెండవ కెరోనా పెరాలసిస్ కేసు నమోదు

## అరుదైన వ్యాధి నుండి కోలుకున్న రైతు

**గుంటూరు మెడికల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తూ పిడుగుపాటుకు గురై రెండుకాళ్ళు,చేతులు చచ్చుబడిపోయి ప్రాణాపాయ స్థితిలో ఉన్న రైతుకు మెరుగైన వైద్యం అందించి గుంటూరు న్యూరో సర్జన్ డాక్టర్ భవనం హనుమ శ్రీనివాసరెడ్డి రోగికి పునర్జన్మ ప్రసాదించారు.వివరాల్లోకెళితే ప్రకాశం జిల్లా పాతమాగులూరుకుచెందిన 36ఏళ్ళ సంగటి వెంకటరెడ్డి తన పొలంలో పనిచేస్తుండగా ఆయనకు అతి సమీపంలో పిడుగుపడటంతో కాళ్ళు,చేతులు చచ్చుబడిపోయి అపస్మారక స్థితికి చేరుకున్నాడు.బాధితుడ్ని గమనించిన అతని సోదరుడు నరసరావుపేటలోని ఓ ప్రైవేట్ హాస్పటల్‌కి తరలించి చికిత్స చేయించినా ఫలితం లేకపోయింది.మెరుగైన వైద్యంకోసం వెంకటరెడ్డిని గుంటూరు కొత్తపేటలోని బ్రింద న్యూరో సెంటర్‌కు తరలించగా అక్కడి సీనియర్ న్యూరోసర్జన్ డాక్టర్ భవనం హనుమ శ్రీనివాసరెడ్డి రోగిని పరీక్షించి ఛాతిపై కెరోనా గ్రాఫిక్ మార్కింగ్ గాయాల ఆధారంగా అత్యంత అరుదైన కెరోనా పెరాలసిస్ వ్యాధి సోకినట్లు నిర్ధారించారు.రోగికి సుదీర్ఘకాలంపాటు మెరుగైన వైద్యమందించి రోగి పూర్తిగా కోలుకునేట్లు చేశారు.ఈ సందర ్భంగా బ్రింద ఆస్పత్రిలోఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డాక్టర్ హనుమ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పిడుగుపాటు షాక్‌కు గురై శరీరం చచ్చుబడిపోయిన కొందరు తమ కిక చికిత్స లేదనుకొని మంచానికే పరిమితమై జీవశ్చవంలా బ్రతుకులు వెళ్ళదీస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.వెంకటరెడ్డి విషయంలో పిడుగుపాటు వల్ల విడుదలైన విద్యుత్ వెన్నెముకలోకి ప్రసరించి అధికమొత్తంలో అడ్రినల్ హార్మోన్లు విడుదలై అకస్మాత్తుగా రెండు కాళ ్ళ చేతులు చచ్చుబడ్డాయన్నారు.అరుదైన వ్యాధి సోకినట్లు నిర్ధారించి మెరుగైన చికిత ్స అందించగా ఆయన పూర్తిగా కోలుకొని సాధారణ స్థితికి చేరుకున్నట్లు వివరించారు.ఇది దేశంలో నమోదైన రెండవ రాష్ట్రంలో తొలి కెరోనా పెరాలసిస్ కేసని వెల్లడించారు.అరుదైన ఈ కేసును అంతర్జాతీయ మెడికల్ జర్నల్స్‌కు పంపనున ్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కోలుకున్న వెంకటరెడ్డి వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు.



# ఏలూరు జైల్లో భద్రతకు పటిష్ట చర్యలు : ఎస్పీ

## - 33 సిసి కెమెరాలు, రక్షణ గోడ చుట్టూ సోలార్ ఫినిషింగ్‌కు ప్రతిపాదన

## - జిల్లా జైల్లో వార్షిక సమీక్షలో ఎస్పీ శర్మ వెల్లడి

**ప్రభాతవార్త-ఏలూరు:** జిల్లా జైలులో కట్టుదిట్టమైన భద్రతకు అధిక ప్రాధాన్యత కల్పించి పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు ఏలూరు జిల్లా ఎస్పీ ఎం.రాహుల్‌దేవ్ శర్మ అన్నారు. శనివారం ఏలూరులోని కోటదిబ్బ ప్రాంతంలో గల జిల్లా కారాగారాన్ని వార్షిక తనిఖీల్లో భాగంగా పరిశీలించి జైలు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జైలును పరిశీలింఇచ కల్పించాల్సిన అదనపు సదుపాయాలు కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదించాలని సూచించారు. ఎస్పీ శర్మ మాట్లాడుతూ జైల్లో ఇప్పటి వరకు 16 నిఘా కెమేరాలు వున్నాయని, మరో 33 కెమేరాలు ఏర్పాటు చేయడానికి అవసరమైన ప్రతిపాదనలు పంపాలని జైలు అధికారులకు సూచించారు. అలాగే జైలు ప్రాంగణంలోని 24 అడుగుల ఎత్తులో వున్న రక్షణ గోడ చుట్టూ సోలార్ ఫినిషింగ్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలన్నారు. జైలు రూఫ్‌తో కలిసి జైలు నాలుగు దిక్కులా కనిపించే విధంగా రొటేట్ లైటింగ్‌ను ఏర్పాటు చేయాలని దాని వల్ల జైలుకు మరింత రక్షణ ఏర్పడినట్లవుతుందన్నారు. జైలుకు రక్షణగా వుండే సిబ్బందిలో 7 గురు తక్కువగా వుండటంతో ఆ సిబ్బందిని కూడా త్వరితగతిన భర్తీ చేయాలని జైలు అధికారులకు సూచించారు. జైలు శిక్ష అనుభవిస్తున్న ఖైదీల మానసిక స్థితిని గురించి ఎప్పటికప్పుడు నిఘా వుంచి వారికి కౌన్సెలింగ్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జైల్లో నేరాలకు పాల్పడి శిక్ష అనుభవిస్తున్న ఖైదీలతో ఎస్పీ నేరుగా మాట్లాడారు. ఈ సమావేశంలో ఏలూరు ఇన్‌ఛార్జి డిఎస్పీ జీవిఎస్.పైడేశ్వరరావు, ఏఆర్ డిఎస్పీ కృష్ణంరాజు, సూపరింటెండెంట్ సిహెచ్ఆర్వి.స్వామి, జైలర్లు కె.వెంకట రెడ్డి, కె.శ్రీనివాసరావు, డిప్యూటీ జైలర్లు కె.సత్యనారాయణ, బి.సంపత్ కుమార్ రెడ్డి, ఏఆర్ ఆర్ఐ కృష్ణంరాజు, ఏలూరు వన్‌టౌన్ ఎస్ఐ రామకృష్ణ, జైలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## ప్రజలకు స్వామివారి ఆశీస్సులుండాలి

## శ్రీవారిసేవలో రాష్ట్రమంత్రి శ్రీనివాస వేణుగోపాలకృష్ణ



**తిరుమల,సెప్టెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రజలకు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులుండాలని ప్రార్థించినట్లు రాష్ట్ర సాంఘికసంక్షేమశాఖ, సమాచార పౌరసంబంధాలశాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తెలిపారు. శనివారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేశారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేశారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనంద నిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయానికి ఎదురుగా ఉన్న అఖిలాండం వద్దకు చేరుకుని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

## కాణిపాకంలో బ్రహ్మోత్సవాలకు తరలివచ్చిన భక్తులు



**కాణిపాకం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి అలయం శనివారం భక్తుల రద్దీతో పోటెత్తింది. సాధా రణంగా వారాంతపు రోజుల్లో ఆలయంలో తీవ్ర స్థాయిలో భక్తుల రద్దీ వుంటుంది. ఈమేరకు శని వారం వారాంతపు రోజు కావడంతో పాటు ఆలయంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగు తుండడంతో ఆలయ దర్శనార్థం వివిధ ప్రాంతాలనుండి భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. అలాగే కాణి పాకం దేవస్థానంలో ప్రధాన ఆలయం కుంభాభిషేకం పూర్తయి స్వామివారి మూలవిరాట్ దర్శనం కల్పి స్తుండడంతో ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు స్వామివారికి మొక్కుబడులు తీర్చుకునేందుకు కాణిపాకం ఆలయానికి పెద్దఎత్తున తరలివచ్చారు. దీనితో ఉదయం నుండి రాత్రి వరకు భక్తజన సందోహంతో కాణిపాకం ఆలయం కిక్కిరిసింది. రద్దీ కారణంగా స్వామి దర్శనంకోసం భక్తులు గంటల తరబడి సర్వదర్శనం కంపార్ట్‌మెంట్‌లో వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది.

# ప్రాణాలు హరిస్తున్న ఆపరేషన్లు!

**నాగమణీంద్ర పల్లాపు**

పిల్లలు పుట్టకుండా చేయించుకునే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి నలుగురు మహిళలు మృతి చెందారు. ఆగస్టు 25న రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం(కమ్యూనిటీ హెల్త్ సెంటర్)లో జరిగిన కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి నలుగురు మహిళలు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనను రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి నలుగురు మహిళలు మృతి చెందడంతో స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ప్రకటించింది. ఘటనపై పూర్తి విచారణ జరిపి వారంరోజుల్లో నివేదిక ఇవ్వాలని వైద్య, ఆరోగ్య శాఖను ఆదేశిస్తూ పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు నేతృత్వంలో 5 మంది సభ్యులతో విచారణ కమిటీని నియమించింది. విచారణ కమిటీ తన నివేదిక ఇచ్చే లోగా.. మరణించిన బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల నష్టపరిహారం అందించనున్నట్లు వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని.. వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూల్లో చదువును చెప్పిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే ప్రభుత్వం ఏమి ప్రకటించినా.. మరణించిన వారిని తీసుకురాలేరు కదా అని బాధిత కుటుంబాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి మహిళలు మరణించడం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు జరగలేదు. దేశంలో ఇప్పటి వరకు ఒక్కసారి మాత్రమే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ జరిగిన తరువాత మహిళలకు ఇన్ఫెక్షన్ అయి 13 మంది మరణించారు. దేశంలో ఇది మినహా ఇప్పటి వరకు కూడా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి మరణించిన దాఖలాలు లేవని వైద్యులు చెబుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కూడా ఇలాంటి ఘటనలు జరగలేదు. సాధారణంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలోనూ ఎవరూ చనిపోలేదని వైద్యులు చెబుతున్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి నలుగురు మహిళలు మృతి చెందిన ఘటనపై ప్రభుత్వం విచారణ కమిటీని నియమించింది. వారం రోజుల్లో నివేదికను ఇవ్వాలని ఆదేశించింది. ఇబ్రహీంపట్నం ఘటనపై నిష్పాక్షిక విచారణ ఫోరెన్సిక్ నివేదిక వచ్చాక తుది రిపోర్ట్ విడుదల చేస్తామని కమిటీని లీడ్ చేస్తున్న పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు 12 లక్షల కుటుంబ నియంత్రణ



ఆపరేషన్లు జరిగాయన్నారు. రాష్ట్రంలో ఇబ్రహీంపట్నం ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. ఇందుకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ఫోర్సెనిక్ నివేదిక వచ్చాక తుది రిపోర్ట్‌ను ప్రభుత్వానికి, ప్రభుత్వ అనుమతితో మీడియాకు అందజేస్తామన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని కుటుంబ సంక్షేమం కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. కమిటీ ఇప్పటికే విచారణను పూర్తి చేసి తన నివేదికను రూపొందించినట్టు తెలిసింది. ఒకటి, రెండు రోజుల్లో ప్రభుత్వానికి నివేదికను సమర్పించనుంది. కమిటీ విచారణలో భాగంగా ఆపరేషన్ జరిగిన ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఘటన జరిగిన రోజున విధుల్లో ఉన్న సిబ్బందిని విచారించింది. అలాగే ఆపరేషన్ చేసుకున్న వారితో మాట్లాడింది. మరణించిన వారి కుటుంబ సభ్యులతో కూడా విచారణ కమిటీ సభ్యులు మాట్లాడారు. ప్రస్తుతం కొందరు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతుండగా వారితో కూడా కమిటీ సభ్యులు మాట్లాడి వివరాలను సేకరించారు. అయితే ఆపరేషన్ చేసిన తీరు ఆపరేషన్ థియేటర్ పరిస్థితులు.. అక్కడ ఉండాల్సిన పరికరాల స్టెరిలైజేషన్‌పై అనుమానాలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో కమిటీ వాటిపై దృష్టి పెట్టింది. కమిటీ విచారణలోఆపరేషన్ జరిగిన థియేటర్‌లో సప్లోఫోకస్ అనే బ్యాక్టీరియా ఫామై నట్టు కమిటీ ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్టు తెలిసింది. మరణించిన నలుగురికి ఈ బ్యాక్టీరియాతో ఇన్ఫెక్షన్ అయినట్టు కమిటీలోని వైద్యులు అభిప్రాయ పడుతున్నారు.ప్రస్తుతం వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి ఈ ఇన్ఫెక్షన్ సోకలేదని కమి టీ గుర్తించినట్టు సమాచారం. అయితే సాధారణంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం ప్రత్యేక క్యాంపులను నిర్వహి స్తారు. అలా నిర్వహించిన అనంతరం ఎవరైతే ఆపరేషన్లు చేయించుకున్నారో వారి దగ్గరకు ఏఎన్ఎంలు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుంటారు. ఇక్కడ కూడా ఆపరేషన్ అనంతరం ఏఎన్ఎంలు మరణించిన వారి దగ్గరికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులును తెలుసుకోగా వారికి వాంతులు, విరేచనాలు కావడంతో వారిని ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మరణించారు. ఇబ్రహీంపట్నంలో ప్రత్యేకంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ క్యాంపును ఆగస్టు 25న నిర్వహించగా.. ఆగస్టు 26న చేవేళ్లలోనూ ఆగస్టు 27న మరోప్రాంతంలో కూడా నిర్వహించారు. ఇబ్రహీంపట్నంలో ఆపరేషన్లు నిర్వహించిన వైద్యుడే ఇక్కడ కూడా ఆపరేషన్లను నిర్వహించారు. అయితే ఆ రెండు ప్రాంతాల్లోనూ ఎటువంటి ఘటనలు జరగలేదు. ఈ నేపథ్యంలో ఇబ్రహీంపట్నంలో ఆపరేషన్స్ జరిగిన తీరును.. పరిస్థితులను కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి విచారణ కమిటీ తననివేదికను సిద్ధం చేసినట్టుతెలుస్తోంది. తెలం గాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు సంబంధించిన టార్గెట్లను సైతంవైద్య, ఆరోగ్య శాఖ తొలగించింది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లపై రాష్ట్రంలో అవగాహన పెంచిన వైద్య, ఆరోగ్య శాఖ స్వచ్ఛందంగా వచ్చి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకునేలా చైతన్యం తీసుకొచ్చారు. అయితే సాధా రణంగా నిర్వహించే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లతోపాటు ప్రత్యేకంగా క్యాంపులను ఏర్పాటు చేసివాటిల్లో ఆపరేషన్లను నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు. అలాంటి ప్రత్యేక క్యాంపునే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. అయితే సాధారణంగా ఇలాంటి ప్రత్యేకక్యాంపులను ఏర్పాటు చేస్తే ముందుగానే ప్రజలకు అవగాహన కల్పించి వారిని ఆపరేషన్‌కు ఒప్పించి తీసుకొని వస్తారు. ఆగస్టు25న కూడా అలాగే ఇష్టపూర్వకంగానే ఆపరేషన్ చేయించుకోవడానికి వచ్చిన మహిళలుఉన్నారు. ప్రత్యేక క్యాంపు రోజు 34 మందికి ఆపరేషన్లు చేశారు. ఆపరేషన్లు చేసిన అనంతరం అందరూ కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా సాధారణంగానే ఇళ్లకు వెళ్లిపోయారు. ఇంటికి వెళ్లిన తరువాత కొందరికి ఆరోగ్య సమస్యలు వచ్చాయి. దీంతో వారు ప్రైవేటు హుటాహుటినా ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో రెండు రోజులు చికిత్స పొందుతూ ఇద్దరు మహిళలు మృతి చెందారు. మరో ఇద్దరు మరుసటి రోజు మరణించారు. దీంతో ప్రభుత్వంవెంటనే స్పందించి బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందించడంమిగిలిన వారికి వైద్య చికిత్సలు అందించడానికి చర్యలుతీసుకుంది. దీంతోపాటు ప్రజారోగ్య సంచాలకుడి నేతృత్వంలో విచారణ కమిటీని సైతం నియమించింది. కమిటీతన విచారణను దాదాపు పూర్తి చేసింది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న వారిలో లక్షలో ఒకరు, ఇద్దరికి అయి ఫెయిలై తిరిగి పిల్లలు పుట్టేసందర్భాలు ఉంటాయి తప్పఆపరేషన్ వికటించిన సందర్భాలు లేవు. కానీ ఇబ్రహీంపట్నం క్యాంపులో నిర్వహించికుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి మరణించడం చాలాదురదృష్టం. ఆపరేషన్లు వికటించడంపై పలుఅనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.●

సాధారణంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం ప్రత్యేక క్యాంపులను నిర్వహిస్తారు. అలా నిర్వహించిన అనంతరం ఎవరైతే ఆపరేషన్లు చేయించుకున్నారో.. వారి దగ్గరకు ఏఎన్ ఎంలు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుంటారు. ఇక్కడ కూడా ఆపరేషన్ అనంతరం ఏఎన్ఎంలు మరణించిన వారి దగ్గరికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోగా.. వారికి వాంతులు, విరేచనాలు కావడంతో వారిని ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మరణించారు. ఇబ్రహీంపట్నంలో ప్రత్యేకంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ క్యాంపును ఆగస్టు 25న నిర్వహించా గా.. ఆగస్టు 26న చేవేళ్లలోనూ.. ఆగస్టు 27న మరోప్రాంతంలో కూడా నిర్వహించారు. ఇబ్రహీంపట్నంలో ఆప రేషనున నిర్వహించిన వైద్యుడే ఇక్కడ కూడా ఆపరేషన్లను నిర్వహిం చారు. అయితే ఆ రెండు ప్రాంతాల్లోనూ



ఎటువంటి ఘటనలు జరగలేదు. ఈ నేపథ్యం లో ఇబ్రహీంపట్నంలో ఆపరేషన్స్ జరిగిన తీరును.. పరిస్థితులను కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి విచారణ కమిటీ తన నివేదికను సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు సంబంధించిన టార్గెట్లను సైతం వైద్య, ఆరగ్య శాఖ తొలగించింది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లపై రాష్ట్రంలో అవగాహన పెంచిన వైద్య, ఆరోగ్య శాఖ స్వచ్ఛందంగా వచ్చి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకునేలా చైతన్యం తీసుకొచ్చారు.

# గంట కట్టేదెవరు?

బీహార్

**ఎ.వి.వి ప్రసాద్**

ఒకవంక దేశమంతా వినాయక చవితి వేడుకల్లో మునిగితేలుతున్నవేళ.. గత బుధవారం ఒక ప్రత్యేక అతిథి పట్నాలో ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఇంటికి వచ్చారు. ముందే ప్రకటించిన పర్యటన కావడంతో ఆ అతిథికి స్వాగత సత్కారాలు చాలా ఘనంగానే లభించాయి. పట్నాలో చాలాచోట్ల ఆ అతిథికి స్వాగతం పలుకుతూ భారీ హోర్డింగ్‌లు కూడా వెలిసాయి. ముఖ్యమంత్రితోపాటు డిప్యూటీ సిఎం తేజస్వి యాదవ్, జెడియు, ఆర్‌జెడి నాయకులు ఆ అతిథికి పూలమాలలతో,శాలువలతో భారీగానే ఆదరాభిమానాలను ప్రదర్శించారు ఆయనే తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్. గల్వాన్ లోయలో అమరులైన ఐదుగురు సైనికుల కుటుంబాలకు, సికిందరాబాద్ అగ్నిప్రమాదంలో మరణించిన 12 మంది బీహార్ కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడానికి సిఎం కెసిఆర్ పట్నావచ్చారు. ఆయన పర్యటన వెనుక ప్రధాన ఉద్దేశంఅదే. అయితే ఆ పర్యటనను తన 'రాజకీయ మిషన్'కు సహజంగానే చాలా బాగా ఉపయోగించుకున్నారు ఆయన.ఆర్థిక సాయం పంపిణీ తర్వాత నితీష్‌తో కలిసి కెసిఆర్ నిర్వహించిన 'మీడియా మీట్' దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించడానికి మళ్లీ బాగానే ఉపయోగించింది. ఆ సమావేశంలో కెసిఆర్ చేసిన కొన్ని ప్రకటనలు మళ్లీ పెద్ద సంచలనమే సృష్టించాయి. ఆయనకు కావలసింది కూడా అదే.అయితే నితీష్‌కు అది కొంచెం ఇబ్బందిగానే కనిపించింది. కెసిఆర్ తాను చేయదలచిన ఆర్థిక సాయం అందించి వెళ్లిపోతే నితీష్‌కూడా ప్రశాంతంగా కనిపించేవారు. కానీ కెసిఆర్ మీడియా మీట్‌లో కొత్త ఫ్రంట్ గురించి,వచ్చే లోక్‌సభ ఎన్నికలకు సమాయత్తమవడం గురించి ప్రధానంగా ప్రస్తావించడంతో ఒకదశలో నితీష్‌కు ఏం చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడి సమావేశం నుంచి లేవబోతుంటే, చేయిపుచ్చుకొని ఆయన్ని కెసిఆర్ కూర్చోబెట్టడం కనిపించింది. అలా రెండుమూడుసార్లు ఆయనలేవబోవడం,ఈయన కూర్చోబెట్టడం అన్ని ఛానళ్ల లైవ్‌లో చూపించాయి. జర్నలిస్టులు ఫ్రంట్‌పై ప్రశ్నల వర్షం కురిపించే సరికి కెసిఆర్ ఏదో సమాధానాలైతే ఇచ్చారుగాని వాటిలో స్పష్టత ఉన్నట్లు కనిపించలేదనే పలువురు వ్యాఖ్యానించారు. ముఖ్యంగా 'మీఫ్రంట్‌కు ప్రధాని అభ్యర్థి ఎవరు? అని పలువురు మీడియా ప్రతినిధులు గుచ్చి గుచ్చి ప్రశ్నించారు గాని, ఆ ప్రశ్నలకు నితీష్ చాలా ఇబ్బందిపడినట్లు, ఇరుకునపడినట్లే కనిపించింది. ఎందుకంటే ప్రధాని అభ్యర్థిగా ఎన్నికల తెరపైకి రావాలని నితీష్ చాలాకాలం నుంచే భావిస్తున్నారు. అందుకుకొన్ని ప్రయత్నాలు జరి గాయి కూడా.



కెసిఆర్

గతంలో ఆశించిన ఫలితాలు లభించని నితీష్ ఈసారి సమీకరణాలు మార్చేపనిలో ఉన్నారు. కెసిఆర్ పట్నారావడానికి ముందు రోజు తేజస్వియాదవ్ నితీష్‌తో సుదీర్ఘంగా చర్చించారనీ, కొన్ని ప్రతిపాదనలు చేశారనీ వినిపించింది. ప్రధాని అభ్యర్థిగా నితీష్ పేరు ప్రతిపాదించాలనీ, సమావేశంలో ఒక ప్రకటన చేయాలని కూడా అనుకున్నారు. ఆర్జేడీ చీఫ్ అయిన లాలూయాదవ్ ఇదేవిషయాన్ని కాంగ్రెస్‌తో అప్పటికప్పుడు చర్చించారని కూడా తెలిసింది.నితీష్ ఆలోచనల్లోని ఫ్రంట్‌లో కాంగ్రెస్ కూడా ఉంటుంది. కానీ కెసిఆర్ ప్రతిపాదిస్తున్న ఫ్రంట్ బిజెపిరహిత, కాంగ్రెస్ రహితంగా ఉంటుంది. ఇద్దరి ఆలోచనల్లోను చాలా తేడాఉంది. బీహార్ ప్రభుత్వంలో కాంగ్రెస్ ఒక భాగస్వామి. అందువల్ల కాంగ్రెస్‌లేని ఫ్రంట్ అనే ఆలోచన నితీష్ చేయకపోవచ్చు. ఆవిషయం కెసిఆర్‌కూ తెలిసినదే.అయినాగాని ఆయన బిజెపిలేని, కాంగ్రెస్‌లేని ఫ్రంట్ అనే ఆలోచన ప్రతిపాదించారు. పైకి ప్రకటించకపోయినా,తాను ప్రతిపాదించే ఫ్రంట్‌కునాయకత్వం వహించాలనే ఆలోచన కెసిఆర్‌కు ఎప్పటి నుంచో ఉంది. కానీ దానిని ఎంతమంది బలపరుస్తారన్నదే సందేహం. అందుకే దానిని ఆయన బహిరంగంగా ఇంకా ప్రకటించడం లేదు. నితీష్ ఆలోచనల్లోని ఫ్రంట్‌ను బలపరిస్తే మళ్లీ కాంగ్రెస్‌ను ఆమోదించవలసి వస్తుంది. తమ రాష్ట్రంలో కాంగ్రెస్‌తో పొత్తు సాధ్యంకాదుగనుక జాతీయ ఫ్రంట్‌లో కూడా కాంగ్రెస్ ఉండరాదని ఆయన భావిస్తున్నట్లు కనిపిస్తుంది. ఇలా ఫ్రంట్ విషయంలో నితీష్ ఆలోచనలు వేరు, కెసిఆర్ ఆలోచనలువేరు.జాతీయ ఫ్రంట్ విషయంలో మమతా బెనర్జీ,కేజ్రీవాల్ వంటి మరికొందరు ప్రతిపక్ష ముఖ్యమంత్రుల ఆలోచనలు కూడా వేర్వేరు. అవన్నీ ఇంకా చాలా మార్లు చర్చించవలసిన అంశాలు.కానీకెసిఆర్‌తో కలిసి ఏదైనా ఒక ప్రతిపాదనకు కట్టుబడితే దాని గురించి దేశమంతా ప్రచారమైపోతుంది.గనుక సమావేశంలో నితీష్ కిమ్మనకుండా ఉండిపోయినట్లు కనిపిస్తుంది. కొత్త ఫ్రంట్ గురించి మాట్లాడినవన్నీ కెసిఆర్ ఆలోచనలే. వాటిలో ఎన్నిటికి నితీష్ కలిసివస్తారో ఇప్పటికైతే తెలీదు. కొత్త ఫ్రంట్ అనేది ఏ రూపంలో ఉంటుందో, దానిలో ఏ పార్టీలు భాగస్వాములుగా ఉంటాయో ఇంకా స్పష్టతలేదు. కెసిఆర్ ప్రయత్నిస్తున్నట్లే మిగిలిన ప్రతిపక్ష సిఎంలు కూడా ఎవరి ఆలోచనలతో వారు ఉన్నారు.ఒక ఫ్రంట్ అంటూ రూపుదిద్దుకొంటే,దానినాయకత్వం ఆ తర్వాత చర్చించే విషయం గనుక, దానిపై ఒకస్పష్టత రావడానికి మరి కొంత సమయం పట్టవచ్చు. కొత్త ఫ్రంట్‌లో కాంగ్రెస్ ఉండాలని మిగిలిన వారు ప్రతిపాదిస్తే కెసిఆర్ రాజీ అయినా పడాలి, లేకుంటే ఆఫ్రంట్‌కు దూరంగానైనా ఉండాలి. అప్పుడు ఈ ప్రయత్నాలన్ని వృథానే అవుతాయి. ఎన్నికలకు ఇంకా చాలా వ్యవధి ఉన్నది గనుక రాబోయేరోజుల్లో ఈ ప్రయత్నాలకు ఒక స్పష్టమైన రూపం ఇవ్వడానికి కెసిఆర్ కూడా ప్రయత్నించవచ్చు. ఈలోగా పిల్లి మెడలో ఎవరు గంట కట్టాలనే దానిపైనే చర్చలు సాగుతూంటాయి. ఎవరి గంట వారిదే అవుతుందో, అందరూ కలిసి ఒకే గంట కడతారో చూడవలసి ఉంది. ●

# సోవియట్‌కు మహానేత 'గోర్బచేవ్'

రష్యా

**గన్ని మోహన్**

ప్రపంచదేశాల్లో అత్యంత జనాదరణ పొందిన వ్యక్తి, దౌత్యవేత్తగాను, రాజకీయ నేతగాను, ఒక సంయుక్త కూటమి దేశాన్ని సమర్థవంతంగా నిర్వహించిన ప్రజానేతగా ఒక కమ్యూనిస్టు ఉద్యమనేతగా ఖ్యాతినార్జించిన నేత అస్తమించాడు. సోవియట్ రష్యా కూటమిలో కొత్త తరం ప్రారంభం అయింది. కూటమి విచ్ఛిన్నం కాకుండా సంయుక్త దేశంగానే కొనసాగేందుకు చేసినకృషి, ప్రపంచదేశాలతోపాటు అటు అమెరికాతో కూడా సామరస్యవాతావరణంలో చర్చలు జరిపిన నేతగా సోవియట్ యూనియన్ చిట్టచివరి అధ్యక్షుడు మిఖాయిల్ గోర్బచేవ్ చరిత్రలో నిలిచిపోయారు. ప్రపంచంలోనే అతిపెద్ద కమ్యూనిస్టు దేశం గోర్బచేవ్ రాజీనామాతో విచ్ఛిన్నం అయింది. 15 స్వతంత్ర రిపబ్లిక్ దేశాలుగా ఆవిర్భవించాయి. ఆర్మేనియా, అజర్‌బైజాన్, బెలారస్, ఎస్టోనియా, జార్జియా, కజకిస్తాన్, కిర్గిస్థాన్, లాత్వియా, లిథువేనియా, మాల్డోవా, రష్యా, తజికిస్థాన్, తుర్క్‌మెనిస్థాన్, ఉక్రెయిన్, ఉజ్బెకిస్థాన్‌లు స్వయంప్రతిపత్తి ఉన్న దేశాలుగా ప్రకటించుకున్నాయి. అప్పటినుంచి అదే స్థాయిలో కొనసాగుతూ ప్రపంచ దేశాలతో సంబంధాలు నెరపుతున్నాయి. ఉప్పునిప్పుగా కొనసాగిన అమెరికా మాత్రం ప్రపంచంలోనే సూపర్‌పవర్‌గా ఎదిగింది. 1991 డిసెంబరు 25తో సంయుక్త సోవియట్ కూటమి విచ్ఛిన్నానికి బీజం పడింది. అదేరోజు గోర్బచేవ్ రాజీనామా కూడా చేయడం అందరికీ తెలిసిందే.అంతకుముందు అదే ఏడాది ఆగస్టులో తిరుగుబాటు ప్రయత్నం జరిగినా అది విఫలం అయింది. ప్రపంచంలో ఒకవైఫల్య రాజ్యంగా సోవియట్‌కు పేరు పడింది. వాస్తవానికి విచ్ఛిన్నానికి ముందు గోర్బచేవ్ సభ్యదేశాలతో సంప్రదింపులు కూడా జరిపారు. మరో కూటమి ఏర్పాటుకు ప్రతిపాదన వచ్చినా ఆచరణలోకి కొన్ని సభ్యదేశాలు సుముఖత వ్యక్తం చేయలేదు. రాడికల్ కమ్యూనిస్టులు,ఆర్మీ, ఇంటిలెజెన్స్ ఏజెన్సీ కెజిబి కూడా ఈ ప్రతిపాదనను అంగీకరించలేదు. క్రిమియాలోని గోర్బచేవ్‌ను తనఇంట్లోనే గృహనిర్బంధంచేసారు. అయితే ముందస్తు వ్యూహంతో ఈ తిరుగుబాటు జరగకపోవడంతో అప్పటి గోర్బచేవ్ సన్నిహితుడుగా ఉన్న బోరిస్ ఎల్ట్సిన్ భారీఎత్తున నిరసనలు జరగడంతో తిరుగుబాటు కూడా విఫలం అయింది. అయితే గోర్బచేవ్‌ప్రభావం మాత్రం మసకబారింది. 1991 ఆగస్టు 20న కొత్తయూనియన్ ఒప్పందంపై సంతకం చేయాలని గోర్బచేవ్ ఆశించినా ఆచరణలోకి రాలేదు. కొత్తయూనియన్ ఏర్పాటుకాకుండా తిరుగుబాటు నేతలు అడ్డుకున్నా సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం కాకుండా మాత్రం నిలువరించలేకపోయారనేది నగ్న సత్యం. సార్వభౌమాధిపత్యంతో యుఎస్ఎస్ఆర్ కూటమి దేశాలతో కొత్త సమాఖ్యను సృష్టించుకోవడం ద్వారా సోవియట్ కూటమిని రక్షించుకోవచ్చన్న గోర్బచేవ్ ఆశలు అడుగంటిపోయాయి.



మిఖాయిల్ గోర్బచేవ్

సుమారు నాలుగు దశాబ్దాల క్రితం గోర్బచెవ్ తర్వాత సోవియట్ యూనియన్‌గా అవతరించిన దేశానికి బోరిస్ ఎల్ట్సిన్ అధ్యక్షుడిగా వచ్చినసంగతి తెలిసిందే. మొత్తం 15 రాజ్యాంగ దేశాల నుంచి ముగ్గురు నేతలతో సమావేశం జరిపినా బెలావెజా ఒప్పందం పేరిట ఒక ప్రకటన కూడా విడుదల చేసారు. సోవియట్ యూనియన్‌ను రద్దుచేసి ఆ స్థానంలో కామన్వెల్త్‌ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్‌ను ఏర్పాటు చేసేందుకు ఈ ఒప్పందం. వాటిలో సోవియట్ యూనియన్ దేశాలను చేర్చాలని నిర్ణయించారు. గోర్బచేవ్ అంగీకరించలేదు. ఏదో ఒక రూపంలో సోవియట్ యూనియన్‌ను కొనసాగించాలని చివరివరకూ తపనపడిన వ్యక్తి మిఖాయిల్ అనే చెప్పాలి. కామన్వెల్త్‌లో చేరేందుకు ఎనిమిది దేశాలు 1991 డిసెంబరు 21న సంతకం చేయడంతో పాటు కామన్వెల్త్‌లో చేరాయి. దీనితో సోవియట్ యూనియన్ మనుగడకు అన్ని దారులు మూసుకుపోయాయి. తదనంతరం క్రెమ్లిన్ మొత్తం బోరిస్ ఆధీనంలోకి వచ్చాయి. అధ్యక్షభవనం ఎల్ట్సిన్ ఆధీనంలోకి వెళ్లిపోయింది. చిట్టచివరి క్షణాల్లో గోర్బచేవ్ ఎంతో ఉద్వేగంగా కనిపించి కన్నీటి పర్యంతం అయ్యారని కూడా ఆనాటి కొందరు రాజ్యాంగ నిపుణులు తమతమ స్వీయచరిత్రల్లో ఉటంకించారు. అప్పటికే గోర్బచేవ్ ప్రసంగంపై కత్తిరింపులు వచ్చాయి. కేవలం ఒక టివిప్రోగ్రాంగా మాత్రమే ప్రసారం చేసారు. గోర్బచేవ్ ప్రసంగంలో అధ్యక్షుడు బోరిస్ పేరు ప్రస్తావించకపోవడంతో ఎర్రజెండాలను తొలగించి రష్యాజెండాలను ఆవిష్కరించాలని ఆదేశాలు జారీచేసారు. ప్రపంచదేశాలతో సత్సంబంధాలను కొనసాగించడంతోపాటు, అణ్వాయుధ వ్యాప్తిని నియంత్రించేందుకు గోర్బచేవ్‌చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుంది. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం కాకుండా మరో సమాఖ్యగా అవతరించేందుకు గోర్బచేవ్ చేసిన అవిరళ కృషి అప్పటి ఆర్మీ, కెజిబి, ఇతర పాలకపక్ష నేతలకు సైతం రుచించకపోవడంతో గోర్బచేవ్‌తోనే సంయుక్త సోషలిస్టు రష్యా కూటమి పతనం అయిందని చెప్పాలి. చివరిక్షణాలవరకూ కూడా ప్రపంచదేశాల్లో రష్యా ప్రాభవం కొనసాగాలని, అమెరికాకు ఎక్కడికక్కడ చెక్‌పెడుతూ వచ్చింది అప్పటి రష్యాకూటమి పాలకవర్గం. అలాంటి మహానేతకు చివరి క్షణాల్లో అధికార లాంఛనాలతో కూడా అంత్యక్రియలు జరగలేదు. ప్రస్తుత అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు గోర్బచేవ్‌కు ఉన్న అభిప్రాయబేధాలే ఇందుకు కారణమని ఇప్పటికీ ఆదేశంలో చెప్పుకుంటుంటారు. రాజీనామా చేసిన తర్వాత కూడా పుతిన్ గోర్బచేవ్‌లు ఇద్దరూ పరస్పరం చర్చించుకున్న సందర్భాలు అతితక్కువేనని చెప్పాలి. ఏది ఎలా ఉన్నా సోవియట్ యూనియన్ ప్రపంచదేశాల్లో తిరుగులేని శక్తిగా కొనసాగేందుకు అవిరళ కృషిచేసిన గోర్బచేవ్ అస్తమయంతోనే సోవియట్ ప్రాభవంకూడా మసకబారుతున్నదనడంలో ఎలాంటి సందేహంలేదు. ●

# నూతన నియామకాలతోనే జ్ఞానయజ్ఞం పూర్తి!

**అలేఖ్య**

దేశంలోనే నూతన జాతీయ విద్యావిధానాన్ని అమలు చేయడంలో రాష్ట్రం ముందు వరుసలో ఉండటంతో ఏ సందేహం లేదు. జాతీయ విద్యావిధానం 2020లో గుర్తించిన నిజమైన సమస్యలలో ఒక బోధన. పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఎక్కువగా కేవలం ఉపన్యాసాలు ఇవ్వటంతోనే బోధనను సరిపెడుతున్నారు. భారతదేశం అంతటా విద్యావ్యవస్థలో బోధన ఆధిపత్యరూపం బోధకుని నేతృత్వంలో జరిగే ఉపదేశాత్మకమైనది. ఉపన్యాసాలనే బోధనా పద్ధతిగా ఎక్కువగా ఉపయోగించడం జరుగుతోంది. విద్యార్థి విని నోట్స్ రాసుకోవాలని భావిస్తున్నారు. ఈ విధానంలో ఉపాధ్యాయుడు చురుకైన పాత్రను పోషిస్తాడు కాని విద్యార్థి నిష్క్రియాత్మక పాత్రను పోషిస్తాడు. అందుకనే ఉపాధ్యాయులు ఉపన్యాసాలు ఇవ్వడం కంటే ఎక్కువ అనుభవపూర్వక అభ్యాస పద్ధతులను ఉపయోగించడం ద్వారా మెరుగైన ఫలితాలను సాధించవచ్చు అని నూతన విద్యావిధానం పేర్కొంటోంది. అభ్యాసం అంతర్గతీకరణను మెరుగుపరచడానికి దానిని మరింత ఆనందాయకంగా మార్చడానికి కేవలం ఉపన్యాసాలే కాకుండా తప్పనిసరిగా లఘుచిత్రాలు రోల్‌ప్లేలు, ప్రదర్శనలు అనుకరణ వంటి పద్ధతులను ఉపయోగించడం ద్వారా మరిన్ని మెరుగైన ఫలితాలను పొందవచ్చు. అంటే ఉపాధ్యాయులకు మళ్లీ శిక్షణ ఇవ్వడంతోపాటు బి.ఎడి సిలబస్‌ను కూడా మార్చాల్సిన అవసరం ఉందని పేర్కొంటుంది. విద్య విద్యార్థి వ్యక్తిత్వాన్ని, సామర్థ్యాన్ని పెంపొందించాలి. విద్యార్థులకు విలువలను అందించాలి. వారికి కరుణ, శ్రద్ధ, ప్రేమ పెంపొందించే విధంగా చూడాలి. గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ విశ్వభారతి విశ్వవిద్యాలయంగా మారిన శాంతినికేతన్‌లో అలాంటి ప్రయోగాన్ని చేశారు.ఇటువంటి ప్రయత్నాలు నేటి కార్పొరేట్ కళాశాలలో ఎక్కడా మనకు కానరావు. విద్య అనేది నిజమైన వ్యక్తిత్వాన్ని పెంపొందించడమే కాకుండా, అభ్యాసకులు నైతికంగా, హేతుబద్ధంగా, కరుణతో, శ్రద్ధగా ఉండేలా చేయాలి. ఆ సమయంలో లాభదాయకమైన, సంతృప్తికరమైన ఉపాధి కోసం వారిని సిద్ధం చేయాలి. జాతీయ విద్యావిధానం 2020 ముఖ్య అంశం విద్యావిధానం తక్కు సిలబస్ ఉండేటట్లు చూసి, విమర్శనాత్మకంగా ఎలా ఆలోచించాలి, సమస్యలను ఎలా పరిష్కరించాలి, సృజనాత్మకంగా, బహువిధంగా ఎలా ఉండాలి, మారుతున్న సమాజానికి తగ్గట్టు కొత్త విషయాలను ఎలా ఆవిష్కరించాలి, స్వీకరించాలి గ్రహించాలి అనే దాని గురించి మరింత దృష్టి పెట్టాలి. బోధనా విధానం విద్యను మరింత అనుభవపూర్వకంగా, సంపూర్ణంగా, సమగ్రంగా, విచారణ, ఆధారితంగా, ఆవిష్కరణ- ఆధారితంగా, అభ్యాసనకు కేంద్రీకృతంగా, చర్చ-ఆధారితంగా, అనువైనది, ఆనందించేలా చేయడానికి అభివృద్ధి చేయాలి. ఇది ఉపాధ్యాయులను శక్తివంతం చేయడానికి, వారి పనిని వీలైనంత సమర్థవంతంగా చేయడానికి వారికి సహాయం చేయడానికి ఉపయోగపడుతుంది. ఉపాధ్యాయుడు తప్పనిసరిగా విద్యావ్యవస్థలో ప్రాథమికసంస్కరణలకేంద్రంగా ఉండాలని నూతన జాతీయ విద్యావిధానం గుర్తుచేస్తోంది. ప్రాథమిక విద్యాస్థాయి నుండి ఉన్నత విద్యకు నిచ్చెనమెట్లుఎక్కేవరకు, నాణ్యత, సమానత్వం, సమగ్రత వంటి విలువలను విద్యార్థులకు తప్పనిసరిగా పరిచయం చేయాలి. సంస్కరణలను చేపట్టడం ద్వారా ప్రస్తుత అభ్యాసన విధానాల మధ్య అంతరాన్ని తగ్గించడం ద్వారా సాధించవచ్చు. కొత్త విద్యావిధానం విద్యార్థులందరికీ వారి నివాస స్థలం, ఆర్థిక, లేదా సామాజిక స్థితితో సంబంధం లేకుండా నాణ్యమైన విద్యావ్యవస్థను అందించాలని చెబుతోంది. చారిత్రాత్మకంగా అట్టడుగున ఉన్న, వెనుకబడిన, తక్కువ ప్రాతినిధ్యం ఉన్న సమూహాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొంటుంది. అందుకనే మన రాష్ట్ర ప్రభుత్వం విద్యావిధానంలో అనేక విప్లవాత్మకమైన మార్పులను అతి స్వల్పకాలంలో తీసుకురావడం జరిగింది. నాడు నేడుతో పాఠశాలలో మౌలిక వసతులను అభివృద్ధి చేయడం దగ్గర నుండి ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధనను ప్రవేశపెట్టడం, సిబిఎస్ఈ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టడం, తెలుగు ఇంగ్లీషు రెండు భాషలలో పాఠ్యాంశాలు ఉండే విధంగా పుస్తకాలను ముద్రించి ఇవ్వడం వంటివి అభ్యాసనలో తీసుకొచ్చిన కొన్ని మార్పులు.అంతేకాకుండా పాఠశాలలు, కళాశాలల్లో రోజుకు 40 నిమిషాలపాటు వివిధ సబ్జెక్టులను బోధిస్తున్నారు. ఒక తరగతిలోని పిల్లవాడు మొదటి పీరియడ్‌లో 40 నిమిషాల పాటు ఇంగ్లీషు, ఆ తర్వాత గణితం, సోషల్ స్టడీస్ హిందీ మొదలైనవాటిని అభ్యసించవచ్చు. ఒకరోజులో 40 నిమిషాల వ్యవధిలో రోజుకు ఎనిమిది సబ్జెక్టులను బోధించిన తర్వాత పిల్లవాడు ఎంతవరకు అభ్యసించగలడు, అర్థం చేసుకోగలడు అనే విషయాన్ని ఒకసారి ఆలోచించాలి.కొంత మంది వెనుకబడ్డ విద్యార్థులు పాఠశాలల్లో నేర్చుకోకపోవడంవల్ల ప్రైవేట్ కోచింగ్ తరగతులకు హాజరవుతున్నారు. సాధారణ పాఠశాలలో బోధన,కోచింగ్ తరగతిలో బోధన మధ్య వ్యత్యాసం చాలా ముఖ్యమైనది.కోచింగ్ క్లాస్‌లో, 2-3 గంటలపాటు ఒకేసారి ఒక సబ్జెక్టు మాత్రమే బోధింపబడుతుంది. కోచింగ్ సెంటర్ వారు విద్యార్థులకు అనేక సార్లు బోధించడమే కాకుండా ఇంటికి తీసుకెళ్లి వినడానికి, నేర్చుకోవడానికి వారికి వీడియోలు, పెన్‌డ్రైవ్‌లను కూడా అందిస్తున్నారు. ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు వాటి ద్వారా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు. ఈ కోచింగ్ పరిశ్రమ వార్షిక ఆదాయాన్ని రూ. 24వేల కోట్లకు పెరిగినట్లు ప్రభుత్వం నియమించిన కమిటీ2015లో అంచనా వేసింది. ఇటువంటి కోచింగ్ తరగతులు కేవలం ధనవంతులైన పిల్లలకు మాత్రమే అందుబాటులో ఉండటంవల్ల గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఒక పేద పిల్లవాడు, నేటి వ్యవస్థలో నాణ్యమైన విద్య లేదా ప్రైవేట్ ట్యూషన్ అందుబాటులో లేక పోతేవాళ్లు విజయం సాధించలేరు. పేద అట్టడుగు నేపథ్యం గల పిల్లలు కోచింగ్ క్లాసులలో చేరేందుకు చాలా అరుదుగా ముందుకు వస్తారు. అలాంటి పిల్లలు ఈ సమస్యలను అధిగమించినప్పటికీ, వారు సహేతుకమైన ఉత్పాదక విద్యను పొందుతారా అనేది చెప్పలేం. ఇటువంటి విద్యావిధానాన్ని అసమానతల విద్యావిధానం కిందకే వస్తుంది. అందుకనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కార్పొరేట్ పాఠశాలలో పేద పిల్లలకు 25 శాతం తప్పనిసరిగా సీట్లు కేటాయించడమే కాకుండా ప్రతి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థికి దేశంలోనే ప్రముఖ ఈ అభ్యాసన సంస్థ ఆడియో, వీడియో పాఠాలను ఉచితంగా అందించడానికి ఇప్పటికే ప్రణాళికలు రూపొందించింది. టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్స్‌కు చెందిన ప్రొఫెసర్ జూడ్ హెన్రిక్స్ మునిసిపల్ స్కూల్ పిల్లలు, ముంబైలోని ఉన్నత పాఠశాలలకు వెళ్లే సంపన్న కుటుంబాల పిల్లలపై తులనాత్మక అధ్యయనం చేశారు. మునిసిపల్ పాఠశాలల్లోని పేద విద్యార్థులు సమానమైన లేదాఅంతకంటే ఎక్కువ ఐక్యూ కలిగి ఉన్నారని, నిజాయితీగా, నిబద్ధతతో ఉన్నారని అతని పరిశోధన నిరూపించింది.ధనిక కుటుంబానికి చెందిన ఇతర పిల్లలలాగా చదువు కుంటే మరింత మెరుగైన ప్రతిభాపాటవాలు ప్రదర్శించగలరు అని నివేదిక స్పష్టంచేసింది. అయితే 70శాతం మంది పేదపిల్లలు 10వ తరగతి తర్వాత డ్రాప్ అవుట్ అవుతున్నారని ఆయన గుర్తించారు. అందుకనే రాష్ట్ర ప్రభుత్వం మునిసిపల్ పాఠశాలను కూడా ప్రభుత్వపాఠశాల విభాగం కిందకు తీసుకొచ్చి అందరి పేద పిల్లల కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన కోసం అమ్మఒడి ద్వారా ఆర్థిక సాయం చేయడమే కాక మధ్యాహ్నభోజన పథకంలో పౌష్టికమైన ఆహారాన్నిఅందిస్తూ పేద విద్యార్థులకు ఆకలి అనేది తెలియకుండా చేయడం వల్ల వారి సంతోషంగా చదువుకోగలుగుతున్నారు. ఇప్పటికే అనేక విప్లవాత్మకమైన మార్పులతో పాఠశాల విద్యావిధానాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం ప్రకారం పాఠశాలలను కూడా హేతుబద్ధీకరించి,మూడవ తరగతి నుండే ప్రతిపాఠశాలలో సబ్జెక్టు టీచర్లు ఉండేటట్లు ఏర్పాటుచేస్తోంది. ప్రతి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ద్వారా నర్సరీ ఎల్‌కెజి, యూకెజి తరగతులను నిర్వహించే ఏర్పాట్లు ఇప్పటికే ఊపందుకున్నాయి. ఇక పాఠశాలస్థాయిలో మిగిలి ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను ప్రభుత్వం గనుక అతిత్వరలోనే నూతన నియామకాల ద్వారా భర్తీచేయగలిగితే రాష్ట్రప్రభుత్వం తలపెట్టిన ఈమహాజ్ఞానయజ్ఞం పూర్తవటమే కాకుండా ఎక్కువ మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వం కూడా అవుతుంది. ●



**ఇప్పటికే అనేక విప్లవాత్మకమైన మార్పులతో పాఠశాల విద్యావిధానాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం ప్రకారం పాఠశాలలను కూడా హేతుబద్ధీకరించి, మూడవ తరగతి నుండే ప్రతిపాఠశాలలో సబ్జెక్టు టీచర్లు ఉండేటట్లు ఏర్పాటు చేస్తోంది. ప్రతి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ద్వారా నర్సరీ ఎల్‌కెజి, యూకెజి తరగతులను నిర్వహించే ఏర్పాట్లు ఇప్పటికే ఊపందుకున్నాయి. ఇక పాఠశాలస్థాయిలో మిగిలి ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను ప్రభుత్వం గనుక అతిత్వరలోనే నూతన నియామకాల ద్వారా భర్తీచేయగలిగితే రాష్ట్రప్రభుత్వం తలపెట్టిన ఈమహాజ్ఞానయజ్ఞం పూర్తవటమే కాకుండా ఎక్కువ మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వం కూడా అవుతుంది.**

# ఒక్కరోజులో కరోనా కేసులు 7,211, మృతులు 25

## దేశంలో మొత్తం బాధితులు 4,44,47,148

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 7,211 కేసులు నమోదయ్యాయి. 25మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,47,148కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,38,65,016 మంది కోలుకోగా54,167మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,27,965కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.69 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాలరేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,02,377కి చేరగా,79,44,923మంది వరకు కోలుకున్నారు.1,48,257మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,58,702కి చేరింది. అందులో 66,78,212మంది కోలుకున్నారు. 70,845మంది మరణించారు.కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,53,205కి చేరింది.అందులో 40,07,910 మంది కోలుకున్నారు. 40,244 మంది మరణించారు.తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య 35,69,624కి చేరింది. అందులో 35,26,532 మంది కోలుకున్నారు. 38,036 మంది మరణించారు.

## నల్సా ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా జస్టిస్ చంద్రచూడ్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ జాతీయ న్యాయసేవల ప్రాధికార సంస్థ (నల్సా)కు ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్‌గా యుయులలిత్ నియామకం జరిగిన తర్వాత ఆ పోస్టు ఖాళీగా ఉంది. దీనితో తర్వాత సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న చంద్రచూడ్‌ను నల్సా ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఉత్తర్వులు జారీచేసారు. నల్సాను 1987లో ఒక ప్రత్యేక న్యాయసేవల చట్టంద్వారా ఏర్పాటు చేసారు. దేశంలోని బలహీనవర్గాలకు సత్వర న్యాయం అందించేందుకుగాను ఈ సంస్థను ఏర్పాటు చేసారు. చీఫ్‌జస్టిస్ ఈ సంస్థ పాట్రన్ ఇన్ ఛీఫ్‌గా వ్యవహరిస్తారు. ఆ తర్వాత సీనియర్ అయిన న్యాయమూర్తి ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా ఉంటారు. అలాగే లలిత్ సేవలు కేవలం 73 రోజులపాటుమాత్రమే ఉండటంతో తదుపరి న్యాయమూర్తిగా జస్టిస్ చంద్రచూడ్ నియమితులయ్యే అవకాశం ఉంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతికి ముందు జస్టిస్ చంద్రచూడ్ అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేసారు. అంతకుముందు బాంబే హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసారు.



## ఎయిమ్స్ పేరు మార్పిడిపై ఫ్యాకల్టీ అభ్యంతరం

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 3:** దేశవ్యాప్తంగా 20కిపైగా ఉన్న అఖిలభారత వైద్యవిజ్ఞాన సంస్థలు (ఎయిమ్స్)పేర్లు మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ప్రాంతాలవారీగా ఉన్న ప్రముఖులు, స్వాతంత్ర్య సమరయోధుల పేర్లను ఈ చరిత్రాత్మక సంస్థలకు పెట్టాలని తద్వారా ఆయాప్రాంతాలకు భౌగోళిక గుర్తింపు కూడా పెరుగుతుందని కేంద్రం భావిస్తోంది. కేంద్ర ఆరోగ్యశాఖ ఇందుకు సంబంధించి ఎలాంటి అధికారిక ధృవీకరణ ఇవ్వకపోయినా ఆయా సంస్థల్లోని ఫాకల్టీ విభాగాలనిపుణులు మాత్రం తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేస్తున్నారు. ఎయిమ్స్ ద్వారానే ఈ సంస్థలకు అంతర్జాతీయంగా గుర్తింపు వచ్చిందని, ఈ పేర్లు లేకుంటే వాటి గుర్తింపు లేకుండాపోతుందని వారు చెపుతున్నారు. ఎయిమ్స్ ఫాకల్టీ అసోసియేషన్ ఇందుకు సంబంధించి సంఘ సభ్యులనుంచి అభిప్రాయాలను సేకరిస్తోంది. ఫ్యాకల్టీసభ్యులకు లేఖలురాసిన ఎఫ్‌ఎయిమ్స్ ఢిల్లీ శాఖ గుర్తింపు నష్టపోతే సంస్థకు గుర్తింపుకూడా కోల్పోతామని, దేశంలోను, అంతర్జాతీయంగా కూడా ఎయిమ్స్‌కు గుర్తింపు హరించి పోతుందని అన్నారు. ఫెయిమ్స్ అధ్యక్షుడు డా.అచల్‌కుమార్ శ్రీవాస్తవ తన లేఖలో పేరుతోనే సంస్థకు గుర్తింపు వస్తుందని, శతాబ్దాలుగా కొన్ని సంస్థలు ఎలా చెలామణీ అయ్యాయని వారు చెప్పారు. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జి, హార్వర్డ్ యూనివర్సిటీలు తమ పేరుతోనే అంతర్జాతీయ గుర్తింపునకు వచ్చాయన్నారు. అదేవిధంగా కోల్‌కత్తా, బాంబే, మద్రాస్ యూనివర్సిటీలు కూడా అదేపేరుతో కొనసాగుతున్నాయని, ఆప్రాంతాల్లోనే ఈ వర్సిటీలున్నాయని ఆయన గుర్తుచేసారు. ఇపుడు ఎయిమ్స్‌కు పేరు మార్పువల్ల ఆసంస్థలకు ఎంతోనష్టం వాటిల్లుతుందని అన్నారు. 1956లో ఎయిమ్స్‌ను వైద్యవిద్యలో ప్రతిష్టాత్మక సంస్థలుగా ఏర్పాటుచేసారన్నారు. పరిశోధన, వైద్యవిద్య, రోగుల సంరక్షణకోసం ఏర్పాటుచేసిన ఎయిమ్స్ పేరు మార్పిడి ఆలోచన ఈ తరుణంలో సంస్థ గుర్తింపునకు భంగం కలిగిస్తుందని ఫెయిమ్స్ అధ్యక్షుడు పేర్కొన్నారు. ఇప్పటికే దేశంలో ఎన్నో ఎయిమ్స్ పనిచేస్తున్నాయని, ఇపుడు ప్రధాన మంత్రి స్వాస్త్య సురక్ష యోజన కింద మరికొన్ని స్థాపన జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. వాటి ఆరోగ్యపరమైన, వైద్యపరమైన పేర్లతోనే ఇవి గుర్తింపునకు వస్తాయని, వాటి ప్రాంతాలకు సైతం గుర్తింపు తెస్తాయన్నారు.

## విభజన చట్టంలోని హామీలు ఏమయ్యాయి?

### హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ఎవరిది?

### కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** తెలంగాణలో గడిచిన రెండు రోజులుగా కేంద్ర మంత్రిగా మీరు ప్రవర్తిస్తున్న తీరు, దానికి ప్రతిగా రాష్ట్ర ప్రభుత్వంలోని కొందరు మంత్రులు ప్రతిస్పందిస్తున్న విధానం అభ్యంతరకరంగా ఉందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు బహిరంగ లేఖ రాసారు. గడిచిన ఎనిమిది సంవత్సరాలుగా తెలంగాణ ఇరు ప్రభుత్వాలు కలిసి తీవ్ర అన్యాయంచేశారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, విభజన చట్టంలోని హామీల అమలుపై ఏ రోజు దృష్టిపెట్టలేదన్నారు. కానీ రేషన్ దుకాణాల్లో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి ఫోటోల పంచాయతీ మాత్రం పతాక స్థాయికి తీసుకుని వెళ్లడం మీస్థాయికి తగ్గట్లుగా లేదన్నారు. విభజన చట్టం హామీలు, హైదరాబాద్ వరదలు వాటి పరిహారం, గోదావరి వరదలు రైతులకు పంట నష్టం పరిహారం, తెలంగాణ రాష్ట్రంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు, ఎంఎంటిఎస్ విస్తరణ, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల నియంత్రణ, నిత్యావసర ధరల నియంత్రణ లాంటి అంశాలపై దృష్టి పెట్టి, ప్రజలకు మేలు, ఉపశనం కలుగుతుందన్నారు. కానీ వాటిని గాలికి వదిలేసి ఇప్పుడు మునుగోడు ఎన్నికల నేపథ్యంలో వీధినాటకాలు తెరలేపడాన్ని ప్రజలు గమనిస్తున్నాన్నారు. తెలంగాణ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లిప్తత నిర్లక్ష్యం, చేసిన అన్యాయంపై ఇప్పటికే పలు సార్లు లేఖలు రాసానన్నారు. మీ సహచర మంత్రుల దృష్టికి తీసుకుని వచ్చానన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా కీలక బాధ్యతల్లో ఉన్న మీ దృష్టికి సైతంతీసుకుని రావాలన్న ఉద్దేశ్యంతో ఈ లేఖ రాస్తున్నానని అన్నారు. గిరిజన విశ్వవిద్యాలయం విషయంలో కాలక్షేపం చేస్తుండగా, ఖమ్మం జిల్లా బయ్యారంతో ఉక్కు కర్మాగారాన్ని మోడి ప్రభుత్వం అటకెక్కించింది అన్నారు. విభజన చట్టం హామీ మేరకు 4000 మెగావాట్ల ఎన్‌టిపిసి విద్యుత్ ప్లాంట్ విషయంలో నిర్లిప్తత ఉందన్నారు. ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, వెనుకబడిన జిల్లాలకు నిధుల విషయంలో అన్ని జిల్లాలకు రూ.50కోట్లు ఇవ్వాల్సి ఉండగా, బిజెపి ప్రభుత్వం ఇచ్చింది సున్నా అన్నారు. తెలంగాణకు బిజెపి దోకా చేస్తుందన్నారు. విభజన చట్టంతో సంబంధం లేకుండా 2013లో యుపిఏ ప్రభుత్వం ఐటిఐఆర్‌ను మంజూరు చేస్తే, అధికారంలోకి వచ్చిన తరువాత రద్దుచేశారన్నారు. పాలమూరు రంగారెడ్డి దక్షిణ తెలంగాణకు ఎంతో కీలకం అయిన ఆ ప్రాజెక్టును రద్దు చేశారన్నారు. నిజామబాద్ పసుపు బోర్డు మాట ఇచ్చి తప్పారని, ఎరువులపై భారం వేసి రూ.30వేల కోట్లు వసూళ్ల లక్ష్యంగా పెట్టుకున్న మాట వాస్తవం కాదా అన్నారు. ఉపాధి హామీపథకం 2022-23లో రూ.25వేల కోట్ల వాత పెట్టారన్నారు. 2018 నుంచి ఇప్పటి వరకు జాతీయ విపత్తు సహాయం కింద ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ఒక్కపైసా ఇవ్వలేదన్నారు. ఈ విషయం కేంద్ర మంత్రి లోకసభలో ప్రకటించారన్నారు. హైదరాబాద్ డ్రగ్స్ అడ్డాగా మారిందన్నారు. కేంద్రం జోక్యం చేసుకోవాలని, కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని స్వయంగా కోర్టును ఆశ్రయించనన్నారు. డ్రగ్స్ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకోకపోవడానికి కారణంఏమిటన్నారు. కెసిఆర్‌తో మీకు ఉన్న చీకటి బంధంపై తెలంగాణ సమాజానికి బలమైన అనుమానాలు ఉన్నాయన్నారు. ఆ అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. మునుగోడులో మరోసారి ఇద్దరు కలిసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడానికి బయలు దేరారన్నారు.

# భవిష్యత్తు అవసరాలకనుగుణంగా దేశ విద్యావ్యవస్థ మారాలి

## ఐఐటి వజ్రోత్సవాల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యాసంస్థలు రూపొందాలని, భవిష్యత్తుకు అనుగుణంగా దేశం తనను తాను రక్షించుకుంటూ ముందుకుపోగలిగితే మంచి భౌగోళిక ప్రయోజనాలు అందుతాయని ఆమె పేర్కొన్నారు. శనివారం ఢిల్లీలోని ఐఐటి వజ్రోత్సవాల్లో పాల్గొని ఆమె ప్రసంగించారు. భారత్‌లో ప్రతిభకు కొదవలేదని అయితే ప్రతిభను వెలికితీసి వినియోగించుకోవడంలోనే అసలైనశక్తి ఇమిడి ఉందన్నారు. దేశంలోని విద్యాసంస్థలు, ప్రభుత్వసంస్థలు భవిష్యత్తుకు అనుగుణంగా రూపొందాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం కొత్త బోధనా విధానం, అభ్యాసక గణాంకాలు, భవిష్యత్తు ఆధారిత శాస్త్రీయ బోధన అవసరం అవుతుందని ఆమె అన్నారు. ప్రఖ్యాతిగాంచిన భారత ఐఐటిలు ఈ అవసరాలను తీర్చగలవని ఆమె ఆకాంక్షించారు. దేశంలోని యువత రాన్ని ఈదిశగా తీర్చిదిద్ది అవసరమైన విజ్ఞాన గనులుగా మార్చాలని, భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనే ధీటైన శక్తిమంతులుగా వారిని తయారుచేయాలని ఆమె సూచించారు. భారత్ ప్రతిష్టను ఇనుమడింపచేసే విధంగా ఐఐటిలున్నాయని ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. విద్యారంగం, సాంకేతికరంగపరంగా ఐఐటిలు ఇప్పటికే ప్రపంచదేశాలకు తమ సామర్థ్యం వెల్లడించాయని, తద్వారా భారత్ శక్తిసంపత్తులను కూడా తెలియజెప్పాయన్నారు. ఐఐటిల చరిత్ర స్వాతంత్ర్య భారతావని చరిత్ర వంటిదన్నారు. అంతర్జాతీయ యవనికపై భారత్ నిలిచేందుకువీలుగా ఐఐటిలు అవిరళ కృషిచేసాయన్నారు. ఐఐటిల అధ్యాపకబృందం, పూర్వ విద్యార్థులు ప్రపంచానికి తమ మేధోసంపత్తిని చాటిచెప్పారన్నారు. 2047 నాటికి దేశం శతసంవత్సర వేడుకలు జరుపుకుంటుందని, స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లుపూర్తవుతుందని, అప్పటికి ఇప్పటికీ మనచుట్టూ ఉన్న ప్రపంచం పూర్తిగా మారిపోయిందన్నారు. నాలుగోపారిశ్రామిక విప్లవమే ఇందుకు నాందిపలికిందన్నారు. 25 ఏళ్లక్రితం మనకు ఈస్థాయి లేదని, ప్రస్తుతం ప్రపంచాన్ని కృత్రిమ మేధ, యాంత్రీకరణ విధానాలు ఎంతో కీలకం అయ్యాయని పరివర్తనానికి కీలకంగా మారాయన్నారు. జనాభా పెరుగుతున్నకొద్దీ మనకు భవిష్యత్తు వ్యూహాలు కూడా అవసరమని, ముందు చూపుతోనే భవిష్యత్తు అవసరాలకు ఇప్పటినుంచే పునాదులు వేసుకోవాలని సూచించారు. ప్రపంచానికి వాతావరణ మార్పులు తీవ్రస్థాయిలో కొత్త సవాల్‌గా మారుతోందని రాష్ట్రపతి అన్నారు. అత్యధిక జనాభా ఉన్న దేశంగాను అభివృద్ధిచెందుతున్న దేశంగా మన ఇంధన అవసరాలు ఆర్థిక వృద్ధికి ఎంతో అవసరమవుతాయని అన్నారు. ఇందుకోసం ప్రస్తుతం మనం వాడుతున్న శిలాజ ఇంధనాలనుంచి పునరుత్పత్తి ఇంధన విభాగంవైపు మారాల్సి ఉందని, రానున్న కాలంలో ప్రపంచం పర్యావరణ మార్పులపరంగా సాంకేతిక పరిష్కారాలకోసం ఎదురుచూస్తోందన్నారు. భారత్‌లోని మన యువ ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు మానవాళికి ఈ దిశగా ఎంతో మేలు చేస్తారని ద్రౌపతి ముర్ము తన ఆకాంక్షను వ్యక్తం చేసారు.

# దేశ వాణిజ్య ఎగుమతులు 750 బిలియన్ డాలర్లు

## కేంద్ర వాణిజ్యశాఖ అంచనా



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ దేశ వాణిజ్య ఎగుమతులు ఈ ఏడాదిలో 750 బిలియన్ డాలర్లను అధిగమించగలవని వాణిజ్యశాఖప్రకటించింది. వాణిజ్యశాఖ కార్యదర్శి బివిఆర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆగస్టు నెలలో వాణిజ్య ఎగుమతులు 33 బిలియన్ డాలర్లుగా ఉన్నాయని, గతేడాది ఇదేనెలలో కూడా అదేస్థాయిలో ఉన్నట్లు ఆయన తెలిపారు. సేవలరంగ ఎగుమతులు 95 బిలియన్ డాలర్లుగా ఉన్నాయని, మొదటి నాలుగునెలల కాలంలో గరిష్టానికి చేరినట్లు తెలిపారు. అదే గత ఏడాది ఇదే కాలంలో 26 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు తెలిపారు. భారత వాణిజ్య ఎగుమతులు అంతర్జాతీయంగా ఎన్ని అడ్డంకులు, సమస్యలు సవాళ్లు ఎదురయినా ఈ ఏడాది 750 బిలియన్ డాలర్లను అధిగమిస్తాయన్నారు. అలాగే సేవలరంగ ఎగుమతులు కూడా 300 బిలియన్ డాలర్లకు పెరుగుతాయని, ఉత్పత్తుల ఎగుమతులు 450 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు తెలిపారు. వాణిజ్యశాఖ సొంత ఎగుమతుల అంచనా 470 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు తెలిపారు. కొన్ని రంగాల్లో ఆగస్టునెలలో ఎగుమతులు గణనీయంగా పెరిగాయన్నారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు 50 శాతం, బియ్యం 42శాతం, రసాయనాలు 14శాతం పెరిగాయన్నారు. క్రిస్మస్ ఆర్డర్లకు సంబంధించి కొంత ఆందోళన ఉందని, ఎగుమతిదారుల ఆర్డర్ బుక్స్ పూర్తిగా నిండిపోయాయయని కొన్ని ప్రాంతాలనుంచి బయ్యర్లే షిప్‌మెంట్లు అప్పుడే పంపించవద్దని కోరుతున్నారన్నారు. ద్రవ్యోల్బణం కట్టడికి ఎగుమతుల పరంగా కొన్ని ఆంక్షలు పెంచాల్సి ఒదేనని, అందువల్లనే గోధుమలపై ఆంక్షలు విధించామని ఇనుము, ఉక్కు పెల్లెట్లను కూడా ఇదే ఆంక్షల జనాబితాలో ఉంచినట్లు తెలిపారు. గత ఏడాది ముడి ఇనుముపై ఆంక్షలు పెంచామన్నారు. ఆగస్టునెలలో దిగుమతులు 61.68 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. గత ఏడాది ఆగస్టుకంటే 37శాతం పెరిగాయని చెప్పారు. గడచిన ఐదునెలలుగా చూస్తే 318బిలియన్ డాలర్లవరకూ దిగుమతులు జరిగాయన్నారు. బొగ్గు, పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతులు భారీగా ఉన్నాయి. దిగుమతుల్లో 25శాతం కేవలం వినియోగరంగ ఉత్పత్తులేనని, 75శాతం ముడిసరుకుల దిగుమతి ఉందన్నారు. మొత్తం సంవత్సరానికి వాణిజ్యలోటు 160 నుంచి 180 బిలియన్ డాలర్లుగా ఉంటుందని అంచనావేసారు. జమలపరంగా 90 బిలియన్ డాలర్లు ఉంటే కరెంటుఖాతాలోటు జిడిపిలో మూడుశాతానికి చేరుతుందని అన్నారు. భారత్ నుంచి చైనాకువెళ్లే ఎగుమతులు కూడా తగ్గాయని, 35 శాతం తగ్గి 6.8 బిలియన్ డాలరన లెగుమతులు జరిగాయని, అదే గత ఏడాది 10.6 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగినట్లు తెలిపారు. బంగారం దిగుమతులు 47శాతం తగ్గాయని, ఏడాదిక్రితం 6.7బిలియన్ డాలర్లు ఉంటే ప్రస్తుత ఆగస్టులో 3.5బిలియన్ డాలర్లుమాత్రమే ఉన్నట్లు తేలింది. 12.84 శాతం దిగుమతులు తగ్గాయి. ఎంత అధ్వాన్నంగా ఉన్నా వాణిజ్య ఎగుమతులు 450 బిలియన్ డాలర్లుగా ఉంటాయని వాణిజ్యశాఖ కార్యదర్శి వివరించారు. ఈనెలాఖరులోనే భారత్ నూతన విదేశీ వాణిజ్యవిధానాన్ని ప్రకటిస్తుందని, దీనివల్ల ఎగుమతులు కూడా పెరిగే అవకాశం ఉందన్నారు.

# ప్రపంచదేశాల్లో 61 కోట్లకు చేరుతున్న వైరస్ కేసులు

## 65 లక్షలకు పెరిగిన మరణాలు



**జెనీవా, సెప్టెంబరు 3:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు విజృంభిస్తున్నాయి. రోజురోజుకూ లక్షల్లోనే కొత్తకేసులు నమోదవుతుండటం గమనార్హం.ప్రతి పదిలక్షల జనాభాలో 78,217 మందికి వైరస్‌సోకుతుంటే వారిలో 834 మంది చనిపోతున్నారు. శనివారం నాటికి ప్రపంచ దేశాల్లో మొత్తం 60.97 కోట్లమందికి కరోనాసోకి వారిలో 65.01 లక్షలమంది చనిపోయారు. మరో 42,529 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 58.59 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.72 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.21 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.04 లక్షలమంది చనిపోయారు. మరో 9119 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.59 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.54 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.46 కోట్లమందికి కరోనాసోకి 15.25 లక్షలమంది చనిపోయారు. మరో 9288 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.83 కోట్లకుపైగా నమోదుకాగా మరో 47.93 లక్షలమంది ఇప్పటికీ కరోనాతో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.44 కోట్లమందికి వైరస్‌సోకి 14.68 లక్షలమంది చనిపోయారు. మరో 12,453 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.60 కోట్లకుపైగా నమోదుకాగా మరో 68.99 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.37 కోట్లకుపైగా కరోనా బాధితులు ఉంటే వారిలో 13.25 లక్షలమంది చనిపోయారు. మరో 10,513 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.50 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,57,412 మంది చనిపోయారు.రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,15,155 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.22కోట్లమందికి కరోనా సోకింది. 19,603 మంది చనిపోయారు. 1.19కోట్లకుపైగా రికవరీలు కాగా మరో రెండు లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో వైరస్‌తో పోరాడుతున్నారు.



# విపక్ష ఐక్యతకోసం నితీష్ ఢిల్లీ పయనం

## సోనియా, రాహుల్‌తో భేటీ

### హర్యానా మాజీ సిఎం చౌతాలను కూడా కలవనున్న బీహార్ సిఎం

**పాట్నా,సెప్టెంబరు 3:** బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ విపక్షపార్టీలను సమైక్యపరిచే లక్ష్యంతో ఈనెల 5వ తేదీ ఢిల్లీపర్యటనకు వెళుతున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలనాటికి దేశంలోని విపక్షాలన్నింటినీ ఏకతాటిపైకి తెచ్చేందుకు నితీష్ బాధ్యతలు భుజాన వేసుకున్నట్లు తెలుస్తోంది. రెండురోజుల తర్వాత నితీష్‌కుమార్ బీహార్‌కు తిరిగి వస్తారని, కాంగ్రెస్ పార్టీకి సంబంధించి సీనియర్ నాయకులతో భేటీ అవుతారని ప్రస్తుతం రాష్ట్రంలో తమకు మిత్రపక్షంగా ఉన్నందున ముందు కాంగ్రెస్ పార్టీనుంచే ప్రారంభిస్తారని జెడియునేతలు చెపుతున్నారు. గతనెలలో బిజెపినుంచి బైటకు వచ్చినప్పటినుంచి నితీష్‌కుమార్ సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో టచ్‌లోనే ఉన్నారు. జెడియు నేతను జాతీయ స్థాయిలో కీలకపాత్రపోషించాలని పార్టీనేతలు ఎప్పటినుంచో ఒత్తిడి తెస్తున్నారు. అలాగే హర్యానా మాజీ ముఖ్యమంత్రి ఓంప్రకాష్ చౌతాలను కూడా కలుసుకుంటారు. చౌతాలా ఇపుడు తన పార్టీ జాతీయ లోక్‌దళ్(ఎన్‌ల్డీ)ని పునరుద్ధరించే ప్రయత్నాల్లోఉన్నారు. ప్రస్తుతం రెండోసారి బిజెపి పాలనలో ఉన్న హర్యానాను తనవైపు తిప్పుకునేందుకు వీలుగా ఎన్‌ఎల్డీని ఆయన పటిష్టం చేస్తున్నారు.

# జమ్ములో నేడు ఆజాద్ మొదటి బహిరంగసభ

## గులాంనబీ బ్యానర్లు, పోస్టర్లతో నిండిపోయిన రహదారులు




**జమ్ము, సెప్టెంబరు 3:** కాంగ్రెస్‌పార్టీ ప్రాథమిక సభ్యత్వానికిసైతం రాజీనామాచేసిన కేంద్ర మాజీ మంత్రి, రాజ్యసభలోప్రతిపక్షనేతగా వ్యవహరించిన గులామ్‌నబీ ఆజాద్ జమ్ములో తన మొట్టమొదటి ర్యాలీని నిర్వహించనున్నారు. తన సొంతరాజకీయ పార్టీని ప్రారంభించేందుకు అనువుగా ఆయన జమ్ములో ఆదివారం లెక్కకుమించిన సమావేశాలు, బహిరంగసభల్లో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. స్థానికులకే ఉపాధి, స్థానిక భూములు స్థానికులకే అన్న నినాదంతో ఆయన రాజకీయ పార్టీని ప్రారంభిస్తున్నారు. స్వాతంత్ర్యం తర్వాతనుంచి స్వీయ పాలననుంచి గొప్ప స్వయంప్రతిపత్తివైపు వెళ్లిన జమ్ముకాశ్మీర్‌లో అనితరసాధ్యమైన మార్పులు తెచ్చేందుకు ఆజాద్ సిద్ధం అవుతున్నారు. కేంద్రపాలిత ప్రాంత రాష్ట్రంగా ఉన్న జమ్ముకాశ్మీర్‌లో 370వ అధికరణం డిమాండ్లకు సానుకూలంగా మార్చాలని నిర్ణయించినట్లు చెపుతున్నారు. 370వ అధికరణంలో ఉపాధి, భూమి రెండూ కూడా జమ్ముకాశ్మీర్‌ప్రజలకు కీలకంగాపనిచేసాయి. ప్రస్తుతం మార్పులుచేసిన చట్టాలను వెనక్కి తీసుకోవాలన్న డిమాండ్ కాకుండా భూమి, ఉపాధి పరంగా స్థానికులకే చెందాలన్న డిమాండ్‌తో కొన్ని కొత్తచట్టాలను తీసుకురావాలని ఆజాద్ భావిస్తున్నట్లు సమాచారం. కాశ్మీర్ సమస్య పరంగా పాకిస్థాన్‌ను ప్రస్తావించకుండా స్థానికులకే ప్రాధాన్యం అన్న డిమాండ్‌తో సొంతపార్టీని ఏర్పాటుచేస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే ప్రత్యేక హోదాను కూడా గులాంనబీ టచ్‌చేయబోరని తెలుస్తోంది. గులామ్‌నబీతోపాటు జమ్ముకాశ్మీర్ అప్నిపార్టీ చీఫ్ అల్తాఫ్ బుఖారీ ఇద్దరూ కూడా 370వ అధికరణంపై తమ వాణి వినిపించిన నేతలుగా నిలిచారు. జమ్ముకాశ్మీర్ ప్రత్యేక రాజ్యాంగప్రతిపత్తిని కోల్పోయిన తర్వాత 370వ అధికరణం ఉత్పన్నం కాబోదని ఆజాద్ వాదించారు. ఇపుడు ఆజాద్ భారీ పోస్టర్లతో నిలువెత్తు బ్యానర్లతో ఎక్కడా చూసినా జమ్ము రోడ్లు కనిపిస్తున్నాయి. రాష్ట్రానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకులుందరూ ఆజాద్‌తో కలిసారు. అలాగే జి:23 అసమ్మతి గ్రూపు నేతలు కూడా ఆజాద్ నిర్వహించే సమావేశానికి వస్తారన్న అంచనాలున్నాయి. ఆజాద్ కొత్త రాజకీయ ఉద్యమానికి జమ్ముకాశ్మీర్‌లో భారీ ఆదరణ లభిస్తుండటంతో కొత్తప్రాంతీయ పార్టీ దిశగా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.

# మణిపూర్ బిజెపిలో జెడియు ఎమ్మెల్యేల విలీనంపై హైకోర్టుకు వెళతాం

## మణిపూర్ కాంగ్రెస్‌తోపాటు జెడియుసైతం ప్రత్యేక వ్యాజ్యాలు

**గువాహతి, సెప్టెంబరు 3:** ఈశాన్యరాష్ట్రం మణిపూర్‌లో ఆరుగురుజెడియు ఎమ్మెల్యేల్లో ఐదుగురు ఎమ్మెల్యేలను బిజెపిలో విలీనంచేయడంపై న్యాయస్థానంలో సవాల్‌చేస్తామని మణిపూర్ కాంగ్రెస్‌పార్టీ ప్రకటించింది. ఎమ్మెల్యేలు అనుసరించిన తీరు రాజ్యాంగ వ్యతిరేకమని, వారి విధానాలు అనర్హతవేటును మరింత సులభతరం చేసాయని అన్నారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూలు ప్రకారం వారిపై అనర్హత వేటు వేసే అవకాశం ఉందని, పార్టీ ఫిరాయింపుల నిరోధకచట్టంప్రయోగించనున్నట్లు తెలిపారు. పదోషెడ్యూలులోని రెండు, నాలుగు, పేరాల్లో విలీనంపరంగా ఎలాంటి అనర్హత వేటు ఉండదని, అయితే రెండు పార్టీలమధ్య విలీనం జరిగితే అది పార్టీఫిరాయింపుల నిరోధక చట్టం కింద చర్యలు తీసుకునేందుకు దోహదంచేస్తుందన్నారు. విలీనంకచ్చితంగా రెండు పార్టీలమధ్య మూడింట రెండొంతుల మెజార్టీతో జరగాలని సూచించినట్లు కాంగ్రెస్‌ప్రతినిధి నింగోంబామ్ బూపేంద మీటీ తెలిపారు. ఇందుకు సంబంధించి హైకోర్టులో ప్రత్యేక వ్యాజ్యం దాఖలుచేసి వారిని అనర్హులుగా ప్రకటించాలనికోరతామన్నారు. పార్టీపరంగా కాకపోయినా ప్రైవేటుగా అయినా కేసులు దాఖలుచేస్తామని ప్రకటించారు. జెడియు కూడా హైకోర్టులో ప్రత్యేక వ్యాజ్యం ద్వారా వీరిని అనర్హులుగా ప్రకటించాలని కోరనున్నట్లు సమాచారం. అసెంబ్లీ స్పీకర్ ఐదుగురు జెడియు ఎమ్మెల్యేల విలీనాన్ని ఆమోదించారు. జెడియులో ఇపుడు మహ్మద్ అబ్దుల్ నసీర్ ఒక్కరే మణిపూర్‌లో ఎమ్మెల్యేగా ఉన్నారు. శనివారం బిజెపి ఐదుగురు ఎమ్మెల్యేల చేరికను స్వాగతించింది. 60స్థానాల్లో జెడియు 38 స్థానాలకు పోటీచేసింది. బిజెపికి మద్దతిస్తున్నట్లు రాష్ట్ర గవర్నర్‌కు సైతం లేఖ ఇచ్చింది.

# నిరాడంబరంగా గోర్బచేవ్ అంత్యక్రియలు

## భార్య సమాధిపక్కనే మిఖాయిల్ సమాధి



**మాస్కో, సెప్టెంబరు 3:** సోవియట్‌యూనియన్ సంస్కరణల రూపశిల్పి, అంతర్యుద్ధం ముగింపునకు నాందిపలికిన మాజీ సోవియట్ అధ్యక్షుడు మిఖాయిల్ గోర్బచేవ్ అంత్యక్రియలు అత్యంత నిరాడంబరంగా ముగిసాయి. ప్రస్తుత అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ కూడా ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు. క్రెమ్లిన్‌లో గోర్బచేవ్‌కు అధికార లాంఛనలతో అంత్యక్రియల నిర్వహణకు తిరస్కరించింది. గోర్బచేవ్ ప్రాభవంపై ప్రస్తుత పాలకవర్గం కొంతమేర అసహనంతోనే ఉంది. సోవియట్ విచ్ఛిన్నానికి గోర్బచేవ్ కీలకమన్న వాదన ఇప్పటికీ ప్రస్తుత నేతల్లో ఉంది. అంతేకాకుండా ఆర్థిక సంక్షోభం కారణంగా లక్షలాదిమంది రష్యన్లు కడుపేదరికంలోకి వెళ్లిపోయారన్న వాదన ఉంది. అందువల్లనే పుతిన్ తన సహచరవర్గంతో చర్చించిన అనంతరం ఈ అంత్యక్రియలకు హాజరుకాలేదని తెలుస్తోంది. అయితే అంతకుముందు పుతిన్ ప్రైవేటుగా హాజరయి మాస్కో ఆసుపత్రిలో గోర్బచేవ్‌ను ఉంచి శవపేటికను సందర్శించి నివాళి అర్పించారు.అధికారికంగా మాత్రం రష్యా అధ్యక్షుడి బిజి షెడ్యూలు కారణంగానే అంత్యక్రియలకు హాజరుకాలేకపోయారని వెల్లడించారు. అధ్యక్షుడికి అనేక సమావేశాలు, అంతర్జాతీయ ఫోన్‌కాల్స్ స్పందించడంలో బిజీగా గడిపారని, వచ్చేవారం హాజరుకానున్న మధ్య తూర్పుదేశాల బిజినెస్ ఫోరమ్ సమావేశాలకు ముసాయిదా రూప కల్పనలో బిజీగా ఉన్నందువల్లనే హాజరుకాలేదని మాస్కో అధ్యక్షభవనం ప్రతినిధి వెల్లడించారు. 91 ఏళ్ల గోర్బచేవ్‌ను మాస్కోలోని నోవోదెవిచి స్మశానవాటికలో సమాధి చేసారు. ఆయన సతీమణి రైసా సమాధి పక్కనే ఆయన సమాధిని ఏర్పాటు చేసారు. హౌస్‌ఆఫ్ యూనియన్స్ పిల్లర్ హాల్‌నుంచి ర్యాలీగా ఆయన భౌతిక కాయాన్ని స్మశాన వాటికకు తరలించారు. గోర్బచెవ్ కుమార్తె ఇరినా ఆయన ఇద్దరు మనుమలు శవపేటిక పక్కనే వాహనంపై కూర్చుని ర్యాలీగా వెళ్లారు. గోర్బచేవ్‌కు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు ప్రకటిస్తే మాస్కో పాలకులు విదేశీ నేతలను కూడా ఆహ్వానించాల్సి ఉంటుంది. పశ్చిమ దేశాలతో నెలకొన్న వైషమ్యాలు, ఉద్రిక్తతల కారణంగాను, ఉక్రెయిన్‌పై రష్యా దండ యాత్రపరంగా ఈ అధికార లాంఛనాలతో అంత్యక్రియల నిర్వహణకు తిరస్కరించారని తెలుస్తోంది.

# రేపటి నుండి చేపపిల్లల పంపిణీ

- మత్స్య శాఖ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్



**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా నీటి వనరుల్లో ఈ నెల 5వ తేదీ నుండి చేప పిల్లల పంపిణీ ప్రారంభమవుతుందని మత్స్య శాఖ మంత్రి టి శ్రీనివాసయాదవ్ తెలిపారు. హైదరాబాద్‌లో శనివారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ ఈ సంవత్సరం 68 వేల కోట్ల రూపాయలతో 26,778 నీటి వనరుల్లో 88.53 కోట్ల చేప పిల్లలను విడుదల చేస్తామన్నారు. ముందుగా సీజనల్ చెరువుల్లో విడుదల చేయాలని సూచించారు. చేప పిల్లల పంపిణీని మరింత సమర్ధవంతంగా అమలు చేసేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ పంపిణీని పర్యవేక్షించేందుకు మత్స్య మిత్ర యాప్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. చేప పిల్లలను సరఫరా చేసే వాహనం, ఎక్కడెక్కడ ఎన్ని వదిలారు తదితర వివరాలన్నింటినీ ఈ యాప్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. వీటన్నింటిని పర్యవేక్షించేందుకు కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మార్గదర్శకాల ప్రకారం చేప పిల్లలు లేనట్లయితే తిరస్కరించాలని స్పష్టం చేశారు. జెడి స్థాయి అధికారులు వారికి కేటాయించిన జిల్లాల్లో వారంలో మూడు రోజులు పర్యటించి చేప పిల్లల పంపిణీని పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధార్‌సిన్హా తదితరులు పాల్గొన్నారు.

### ఇబ్రహీంపట్నం ఘటనపై

# ఫోరెన్సిక్ నివేదిక తర్వాతే తుది రిపోర్ట్

- బాధ్యులపై కఠినచర్యలకు సర్కారు సిద్ధం
- పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం ఘటనపై నిష్పాక్షికంగా విచారణ చేపట్టినట్టు పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫోరెన్సిక్ రిపోర్టు వచ్చాక ప్రభుత్వానికి తుది నివేదికను సమర్పిస్తామన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు 12 లక్షల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిగాయన్నారు. అయితే మొదటిసారిగా దురదృష్టవ శాత్తు ఇబ్రహీంపట్నం సీహెచ్‌సీలో డీపీఎల్ సర్జరీ చేయించుకున్న వారిలో నలు గురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఘటనకు కారకుఐన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందని శ్రీనివాసరావు తెలిపారు. ఆపరేషన్లు జరిగిన హాస్పిటల్ వైద్య విధాన పరిషత్ పరిధిలో ఉండగా.. ఫ్యామిలీ ప్లానింగ్ ప్రోగ్రామ్ ఫ్యామ్లీ వెల్ఫేర్ కమిషనర్ పరిధిలో ఉందన్నారు. ఈ నేపథ్యంలో విచారణ నిష్పక్షపాతంగా జరగాలన్న ఉద్దేశంతో ఆ రెండు డిపార్ట్‌మెంట్ల హెడ్స్‌కి బదులు విచారణ అధికారిగా డైరక్టర్ ఆఫ్ హెల్త్‌గా ఉన్న తనకు బాధ్యతు అప్పగించడం జరిగిందన్నారు. చర్యలో భాగంగా ప్రాథమికంగా హాస్పిటల్ సూపరింటెండెంట్‌ను తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ సస్పెండ్ చేశారని గుర్తు చేశారు. సర్జరీలు చేసిన డాక్టర్‌కు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ నోటీసులు ఇచ్చిందన్నారు. వైద్యుడి లైసెన్స్‌ను తాత్కాలికంగా రద్దు చేసిందని శ్రీనివాస్ తెలిపారు. క్యాంపుఒ పాల్గొన్న ప్రతి ఒక్కరినీ తాము విచారించినట్టు చెప్పారు. స్టెరిలైజేషన్‌లో జరిగిన లోపాల వల్లే బాధితులు ఇన్ఫెక్షన్‌కు గురైనట్టు ప్రాథమికంగా భావిస్తున్నట్టు డీహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. ఫోరెన్సిక్ నివేదిక వచ్చాక తుది రిపోర్ట్‌ను ప్రభుత్వానికి, ప్రభుత్వ అనుమతితో మీడియాకు అందజేస్తామన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఇందుకు అవసరమైన నిబంధనలను రూపొందిస్తున్నారని చెప్పారు. ఘటనకు గల కారణాలను అన్వేషిస్తూనే బాధిత మహిళలకు ప్రభుత్వ అండగా నిలిచిందన్నారు. ముందు జాగ్రత్తచర్యలో భాగంగా వారిని నిమ్స్, అపోలో హాస్పిటళ్లకు తరలించి ఉచితంగా చికిత్సను అందిస్తున్నామన్నారు.

వారి ఆరోగ్యాన్ని పర్యవేక్షించేం దుకు ప్రభుత్వం ప్రత్యేకంగా అక్కడ వైద్యాధికారులను నియమిం చిందన్నారు. చికిత్స పొందుతున్న వారంతా ప్రస్తుతం పూర్తి ఆరోగ్యంగా ఉండగా.. ఇప్పటికే 12 మందిని డిశ్చార్జ్ చేశారన్నారు. మిగిలిన వాళ్లను కూడా ఒకటి, రెండు రోజుల్లో డిశ్చార్జ్ అవుతారని పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# పాత కక్షలతో తండ్రీకొడుకుల అపహరణకు కుట్ర



కార్పొరేటర్ ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి



పరారీలో ఉన్న లంక మురళీకృష్ణ

- కిడ్నాప్ చేసిన కొడుకుని తీవ్రంగా కొట్టిన వైనం
- కిడ్నాప్ సూత్రధారి గడ్డిఅన్నారం కార్పొరేటర్
- కార్పొరేటర్‌సహా పదిమంది అరెస్టు.. మరో ఐదుగురు పరార్

**హైదరాబాద్ (ఎల్.బి. నగర్), సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** పాతకక్షల నేపథ్యంలో యువకుడిని కిడ్నాప్ చేసిన ఘటనలో ఓ కార్పొరేటర్‌తోపాటు మరో 9మందిని పోలీసులు అదుపులోకి తీసుకోగా మరో ఐదుగురు నిందితులు పరారీలో ఉన్నారు. అపహరణ జరిగిన 24 గంటల్లోపే పోలీసులు కిడ్నాపర్లను పట్టుకున్నారు. ఈ ఘటన సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గడ్డిఅన్నారం డివిజన్ పిఅండ్‌టి కాల నీలో నివాసం ఉండే మాజీ రౌడీషీటర్ లంక లక్ష్మీనారాయణతో గత యేడాది కాలంగా గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి(38) మధ్య విభేదాలు తలెత్తాయి. లంక లక్ష్మీనారాయణ స్థానిక కార్పొరేటర్‌పై అనేక ఆరోప ణలు చేస్తుండడంతో వీరి మధ్య గొడవలు మొదలయ్యాయి. కాగా లంక లక్ష్మీ నారాయణకు తన తమ్ముడు లంక మురళీకృష్ణ మధ్య ఆస్తి తగాదాలు కూడా ఉన్నాయి. దీంతో మురళికృష్ణ కార్పొరేటర్ ముఖ్యఅనుచరుడు బిజెపి నాయకుడు శ్రవణ్‌ను కలిసి ఆస్తి తగాదా సెటిల్ చేయాలని కోరడంతో ఈ విషయాన్ని కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లాడు. దీంతో కార్పొరేటర్, శ్రవణ్ కలిసి లంక లక్ష్మీ నారాయణను కిడ్నాప్‌నకు కుట్ర చేశారు. అందులో కుట్రలో భాగంగా తన స్నేహితుడు, వనస్థలిపురానికి చెందిన పునీత్‌తివారి(32)తో కలిసి పథకం రూపొందించారు. అన్ని ఖర్చులు, ఏర్పాట్లు తానే చూసుకుంటానని పునీత్‌తివారికి కార్పొరేటర్ తెలిపాడు. దీంతో పునీత్‌తివారి తన స్నేహితులతో కలిసి వనస్థలి పురంలో కిడ్నాప్‌కు సంబంధించి ప్రణాళిక రూపొందించుకున్నారు. ఈనెల 1న సాహెబ్‌నగర్‌లో మద్యం సేవించారు. అర్ధరాత్రి స్విఫ్ట్, ఆల్టో కార్లలో వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు లంక లక్ష్మీనారాయణ నివాసానికి వచ్చి ఆయన కొడుకు లంక సుబ్రహ్మణ్యం తన స్నేహితులతో కలిసి ఇంటివద్ద వినాయక మండపం వద్ద మాట్లాడుతున్నారు. అక్కడికి వచ్చిన వ్యక్తులు లక్ష్మీనారాయణతో మాట్లాడా లని చెప్పడంతో తన తండ్రి నిద్రపోతున్నాడని, ఇంత అర్ధరాత్రి ఏంపని ఉందని సుబ్రహ్మణ్యం వారిని ప్రశ్నించాడు. చౌరస్తా వద్ద గొడవ జరుగుతోందని చెప్పడంతో తన స్నేహితులను సుబ్రహ్మణ్యం అక్కడికి పంపించాడు. వాళ్లు వెళ్లగానే గుర్తుతెలియని వ్యక్తులు సుబ్రహ్మణ్యంను బలవంతంగా కారులోకి తోసేసి కొట్టుకుంటూ తీసుకువెళ్లారు. దుండగులు మునగనూరు, హయత్‌నగర్ ఇతర ప్రాంతాల్లో తిప్పుకుంటూ సుబ్రహ్మణ్యంను తీవ్రంగా కొట్టారు. అనంతరం నల్గొండ జిల్లా చింతపల్లికి తీసుకువెళ్లారు. లంక లక్ష్మీనారాయణ ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకి దిగి చింతపల్లిలో ఉన్న కిడ్నాపర్లను పట్టుకొని సుబ్రహ్మ ణ్యంను కాపాడారు. రెండు రోజులుగా విచారణ చేపట్టిన పోలీసులకు కార్పొరేటర్ ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి ప్రధానసూత్రధారి అని పోలీసులు నిర్ధారించారు. కార్పొరేటర్‌తోపాటు పునీత్‌తివారీల వద్ద ఉన్న సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని ఆధారాలను సేకరించినట్లు పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు కార్పొరేటర్‌తోపాటు పునీత్‌తివారి, వనస్థలిపురం శారదనగర్‌కు చెందిన పోతబోయిన మంజునాథ్ అలియాస్ చింటూ (24), సచివాలయనగర్‌కు చెందిన ఐటీ రిక్రూట్‌మెంట్ ఉద్యోగి పాలపర్తి రవి (38), ప్రశాంత్‌నగర్‌కు చెందిన ఖండాల పవన్‌కుమార్ అలియాస్ పవన్ (24), ప్రశాంత్‌నగర్‌కు చెందిన రావుల హేమంత్(23), గాంధీనగర్‌కు చెందిన రేవల్లే చంద్రకాంత్(24), విశాఖ పట్నం మధురవాడ అయ్యప్పనగర్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బాలివాడ ప్రణీత్ (25), విశాఖపట్నం గాంధీనగర్ కాలనీకి చెందిన కుంభగారి కార్తీక్(25), అల్వాల్ సిటిజెన్‌కాలనీకి చెందిన మెరుపోజు రవివర్మ(24)లను పోలీసులు అరెస్టు చేశారు. లంక లక్ష్మీనారాయణ సోదరుడు మురళీకృష్ణ, శ్రవణ్, మహేష్, మారుతి, సాయికిరణ్ పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా పునీత్‌తివారి, రవివర్మ, కార్పొరేటర్ ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, హేమంత్, కోటేశ్వర రావు మరికొందరిపై మరో కిడ్నాప్ వ్యవహారంలో సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఆగస్టు 28న కేసు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని పరారీలో ఉన్న వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

**తీవ్రగాయాలతో సుబ్రహ్మణ్యం**

కిడ్నాప్‌నకు గురైన సుబ్రహ్మణ్యం తీవ్రగాయాలతో స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కిడ్నాప్ వ్యవహారాన్ని బాధితుడు సుబ్రహ్మణ్యం మీడియాకు వివరించారు. కిడ్నాపర్లు బట్టలు ఊడదీసి చంపేస్తానని కత్తితో బెది రిస్తూ విచక్షణారహితంగా కొట్టారని తెలిపారు.

రవివర్మ అనే వ్యక్తి తన షూస్ లేస్‌తో కాళ్లను కట్టేసి కర్రలతో చితకబాదారని వాపోయారు. 16 యేళ్ల బాలికను తండ్రీకొడుకులు రేప్ చేశారని చెప్పాలంటూ విడియో రికార్డు చేశారని, తన తండ్రిపై పోలీస్‌స్టేషన్లో కేసు పెట్టాలని బెదిరించినట్లు తెలిపాడు.

వెంటనే ఇల్లు ఖాళీ చేసి 15రోజుల్లో వెళ్లపోకపోతే చంపేస్తామని హెచ్చరించారన్నారు. మట్టపల్లి కొండ వద్ద స్నానం చేశాక తడిబట్టలపై నుంచే చితకబాదారని, అమ్మవారికి నర బలి ఇచ్చేందుకు మొద్దు, కత్తి ఏర్పాటు చేశారని తెలిపారు. సమయానికి ఎస్ఒటి పోలీసులు రాకుంటే నా ప్రాణం పోయేదని పోలీసులకు ధన్యవాదాలు తెలిపాడు.

# మాదాపూర్ ఎస్ఐకి రెండేళ్ల జైలు శిక్ష

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రాజేంద్రకు కోర్టు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. గతంలో లంచం తీసుకుంటూ పట్టుబడిన ఎస్ఐ రాజేంద్రను దోషిగా తేల్చిన కోర్టు తాజాగా ఉత్తర్వులు విడుదల చేసింది. రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు 5వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని మాదాపూర్ పోలీస్ స్టేషన్ లా అండ్ ఆర్డర్‌లో రాజేంద్ర ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా 2013లో రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐగా విధులు నిర్వహించే సమయంలో రాజేంద్ర లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు పట్టుబడ్డాడు. ఓ వ్యక్తి వద్ద నుంచి 10వేల రూపాయల లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా రాజేంద్రను పట్టుకున్నారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ మీద అకస్మాత్తుగా దాడులు నిర్వహించిన ఏసిబి అధికారులు బాధితుడి నుంచి తీసుకున్న డబ్బును రాజేంద్ర వద్ద నుంచి రికవరీ చేశారు. అనంతరం ఏసిబి అధికారులు కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దఖలు చేశారు. నాడు ఎస్ఐ రాజేంద్రను సైబరాబాద్ కమీషనర్ సస్పెండ్ చేయగా, కొన్ని రోజుల అనంతరం తిరిగి రాజేంద్ర విధుల్లో చేరాడు. ప్రస్తుతం ఎస్ఐ రాజేంద్ర మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్‌లో విధులు నిర్వహిస్తున్నాడు.

# రెండేళ్ల తరువాత భక్తుల మధ్య శ్రీవారి బ్రహ్మోత్సవాలు



### 27నుంచి వాహనసేవలు - 20న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం -26న అంకురార్పణ

**తిరుమల, సెప్టెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** ఈ ఏడాది ఏడుకొండల వెంకన్న బ్రహ్మోత్సవాలను భక్తుల మధ్య జరివించేందుకు టిటిడి సిద్దమైంది. అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేస్తోంది. తొమ్మిదిరోజులు జరిగే దేవుని బ్రహ్మోత్సవాలకు టిటిడి అన్ని ఏర్పాట్లుచేస్తోంది. ఈనెల 27న మొదలయ్యే శ్రీవారి ఉత్సవాల్లో తొలివాహనంగా పెద్దశేషవాహనసేవ జరుగుతుంది. వరుసగా రెండవరోజు నుంచి తొమ్మిదవరోజు వరకు చక్రస్నాన మహోత్సవంతో అక్టోబర్ 6వతేదీ ముగుస్తాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా 27న సాయంత్రం ధ్వజారోహణం, అక్టోబర్ 1న గరుడసేవ, 2వతేదీ సాయంత్రం స్వర్ణరథం, 4న రథోత్సవం, 5న చక్రస్నానం ప్రధాన ఘట్టాలు. ఈ ఉత్సవాలకు శ్రీకారంగా ఈనెల 20న మంగళవారం కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం, 26న సాయంత్రం అంకురార్పణ జరుగుతుంది.

బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తామని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి మీడియాకు వెల్లడించారు. 27వతేదీ సాయంత్రం 5.15నుంచి 6.15గంటల వరకు ధ్వజారోహణం, రాత్రి 9గంటలకు పెద్దశేషవాహన సేవ జరుగుతుంది. 28వతేదీ ఉదయం 8గంటలకు చిన్నశేషవాహనసేవ, రాత్రి 9గంటలకు హంసవాహనం, మధ్యాహ్నం ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం ఉంటుంది. 29వతేదీ ఉదయం సింహవాహనం, రాత్రి ముత్యపుపందిరవాహనం, 30వతేదీ ఉదయం కల్పవృక్షవాహనం, రాత్రి సర్వభూపాలవాహనం, అక్టోబర్ 1న ఉదయం మోహినీఅవతారం, రాత్రి 7గంటలకు గరుడసేవ, 2వతేదీ ఉదయం హనుమంతవాహనం, సాయంత్రం స్వర్ణరథం, రాత్రి గజవాహనం, 3వతేదీ ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రి చంద్రప్రభవాహనం, 4వతేదీ ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం, చివరగా 5వతేదీ ఉదయం 6గంటలనుంచి 9వరకు చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణం జరుగుతాయి.

# మూషికవాహనంపై అలరించిన విఘ్ననాధుడు

**కాణిపాకం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం సిద్ధి బుద్ధి సమేతుడైన గణనాధుడు తనకు అత్యంత ప్రీతిపాత్రమైన మూషికవాహనంను అధిరోహించి కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి స్వామివారికి మూషికవాహన సేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం, తిరువణంపల్లె , అగరంపల్లె, పట్నం, వడ్రాంపల్లె, కొత్తపల్లె, చినకాంపల్లె, గ్రామాదుల విశ్వకర్మ వంశస్తులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు వీరు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా ఆలయ ప్రధాన అర్చకులు ధర్మేశ్వర్ గురుకుల్ ఆధ్వర్యంలో అర్చకస్వాములు వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక అభిషేకాలను నిర్వహించి అలంకరించి ధూప దీపనైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే రాత్రి స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి అర్చకులు అలంకరించి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి మరోమారు ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం వివిధరకాల పుష్పాలతో అలంకరించిన మూషికవాహనంపై స్వామి అమ్మవార్లను వుంచి మంగళవాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఈఈ వెంకట నారాయణ, ఏసీ కస్తూరి, ఏఈఓలు విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హేమమాలిని, హరిమాధవరెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, శ్రీనివాస్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాబు, రమేష్, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డిలతో పాటు ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## ఎసిబికి పట్టుబడిన ఎస్ఐకి జైలు శిక్ష

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** తొమ్మిదేళ్ల క్రితం పది వేల రూపా యల లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన ఓ ఎస్ఐకి రెండు వేరు వేరు సెక్షన్ల కింద నాంపల్లిలోని ఎసిబి కోర్టు నాలుగేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు పది వేల రూపాయల జరిమానా విధించింది. ఎసిబి డిజి అంజనీ కుమార్ దీనికి సంబంధించిన వివరాలను శనివారం మీడియాకు వెల్లడించారు. 2013 జూన్ మూడవ తేదీన సైబరాబాద్ పరిధిలోని రాయదుర్గం పోలీసు స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న కె.రాజేంద్ర ఓ కేసులో పోలీసు స్టేషన్‌లో వున్న వాహనాన్ని విడుదల చేసేందుకు ఫిర్యాదుదారుడు ఇర్షాద్ ఖురేషి అనే వ్యక్తి నుంచి పది వేల రూపాయల లంచం తీసుకున్నాడు. దీనిపై ముం దుగానే సమాచారం వుండడంతో ఎసిబి అధికారులు పక్కాగా వ్యవహరించి ఎస్ఐ రాజేంద్రను అరెస్టు చేసి, అతని వద్ద నుంచి లంచం సొమ్మును జప్తు చేసి, రిమాండు కు తరలించారు. అనంతరం ఈ కేసుకు సంబంధించి ఎసిబి అధికారులు ఎసిబి కోర్టుకు ఛార్జిషీట్ సమర్పించారు. ఈ కేసుకు సంబంధించిన వాదప్రతివాదనలు తొమ్మిదేళ్ల పాటు సాగాయి. దీనిపై శుక్రవారం ఎసిబి కోర్టుల న్యాయమూర్తి తీర్పు వెలువరిస్తూ అప్పటి ఎస్ఐ రాజేంద్రకు రెండు వేరు వేరు సెక్షన్ల కింద నాలుగేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు పది వేల రూపాయల జరిమానాను విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో ఆరు నెలల సాధారణ జైలు శిక్షను అనుభవించాల్సి ఉంటుంది.

## ఎన్వీ రమణ మేనత్త శారదాదేవి కన్నుమూత



**గుంటూరు లీగల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** గుంటూరులోని ప్రముఖ న్యాయవాద కుటుంబానికి చెందిన గుంటుపల్లి శారదాదేవి (92) శనివారం వృద్ధాప్యంతో తుదిశ్వాస విడిచారు. సుప్రీంకోర్డు మాజీ ప్రధానన్యాయమూర్తి ఎన్.వి.రమణకు ఈమె మేనత్త కాగా ఈమె భర్త దివంగత గుంటుపల్లి రామయ్యచౌదరి జిల్లా జడ్జిగా పలు జిల్లాల్లో పనిచేశారు. ఈమె రెండవ కుమారుడు దివంగత గుంటుపల్లి రామలింగేశ్వరరావు గుంటూరు జిల్లాలో ప్రముఖ క్రిమినల్ లాయర్‌గా, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా, గుంటూరు జిల్లా బార్ అసోసియేషన్‌ల ఛైర్మన్‌గా, గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా పనిచేశారు. లక్ష్మీపురం లోని వారి స్వగృహంలోఉన్న శారదాదేవి పార్థివదేహాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు యలమంచలి శివాజీ ఇతర నగర ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. ఆదివారం ఉదయం అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబసభ్యులు తెలిపారు.

## కలెక్టర్‌తో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవర్తించిన తీరు భయపెట్టింది

### ఐటి, పరిశ్రమ శాఖ మంత్రి కెటిఆర్



**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్‌కు మంత్రి కెటిఆర్ అండగా నిలిచారు. కలెక్టర్‌తో కేంద్ర మంత్రి నిర్మలా సీతా రామన్ ప్రవర్తించిన తీరు భయపెట్టిందన్నారు. బిజెపి నాయకుల ప్రవర్తనతో ఐఎఎస్ అధికారులు భయపడుతు న్నార న్నారు. ఈ వ్యవహారంలో కలెక్టర్ గౌరవప్రదమైన ప్రవర్తన కెటిఆర్ అభినందనలు తెలిపారు.

కష్టపడి పనిచేస ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులను ఇలాంటి రాజకీయ నేతలు నిరుత్సా హపరుస్తున్నారని మండిపడ్డారు. కామారెడ్డి జిల్లా బిర్కూర్‌లో పర్యటనలో భాగంగా జరిగిన ఘటనపై మంత్రి స్పందిస్తూ కలెక్టర్‌కు మద్దతు నిలవడమే కాకుండా కేంద్రమంత్రి వ్యవహారంపై విమర్శలు గుప్పించారు.

## కీచక సైకాలజిస్టుకు 16 రోజుల జైలు

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** అతని పేరు డాక్టర్ బి.పి నాగేష్. వయస్సు 42 సంవత్సరాలు. భార్య పిల్లలు కూడా ఉన్నారు. గుం టూరు జిల్లా ఈపూర్ సొంత స్థలం. ప్రస్తుతం హైదరాబాద్‌లోని మాదా పూర్‌లో హాస్టల్‌లో వుంటు న్నాడు. మానసిక విభాగంలో డాక్టరేట్ పట్టా అందుకుని ఈ విభాగంలో అనర్గళంగా ఉపన్యా సాలు ఇవ్వడంలో ఇతగాడు మంచి దిట్ట. హైదరాబాద్‌లోని అనేక పేరెన్నికగల కాలేజీల్లో గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేస్తూ దండిగా సంపాదిస్తున్నాడు. అయితే ఇతగాడి విద్యా ర్హతలు, ఉద్యోగ వివరాలు బాగానే వున్నా వ్యవహారశైలి మాత్రం చండాలంగా వుండడం గమనార్హం. లెక్చరర్‌గా వెళ్లే కాలేజీలలో అమ్మాయిలు, మహిళల వద్దకు వెళ్లి తన నంబర్ ఇచ్చి మానసిక అంశంలో అనుమానాలు వుంటే తనను సంప్రదించాలని, అన్ని వివరాలు చెబుతానని, అనుమానాలు తీరుస్తానని నమ్మబలికేవాడు.

## హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ సిఎండిగా చౌబే

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** విద్యుత్ రంగంలో కీలకమైన ప్రభుత్వ యాజ మాన్యంలోని హైడ్రో పవర్ దిగ్గజం నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌పిసి) ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టరుగా యమునా కుమార్ చౌబే బాధ్యతలు నియమితులయ్యారు. ఈయన మూడు నెలల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఇప్పటి వరకూ సిఎండిగా పనిచేస్తున్న అభయ్ కుమార్ సింగ్ పదవీ విరమణ చేయడంతో ఈ పదవిని యమునా కుమార్ చౌబేకు అప్పగించారు. చౌబే ఖర్‌పూర్‌లోని ఐఐటి నుండి సివిల్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేట్ చేశారు. 1985 సంవత్సరంలో జాతీయ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో సివిల్ విభాగంలో ప్రొబేషనరీ ఎగ్జిక్యూటివ్‌గా చేరారు. అలాగే బుందేల్‌ఖండ్ సౌర్ ఉర్జా లిమిటెడ్ బోర్డులో ఛైర్మన్‌ను, చీనాబ్ వ్యాలీ పవర్ ప్రాజెక్టు లిమిటెడ్‌లోను, రాటిల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ బోర్డులో నామినీ డైరక్టరుగా వ్యవహరించారు. ప్రస్తుతం ఆయన హిమాచల్‌ప్రదేశ్‌లోని ఎన్‌హెచ్‌పిసికి చెందిన చమేరా హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులో కీలక బాధ్యతలను నిర్వ హిస్తున్నారు. అంతేకాకుండా నేషనల్ హైట్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్‌లో డైరక్టరుగా అదనపు బాధ్యతలను కూడా నిర్వర్తిస్తున్నారు. కాంట్రాక్టులు, డిజైన్, ఇంజినీరంగ్, నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ నిర్మాణ ప్రాజెక్టులతో సహా వివిధ విభాగాల్లో 37 సంవత్సరాలకు పైగా పనిచేస్తూ కాన్సెప్ట్ నుండి కమీషనింగ్ వరకూ హైడ్రో ప్రాజెక్టు అభివృద్ధికి సంబంధించిన అన్ని అంశాలోలన అపార అనుభవాన్ని సంపాదించినట్టు ఎన్‌హెచ్‌పిసి సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది.

## ఒలెక్ట్రా గ్రీన్‌టెక్‌కు అసోంఆర్టీసి నుంచి రూ. 151 కోట్ల ఆర్డర్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** అసోం రోడ్డు రవాణా సంస్థ నుంచి ఒలెక్ట్రా గ్రీన్‌టెక్‌కు 100 ఎలక్ట్రిక్ బస్సుల కోసం లెటర్ ఆఫ్ అవార్డ్ అందుకుంది. ఈశాన్య రాష్ట్రాల నుంచి కంపెనీకి ఇదే తొలి ఆర్డర్. ఔట్ రైట్ కొనుగోలు ప్రాతిపదికన ఈ ఆర్డర్ లభించింది. వచ్చే 9 నెలల్లో బస్సులను కంపెనీ డెలివరీ చేయనుంది. అలాగే ఐదేండ్ల పాటు బస్సుల మెయింటెన్స్ కూడా ఒలెక్ట్రానే చేయనుంది. ఈ 100 బస్సుల ఆర్డర్ విలువ రూ. 151 కోట్లు. ఈ సందర్భంగా ఒలెక్ట్రా గ్రీన్ టెక్ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ కెవి ప్రదీప్ మాట్లాడుతూ ఈశాన్య రాష్ట్రాలు, అసోం నుంచి తొలిసారిగా ఆర్డర్ రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఆర్డర్‌తో దేశం నలుమూలల తమ బస్సులు నడుస్తున్నట్టు అవుతుందన్నారు. తమ బస్సులు ఇప్పటికే దేశీయ రోడ్లపై 5 కోట్ల కిలోమీటర్లకు పైగా నడిచి కార్బన్ కాలుష్యాలను గణనీయంగా తగ్గించగలిగాయన్నారు.



# కీలక కేసులన్నిటిలో నేరగాళ్లకు శిక్షలు పడాల్సిందే

● శిక్షల శాతం పెంపుదలపై కొత్వాల్ సమీక్ష

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** జంట నగరాల పరిధిలో నమోదవుతున్న కీలక కేసుల్లో నేరగాళ్లకు పడుతున్న శిక్షల శాతాన్ని మరింత పెంచే విషయమై కొత్వాల్ ఆనంద్ పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో శనివారం సమీక్షించారు. బంజారా హిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన ఈ సమీక్షలో ఆయన మాట్లాడుతూ పోక్సో, ఎస్‌సి, ఎస్‌టిలపై జరుగుతున్న దాడులు, డ్రగ్స్ కేసులసహా అన్ని కీలక కేసుల్లో నేరగాళ్లకు కచ్చితంగా శిక్షలు పడాల్సిందేనని అన్నారు. ఈ విషయంలో పోలీసు అధికారులు, న్యాయవ్యవస్థలో భాగంగా వున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో మరింత సమ న్వయం చేసుకోవాలని ఆయన కోరారు.

పోలీసు అధికారులు కేసుల నమోదు వరకే పరిమితం కాకూడదని, విచారణను వేగవంతం చేయడంతోపాటు అన్ని ఆధారాలను సేకరించి కోర్టు ముందు ఉంచాలని, అప్పుడే నేరగాళ్లకు శిక్షలు పడతాయన్నారు. ముఖ్యంగా పోక్సో, ఎస్‌సి, ఎస్‌టిలపై జరుగుతున్న దాడులు, డ్రగ్స్ కేసుల విషయంలో కేంద్ర హోం శాఖ సూచనలను కచ్చితంగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు.

సమావేశంలో అదనపు పోలీసు కమిషనర్ (సిట్ అండ్ క్రైం) ఎఆర్ శ్రీనివాస్, సిసిఎస్ జాయింట్ సిపి గజారా వు భూపాల్, ఉత్తర, దక్షిణ, మధ్య, తూర్పు మండలాల డిసిపిలు చందనాదీప్తి, సాయి చైతన్య, రాజేష్‌చంద్ర, సునిల్‌దత్‌లతోపాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు శైలజ, సాంబశివరెడ్డి, దుర్గాజి తదితరులు పాల్గొన్నారు.



శిక్షల శాతం పెంపుదలపై పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కొత్వాల్ ఆనంద్



## భారత్, బోట్స్‌వానాల మధ్య అగ్రికల్చర్, టూరిజం విస్తరణ

ద్వైపాక్షిక సంబంధాల మెరుగుదలకు హైదరాబాద్ వేదిక: రాజ్యసభ సభ్యుడు డా.లక్ష్మణ్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** భారత్, బోట్స్‌వానాల దేశాల మధ్య అగ్రికల్చర్, టూరిజం, వ్యాపార వాణిజ్య సంబంధాలు విస్తరించడంతోపాటు రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపరిచేందుకు సమ్మిట్‌లు దోహదపడతాయని బిజెపి పార్లమెంటరీ కమిటీ సభ్యుడు, రాజ్యసభ సభ్యుడు డా.లక్ష్మణ్ అన్నారు. శనివారం నగరంలోకి ఒక హోటల్‌లో ఇండియా-బోట్స్‌వానా సమ్మిట్ ప్రారంభం అయింది. ఈ కార్యక్రమానికి రిపబ్లిక్ ఆఫ్ బోట్స్‌వానా హైకమిషనర్ గిల్బర్ట్ షిమానే మంగోలేతోపాటు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా హానరరీ కౌన్సిల్ ప్రముఖ న్యాయవాది శెట్టి ఉదయ్‌సాగర్ నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా హైకమిషనర్ మాట్లాడుతూ ఆఫ్రికా ఖండంలోని దిగువ తూర్పున ఉన్న దేశం బోట్స్‌వానా అని, ఇక్కడ గ్రేట్ సఫారీ, వైల్డ్‌లైఫ్ పర్యాటకులను ఆకర్షిస్తుందన్నారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ రిపబ్లిక్ ఆఫ్ బోట్స్‌వానా హానరరీ కౌన్సిల్‌గా నియమితులైన ఉదయ్‌కుమార్‌సాగర్‌ను అభినందించారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడేందుకు హైదరాబాద్ వేదిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మోర్చా నేషనల్ సోషల్ మీడియా ఇన్‌చార్జి పెరిక సురేష్ హైకమిషనర్‌కు ముత్యాలహారాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత దాసోజు శ్రవణ్, ఆర్‌టిసి ఎండి సజ్జనార్, సినీనటుడు సుధీర్ పాల్గొన్నారు.

**అధికారికంగా విమోచన దినోత్సవం నిర్వహించకుంటే జనం క్షమించరు: లక్ష్మణ్**

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకుంటే టిఆర్‌ఎస్ పార్టీని ప్రజలు క్షమించరని బిజెపి పార్లమెంటరీ కమిటీ సభ్యులు డా.లక్ష్మణ్ అన్నారు. శనివారం ఆయన మీడియా మాట్లాడుతూ సెప్టెంబరు 17న పెరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర అధికారికంగా విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ముఖ్యమంత్రులను కూడా ఆహ్వానిస్తున్నామని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ హాజరవుతారా? లేదా అనేది ఆయన విజ్ఞత అని తెలిపారు. ఎంఐఎం ఒత్తిడితోనే విమోచన దినోత్సవాన్ని కెసిఆర్ టిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయానికి పరిమితం చేశారన్నారు. ఎనిమిదేళ్లుగా సెప్టెంబరు 17ను ఎందుకు నిర్వహించడం లేదో కెసిఆర్ తెలంగాణ ప్రజలు చెప్పాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ తీరు వలన అమరుల కుటుంబాలు క్షోభిస్తున్నాయన్నారు.

## అవకాశవాద రాజకీయం చేస్తున్న టిఆర్‌ఎస్, బిజెపి: రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టిఆర్‌ఎస్, కేంద్రంలో బిజెపిలు ప్రజల మనోభావాలను పట్టించుకోవడం లేదని, కానీ పచ్చి అవకాశవాద రాజకీయాలు చేస్తున్నాయని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. ఎనిమిది సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిఆర్‌ఎస్ అధికారంలో ఉన్నాయన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంరు 17న అధికారికంగా నిర్వహిస్తామని వీళ్లు ఏరోజు చెప్పలేదన్నారు. నేనంటే నేనని పోటీ పడుతున్నాయని, పచ్చి అవకాశవాద రాజకీయాలకు పాల్పడతున్నాయన్నారు.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న జాతీయ అధ్యక్షుడు నర్సాగౌడ్ తదితరులు

## మునుగోడులో గౌడ సామాజిక వర్గానికే టికెట్ కేటాయించాలి

మోకుదెబ్బ జాతీయ కమిటీ డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** మునుగోడులో అత్యధిక ఓటర్లు కలిగిన గౌడ సామాజిక వర్గానికే అన్నిపార్టీలు టికెట్లు కేటాయించాలని అలాగే ఆష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందే కల్లుగీత కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని అలాగే జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్నజిల్లా మార్చాలని గౌడజనహక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) జాతీయ కమిటీ డిమాండ్ చేసింది. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ అధ్యక్షతన జాతీయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నర్సాగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు కేటాయించిన ఆత్మగౌరవ భవనాలు అన్ని నిర్మాణాలు కొనసాగుతుంటే గౌడ ఆత్మగౌరవ భవనం పనులు ఇప్పటికీ ప్రారంభించలేదన్నారు. వెంటనే పనులు ప్రారంభించి సొసైటీ లేదా పబ్లిక్ ట్రస్ట్ గా మార్చాలన్నారు.

అలాగే కల్లుగీత వృత్తికి ఇన్సూరెన్స్ మెడికల్ నిబంధనలను వెంటనే తొలగించి రైతుభీమాలాగా అమలు చేయాలన్నారు. అంతేకాకుండా ట్యాంకబండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని పెండింగ్ లైసెన్స్‌లను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జాతీయ కార్యనిర్వాహక అధ్య క్షులు పల్లె ఉపేందర్‌గౌడ్, కోశాధికారి బాలమల్లేశంగౌడ్, రాష్ట్ర నాయకులు కిరణ్‌గౌడ్, మమతా గౌడ్, నిర్మలాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విలీన వజ్రోత్సవాలను ప్రభుత్వం ఘనంగా చేపట్టాలి

● సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** సెప్టెంబరు 17న తెలంగాణ రాచరిక పాలల నుంచి స్వాతంత్ర్యం వచ్చిన రోజు అని, బ్రిటీష్ రాచరిక పాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం వస్తే 1948 సెప్టెంబరు 17న హైదరాబాద్ రాష్ట్రానికి నిజాం రాచరిక పాలన నుంచి స్వాతంత్ర్యం వచ్చిందని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. దేశ తొలి ప్రధాని పండిత్ జవహర్‌లాల్‌నెహ్రూ, హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసుకున్నారన్నారు. దేశంలో స్వతంత్ర వజ్రోత్సవ వేడుకలు యేడాదిపాటు జరిగినట్లే తెలంగాణలో కూడా యేడాదిపాటు తెలంగాణ విలీన వజ్రోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా జరపాలన్నారు.

ఈ తెలంగాణ విలీన వజ్రోత్సవాల సందర్భంగా నెహ్రూ, పేటల్‌లతోపాటు తెలంగాణ విముక్తి పోరాటం చేసిన స్వామి రామానందతీర్థ, సర్దార్ జమలాపురం కేశవరావు, బూర్గుల రామకృష్ణారావు, పివి నర్సింహారావు, చాకలి ఐలమ్మ, రావి నారాయణరెడ్డి, ఆరుట్ల కమలమ్మ తదితర నిజం వ్యతిరేక తెలంగాణ విముక్తి పోరాటంలో ప్రతి ఒక్కరిని ప్రభుత్వం గౌరవించుకునేలా కార్యక్రమాలు రూపొందించాలన్నారు. యేడాదిపాటు వారి పోరాటాలు, త్యాగాలపై నేటి యువతరానికి గుర్తు చేసేవిధంగా స్ఫూర్తినిచ్చే విధంగా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ త్యాగధనుల వారసులను గుర్తించి వారిని తగిన విధంగా సన్మానాలు చేపట్టాలన్నారు.

**ఎన్నికల్లో లబ్ధి కోసమే బిజెపి తెలంగాణ విమోచన దినం నిర్వహణ: విహెచ్**

రాష్ట్రంలో త్వరలో జరగనున్న మునుగోడు ఎన్నికల్లో లబ్ది కోసమే బిజెపి తెలంగాణ విమోచన దినం నిర్వహిస్తుందని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. శనివారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ఎనిమిది సంవత్సరాల తరువాత బిజెపికి విమోచన దినం ఎందుకు గుర్తుకు వచ్చిందన్నారు.

బిజెపి, టిఆర్‌ఎస్‌ల మధ్య సంబంధాలు బాగున్నప్పుడు విమోచన దినం నిర్వహించాలనిపించలేదా? అని నిలదీశారు. చిత్తశుద్ధి ఉంటే టిఆర్‌ఎస్ అవినీతి అక్రమాలు బయటపెట్టి, వాళ్లను జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్క హామీ అయినా నెరవేరిందా అన్నారు. జెపి, టిఆర్‌ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేస్తూ డ్రామాలు చేస్తున్నారన్నారు. సెప్టెంబరు 17న ఈ రెండు పార్టీలు చేస్తుందన్న నాటకంలో భాగమే అన్నారు. అమాయక ప్రజలను మోసం చేసేందుకు బిజెపి కొత్త డ్రామాలను తెర లేపుతుందన్నారు. అన్ని రంగాల్లో ధరలను పెంచడం తప్ప ప్రధాని ఒక్క మంచి పనికూడా చేయలేదన్నారు.

## తెలుగు భాషను గౌరవించుకుందాం

● భరతశర్మ అష్టావధానంలో వక్తలు

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** అవధాన బాలభాస్కర బిరుదాంకితుడు ఉప్పల ధడియం భరతశర్మ చేసిన అష్టావధానం ఆహుతులందరినీ విశేషంగా ఆకట్టుకుంది. తెలుగుభాష సాహితీప్రియులందరు వేసిన పలుప్రశ్నలను గద్య, పద్యరూపం సహా పలు చంపకమాల, ఉత్పల మాలల ద్వారా అష్టావధానం చేసిన ఉప్పల ధడియం భరతశర్మ అందరి మన్ననలు పొందారు. శనివారం నారాయణగూడ కేశవ మెమోరియల్ ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ కామర్స్ అండ్ సైన్సెస్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ అష్టావధానం కార్య క్రమానికి కేశవ స్మారక శిక్షాసమితి అధ్యక్షుడు ఎల్.నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా, అవధానం సంధానకర్తగా ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి వ్యవహరించారు. కేశవ మెమోరియల్ విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ అన్నదానం సుబ్రహ్మణ్యం, డాక్టర్ కె.సోమేశ్వరరావు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరుకాగా.. పృచ్ఛకుల్లో వద్దూరి ఆంజనేయులు (నిషిద్ధాక్షరి అంశం) పైన, వెలుదండ సత్యనారా యణ (సమస్యాపురాణం), గొడవర్తి సంధ్య (దత్తపది) ఎన్.శివప్రసాద్ (వర్ణన), గోనకొండ సుబ్రహ్మణ్యం (న్యస్తాక్షరి), కెఎల్ అన్నపూర్ణ (ఆశువు), ఆచార్య వేణు(వార గణనము), జి.మల్లికార్జున్‌రెడ్డి (అప్రస్తుత ప్రసంగం)లు పాల్గొని అష్టావధానాన్ని మరింతగా రంజింపజేశారు. ఈ సందర్భంగా కేశవ స్మారక శిక్షాసమితి అధ్యక్షుడు ఎల్.నర్సింహారెడ్డి మాట్లాడుతూ అష్టావధానం తెలుగు భాష నుడికారాలతో ముడిపడి ఉందన్నారు. ఇది మనిషి మెదడుకు మరింతగా పదును పెడుతుందన్నారు. ముఖ్యంగా ప్రచ్ఛకుల ప్రశ్నలు, వ్యంగ్యాలు, అసందర్భాలు అన్నీ కలగలిపి ఒక విశేషమైన రూపాన్ని ఇవ్వడం ఉప్పల ధడియం భరతశర్మ వంటి చిన్నారులకు ఆశామాషీ అంశం కాదన్నారు. వేరే భాషల్లో ఈ అవధాన ప్రక్రియ వేరు.. మన తెలుగుభాషలో అవధాన ప్రక్రియ వేరన్నారు. తెలుగుభాష అవధానంలో పెద్ద మహాసాగరాన్ని కూడా చిన్నకుండలో చూపమంటారని, అవధానం అంటే అదే అని అన్నారు. అంతకుముందు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ పదహారేళ్ల చిరు ప్రాయంలోనే తెలుగుభాషపై గట్టిపట్టు సాధించి అలవోకగా అష్టావధానం చేస్తున్న ఉప్పల ధడియం భరతశర్మ నేటితరం యువతకు ఆదర్శనీయమైన బాలుడని అన్నారు. 16 యేళ్ల చిరుప్రాయంలో ఉన్న భరతశర్మను చూస్తుంటే ఎవరికైనా ముచ్చటగొల్పక తప్పదన్నారు. తెలుగు భాషను, నుడికారాన్ని గౌరవించుకునే సంస్కృతి మన తెలుగువారికే తప్ప మరో కరికి ఉండదన్నారు. పృచ్ఛకుల ప్రశ్నల ద్వారా అవధానంలో కొత్తకొత్త ప్రయోగాలు చేస్తుంటేనే తెలుగుభాషకు మరింత గౌరవం పెరుగుతుందని కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. అందుకే నేటితరం చిన్నారులకు తెలుగుభాషను నేర్పాలని, ఆ భాషను గౌరవించేలా చేయాలని అష్టావధానం సంధానకర్త డాక్టర్ కసిరెడ్డి వెంకటరెడ్డి సూచిం చారు. కాగా ఈ సందర్భంగా అష్టావధానం చేసిన ఉప్పల ధడియం భరతశర్మను ఘనంగా సన్మానం చేశారు.



## కౌలు రైతులకు రుణఅర్హత కార్డులు ఇవ్వాలి

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు(సీపీఐఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి శనివారం ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావును ప్రగతిభవన్‌లో కలిసి ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో 15 లక్షల మంది కౌలురైతులున్నారని.. వారి ద్వారానే రాష్ట్ర వ్యాప్తంగా 30 శాతం భూమి సాగవుతుందని.. వారందరికీ 2011 కౌలురైతుల చట్టం ప్రకారం రుణార్హత కార్డులను ఇవ్వాలని కోరారు. అలాగే 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం ఇప్పటి వరకు 13 లక్షల ఎకరాలకుగానూ 3.5 లక్షల మంది హక్కు పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నారని.. సాగుదారులందరికీ హక్కు పత్రాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత 8 సంవత్సరాల నుంచి వ్యవసాయ కార్మికుకు కనీస వేతనాల జీవో సవరించలేదని .. రోజు కూలీ రూ. 600 ఉండేవిధంగా వెంటనే జీవోను సవరించాలన్నారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ 120 గజాల ఇంటి స్థలం ఇచ్చి, ఇల్లు కట్టుకోవడానికి రూ. 5 లక్షలు ఇవ్వాలన్నారు. జీవో నంబర్ 317 కారణంగా స్థానికతను కోల్పోయిన ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని.. ఉపాధ్యా యులకు బదలీలు, పదోన్నతులు చేపట్టి.. ఉపాధ్యాయ నియామకాలను చేపట్టాలన్నారు. ధరణి పోర్టల్‌లో సవరణలు చేసి.. పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిఎంను కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. సిపిఎం నేతలు సమర్పించిన సమస్యలు అన్ని న్యాయమైనవేనని.. పోడుభూముల సమస్యలను త్వరలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని సీఎం కేసీఆర్ చెప్పినట్టు సీపీఎం నేతలు తెలిపారు.

**317 జిఒ ద్వారా స్థానికత కోల్పోయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి**

**ముఖ్యమంత్రి కెసిఆర్‌కు సిపిఎం నేతల విజ్ఞప్తి**

## గాంధీజీ స్ఫూర్తితో మా తాత నిజాంకు వ్యతిరేకంగా పోరాడారు

**ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్**

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** తమ ఫ్యామిలీలో కూడా గాంధీజీ బోధనలతో ఉత్తేజం పొంది తెలంగాణ తిరుగుబాటు ఉద్యమంలో నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేశారంటూ మంత్రి కెటిఆర్ ట్విట్టర్‌లో చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కెటఆర్ ఒక ఫొటోను షేర్ చేశారు. ఈ సందర్భంలో ఫొటోలో ఉన్నది తాతయ్య (తల్లి తరఫు) జె.కేశవరావు అని వెల్లడించారు. ఈ సందర్భంగా పలు వివరాలను వెల్లడించారు. గాంధీజీ బోధనలతో ఉత్తేజం పొంది తెలంగాణ తిరుగుబాటు ఉద్యమంలో 1940లో నిజాంకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. భారత ప్రభుత్వం ఆయనకు సమరయోధిగా గుర్తింపు ఇచ్చిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నాయకులు ఎంతమంది స్వాతంత్ర్య ఉద్యమంలో పాలుపంచుకున్నారన్నారు. వారికి సంబంధం లేని విషయాలను కూడా తమదని చెప్పుకోవడానికి ప్రయత్నిస్తారన్నారు. కాగా ఈ ఫొటోలో కెటిఆర్, కవిత, ఎంపి సంతోష్‌లు ఎలా ఉన్నారో చూడవచ్చు.

**గండిపేట పార్కు ప్రారంభానికి సిద్ధం: ట్విట్టర్‌లో మంత్రి కెటిఆర్**

:హైదరాబాద్ నగర శివారుల్లోని గండిపేట జలాశయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన పార్కు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ ట్వీట్ చేశారు. ఈ పార్కులో యాంఫీ థియేటర్‌ను కూడా ఏర్పాటు చేశారు. గండిపేట పార్కును అద్భుతంగా తీర్చిదిద్దిన అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్‌సెక్రటరీ అరవింద్‌కుమార్‌కు, హెచ్‌ఎండిఎ బృందానికి మంత్రి కెటిఆర్ అభినందనలు తెలిపారు. అందరమైన హైదరా బాద్ నగరానికి ఈ పార్కు మరింత శోభను తీసుకుని వస్తుందని కెటిఆర్ ట్వీట్ చేశారు. గండిపేట పార్కును 5.50 ఎకరాల విస్తీర్ణంలో అద్భుతంగా తీర్చిదిద్దారు. రూ.35.60కోట్ల వ్యయంతో పార్కును ఏర్పాటు చేశారు. సెంట్రల్ పెవిలియన్, టికెటింగ్ కౌంటర్‌లు, ఎంట్రెస్‌ప్లాజా, వాక్‌వేస్, ఆర్ట్ పెవిలియన్, ఫ్లవర్ టెర్రస్, పిక్‌నిక్ స్పేసెస్, ఓపెన్‌ఎయిర్‌థియేటర్, ఇన్నర్ యాక్సెస్‌రోడ్, కిడ్స్‌ప్లే ఏరియా, ఫుడ్‌కోర్టులను రూ.35.60కోట్లతో నిర్మించారు.

## డెంగ్యూతో ఇంటర్ విద్యార్థిని మృతి

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** డెంగ్యూతో ఇంటర్ విద్యార్థిని మృతిచెందిన సంఘటన శనివారం పెద్దశంకరంపేటలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని ప్రియాంక కాలనీకి చెందిన కోట మానస (17), గత ఐదు రోజులుగా జ్వరంతో బాధపడుతుంది. శనివారం పట్టణం లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొగా రక్తకణాలు బాగా తగ్గినట్లు వైద్యులు తెలిపారు. దీంతో మానసను సంగారెడ్డిలోని ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మానస మృతి చెందింది. పట్టణంలో భవన నిర్మాణ కార్మికుడిగి పనిచేస్తున్న కోట సాయిలు, ఉమలకు ముగ్గురు సంతానం. ఇందులో 2 కుమార్తెలు, 1 కుమారుడు ఉన్నారు. మృతురాలు మానస స్థానిక మోడల్ స్కూల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నది.



మానస (ఫైల్)

## 16న మల్టీప్లెక్స్‌ల్లో రూ.75కే సినిమా

4వేల కంటే ఎక్కువమంది వచ్చే థియేటర్లకే ఈ ఆఫర్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** మల్టీప్లెక్స్‌లో సినిమాను చూడాలని చాలా మంది ప్రేక్షకులు కోరుకుంటారు. అయితే ప్రస్తుతం ఉన్న టికెట్ రేట్లకు భయపడి మల్టీప్లెక్స్‌ల్లో సినిమా చూసేందుకు ప్రేక్షకులు ధైర్యం చేయడం లేదు. అలాంటి వారందరికీ మల్టీప్లెక్స్‌లో తక్కువ ధరకు సినిమా చూపించాలని మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎంఐఎ) నిర్ణయించింది. ఈ నెల 16వ తేదీన నేషనల్ సినిమా డే సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న మల్టీప్లెక్స్‌లలో టికెట్ రేటును 75 రూపాయలతోనే ప్రేక్షకులు సినిమా చూసేందుకు వీలును కల్పిస్తున్నట్లు ఎంఐఎ ప్రకటించింది. ఈ క్రమంలో హైదరాబాద్‌తో సహా దేశవ్యాప్తంగా అన్ని నగరాల్లో ఉన్న పీవీఆర్, ఐనాక్స్, ఏషియన్ వంటి మల్టీప్లెక్స్ థియోటర్లలో ఈ డిసౌంట్ రేటును అమలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అయితే ఈ ఒక్క రోజు మాత్రమే తగ్గింపుతో పాటు, 4 వేల కంటే ఎక్కువ మంది సినీ ప్రేక్షకులు వచ్చే థియేటర్లలో ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుందని తెలిపింది.

## కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్‌వి అన్నీ అబద్ధాలే : మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్‌వి అన్నీ అబద్ధాలేనని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి విమర్శించారు. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్న మోడీ హామీ ఏమైందని ప్రశ్నించారు. ఈ మేరకు మంత్రి కార్యా లయం శనివారం విడుదల చేసిన ప్రకటనలో సాగు పెట్టుబడిని రెట్టింపు చేశారని, ఎరువులు, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి నడ్డి విరచారన్నారు. పిఎం కిసాన్ నిధి కింద ఇచ్చే 6 వేల రూపాయలు రాష్ట్రంలో 33 వేల మంది రైతులకే ఇస్తున్నారని చెప్పారు. వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేస్తామన్న మోదీ ఇప్పుడు దాని ఊసెత్తడం లేదని విమర్శించారు. వరి ధాన్యాన్ని కొనుగోలుకు తిరస్కరించడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. స్వామినాథన్ సిఫారసుల మేరకు మద్దతు ధరలు ఇస్తామని, 60 యేళ్లు దాటిన రైతుకు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు.

## బొగ్గు టెండర్ల నుండి వైదొలగిన అదానీ గ్రూప్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థ (ఎపి జెన్‌కో) బొగ్గు కొనుగోలు టెండర్ల ప్రక్రియ నుండి అదానీ గ్రూప్ తప్పుకుంది. గతంలో జారీ చేసిన మూడు టెండర్ల ప్రకటనల్లో కీలకంగా వ్యవహరించిన అదానీ సంస్థ ఇప్పుడు తప్పుకోవడంతో ట్రైడెంట్ కెంఫర్ లిమిటెడ్, చెట్టినాడు సంస్థలు పోటీ బిడ్‌లు దాఖలు చేశాయి. రాష్ట్ర విద్యుత్ అభివృద్ధి సంస్థ (ఎపిపిడిసిఎల్) పిలిచిన టెండర్లకు చెట్టినాడు ఒక్కటే బిడ్ వేసింది. 31 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గును విదేశాల నుండి దిగుమతి చేసుకునేందుకు రాష్ట్ర విద్యుత్ ఉత్పతిత సంస్థ రెండు వేర్వేరు టెండరు ప్రకటనలు జారీ చేసింది. సాంకేతిక బిడ్‌లను అధికారులు తెరవగా, ప్రైస్ బిడ్‌ను ఈ నెల 5వ తేదీన తెరవ నున్నట్లు ఎండీ శ్రీధర్ తెలిపారు. జెన్‌కో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి యూనిట్లకు 18 లక్షల మెట్రిక్ టన్నులు, కృష్ణపట్నం థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి 13 లక్షల మెట్రిక్ టన్నుల మేర బొగ్గును కొనుగోలు చేయాలని ఎపి జెన్‌కో నిర్ణయించింది. ఈ సారి ఈ టెండెండర్లలో ట్రైడెంట్ కెంఫర్ లిమిటెడ్ కొత్తగా పోటీలోకి రావడం విశేషం.

# దొడ్డిదారి ప్రమోషన్లతో నిరుద్యోగులకు తీరని అన్యాయం

● గ్రూప్-2 పోస్టులను 2వేలకు.. గ్రూప్-4 పోస్టులు 25వేలకు పెంచాలి

● బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ మొత్తం పోస్టులు భర్తీ చేయాలని ఆదేశించినా సంబంధిత అధికారులు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటా మొత్తం భర్తీ చేయకుండా దొడ్డిదారిన ప్రమోషన్లు ఇస్తూ నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించి గ్రూ2 పోస్టులు 2వేలకు ..గ్రూప్ 4పోస్టులు 25వేలకు పెంచాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం విద్యానగర్‌లో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్2 సర్వీసుల్లో 24 ప్రభుత్వ శాఖల పోస్టులు భర్తీ చేయాల్సి ఉండగా కేవలం 12 ప్రభుత్వశాఖల పోస్టులను మాత్రమే నోటిఫై చేశారని అందులోనూ పోస్టులను కూడా పూర్తి స్థాయిలో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటా కింద నోటిఫై చేయకుండా పాక్షికంగా నోటిఫై చేశారన్నారు. ముఖ్యంగా సాంఘీక సంక్షేమశాఖలో ఏఎస్‌డబ్లూఓ, బిసి సంక్షేమశాఖలో ఏబిసిడబ్లూఓ, గిరిజన శాఖలో ఏటిడబ్లూఓ ఇలా 12 ప్రభుత్వ శాఖల్లోని గ్రూప్2 సర్వీస్ పోస్టులను నోటిఫై చేయలేదన్నారు. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పోస్టులను లెక్కించడంలో కొందరు ఉన్నతాధికారులు నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. గత ఆరుసంవత్సరాలుగా ఎంతమంది రిటైర్డ్ అయ్యారు ? ఎంతమంది ప్రమోషన్లు పొందారు ? కొత్త పోస్టులు ఎన్ని సృష్టించబడ్డాయనే లెక్కలు లేకుండా పోయాయన్నారు. జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 25లక్షల మంది డిగ్రీ, పి,జి ఇంజనీరింగ్ తదితర వృత్తి విద్యాకోర్సుల్లో చదివిన విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్నారన్నారు. కావున అధికారులు ఖాళీగా ఉన్న అన్నిపోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, జిల్లపల్లి అంజి, వేముల రామకృష్ణ, పగిళ్ల సతీష్, సి.రాజేందర్, టి.ఆర్ చందర్, శివకుమార్, దీపికా బిల్లా, బత్తుల మల్లేష్‌యాదవ్, భాస్కర్ ప్రజాపతి,నిఃల్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్ తదితరులు

# పాక్‌తో భారత్ మరోసారి అమీతుమీ



## స్వల్పమార్పులతో భారత్ జట్టు సిద్ధం

## ఓటమి పాఠాలతో మెరుగుపడిన పాక్‌జట్టు

**దుబాయి:** పాకిస్థాన్ జట్టుతో భారత క్రికెట్‌జట్టు మరోసారి పోటీపడుతోంది. ఆసియాకప్ టోర్నీ సందర్భంగా మొదటిమ్యాచ్ గెలిచిన వారం రోజుల తర్వాత ఆదివారం ఈ రెండుజట్లు మళ్లీ హోరాహోరీ తలపడుతున్నాయి. తొలిమ్యాచ్‌లో భారత్ ఐదు వికెట్లు తేడాతో గెలిచింది. గ్రూప్ ఎనుంచి కూడా ఈ రెండుజనట్లు సూపర్4 దశకు చేరడంతోమరోసారి పోరు అనివార్యం అయింది. నాలుగోతేదీ జరిగే సూపర్‌ఫోర్ రెండోమ్యాచ్‌లో పాకిస్థాన్ జట్లు తాడోపేడో తేల్చుకుంటాయి. భారత కాలమానం ప్రకారం ఈమ్యాచ్ రాత్రి 7.30 గంటలకు ప్రారంభం అవుతుంది. దుబాయ్ స్టేడియంలోనే ఈమ్యాచ్‌జరుగుతుంది. తొలి మ్యాచ్‌లో హార్థిక్ పాండ్యా వీరోచిత పోరాటంతో భారత్ తృటిలో ఓటమి తప్పించుకుంది. ఆ మ్యాచ్‌కు ఈమ్యాచ్‌కు ఇపుడు తేడా ఉంది. భారత్‌ను కొన్ని సమస్యలు వెంటాడుతున్నాయి. పాక్‌తో జరిగిన మ్యాచ్‌లో రవీంద్ర జడేజా కీలక ఇన్నింగ్స్ ఆడిన సంగతి తెలిసిందే. హాంకాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆతడి మోకాలిగాయం తిరగబెట్టడంతో ఆసియాకప్ మొత్తానికే దూరం అయ్యాడు. అదేసమయంలో భారత్‌ను ఓపెనర్ల ఫామ్ ఇబ్బందులు పెడుతోంది. కెఎల్‌రాహుల్, రోహిత్‌శర్మలు భారీ స్కోర్లను సాధించడంలో విఫలం అవుతున్నారు. వీటితోపాటు పేస్‌బౌలింగ్ కూడా భారత్‌ను కలవరపెడుతోంది. ఈటోర్నీకోసం భారత్ కేవలం ముగ్గురుపేసర్లనే పంపించింది. దీపక్‌చాహర్ ఉన్నా ఆతడు స్టాండ్‌బై ప్లేయర్‌గానే ఉన్నాడు. భువనేశ్వర్‌కుమార్ మాత్రమే పేస్‌లో రాణిస్తున్నాడు. అర్షదీప్‌సింగ్, ఆవేశ్‌ఖాన్‌లు ధారాళంగా పరుగులిచ్చేస్తున్నారు. వీటిని సరిచేస్తేనే పాక్‌పై భారత్ పైచేయి సాధిస్తుందని అంచనా. పాక్‌తో జరిగే మ్యాచ్‌కోసం భారత్ భారీ మార్పులు చేసే ఛాన్స్ ఉంది. హాంకాంగ్‌తోజరిగిన మ్యాచ్‌కు దూరం అయిన పాండ్యా తిరిగి జట్టులోకి వస్తాడు. గాయపడ్డ రవీంద్ర జడేజా స్థానంలోకూడా ఎవరిని పిలుస్తారన్నదే ఉత్కంఠగా ఉంది. రాహుల్‌కు మరో ఛాన్స్ ఉంటుందా అనేది కూడా తేలాలి. ద్రవిడ్ ఆలోచనను బట్టిచూస్తే ఆవేశ్‌ఖాన్‌పై వేటుపడే అవకాశం ఉంది. కెఎల్‌రాహుల్‌కు మరో అవకాశం దక్కవచ్చు. జడేజాస్థానంకోసం అక్షర్‌పటేల్, దీపక్ హుడాల్లో ఒకరు వస్తారు. పటేల్ జడేజాలాగే లెఫ్టార్మ్ స్పిన్నర్, ఎడమచేతి వాటం బ్యాటర్. స్పిన్నర్లను ఎదుర్కోవాలంటే ఎడంచేతి బ్యాటర్లు జట్టులో ఉండాలి. పంత్‌రూపంలో ఒకరు ఉన్నా మరొకబ్యాటర్ ఉంటే మంచిది. అదేక్రమంలోచూస్తే జడేజా స్థానంలో అక్షర్‌పటేల్ బరిలోకి దిగుతాడు. లేదంటే దీపక్ హుడాకు ఛాన్స్ దక్కుతుంది. అదేసమయంలో పాకిస్థాన్‌కూడా బలంగా ఉంది. రిజ్వాన్ సూపర్‌ఫామ్‌లో ఉండటం, ఫకర్‌జమాన్ కూడా ఫామ్‌లోకి రావడం జట్టుకు కలిసొస్తుంది. నసీంషా, రావూఫ్ షాదాబ్‌ఖాన్, నవాజ్‌రూపంలో జట్టులో నాణ్యమైన బౌలర్లుఉన్నారు. అయితే బాబర్‌ఆజమ్ ఫామ్ కొంచెం ఆందోళన కలిగిస్తోంది. మరోసారి రెండుజట్లమధ్య గట్టిపోటీ మాత్రం ఖాయం అనిచెప్పాలి. భారత్‌జట్టులో కెఎల్‌రాహుల్/దీపక్‌హుడా, రోహిత్‌శర్మతోపాటు కోహ్లీ, సూర్య కుమార్ యాదవ్, హార్థిక్ పాండ్యా, రిషబ్‌పంత్, దినేశ్ కార్తీక్, అక్షర్‌పటేల్, భువనేశ్వర్‌కుమార్, చాహల్, అర్షదీప్‌సింగ్‌లుంటారని అంచనా.



## టెన్నిస్‌కు గుడ్‌బై చెప్పిన

# సెరెనా విలియమ్స్

**న్యూయార్క్:** టెన్నిస్‌లో ఒక శకం ముగిసింది. అమెరికన్ టెన్నిస్ స్టార్ సెరెనా విలియమ్స్ టెన్నిస్‌కు వీడ్కోలుపలికింది. కొన్ని నెలలక్రితమేయుఎస్ ఓపెన్ తర్వాత టెన్నిస్‌కు గుడ్‌బై చెపుతానని ప్రకటించిన సంగతి తెలిసిందే. శనివారం ఉదయం జరిగినమహిళల సింగిల్స్ మూడోరౌండ్‌పోరులో సెరెనా విలియమ్స్ 7:5, 6:7, 6:1తో ఆస్ట్రేలియా స్టార్ అజ్లా తొమిజనోవిచ్‌చేతిలో ఓటమి పాలయింద. మూడుసెట్లపాటు హోరాహోరీసాగిన ఈమ్యాచ్‌లో సెరీనాకు ఓటమి తప్పలేదు. 16 ఏళ్ల వయసులో అక్క వీనస్ విలియమ్స్ అడుగుజాడల్లో నడుస్తు సెరెనా ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్‌గా 1995లో అడుగుపెట్టింది. ఆరంభంలో పెద్దగా విజయాలు సాధించలేకపోయినా 1999లో యుఎస్ ఓపెన్ గ్రాండ్ స్లామ్‌ను నెగ్గి తన టైటిల్‌వేటను ప్రారంభించింది. తనకెరీర్‌లో ఏకంగా 23 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గి రికార్డు సాధించింది. టెన్నిస్ స్టార్లుగా ఉన్న రాఫెల్ నాదల్, నొవాక్ జోకోవిచ్, రోజర్ ఫెదరర్‌కూడా సెరెనాకంటే తక్కువ టైటిల్స్ నెగ్గినవారే. సెరెనా తన చివరి గ్రాండ్‌స్లామ్‌ను 2017లో సాధించింది. మార్గరెట్‌కోర్ట్ రికార్డును సెరెనా బద్దలు కొడుతుందని భావించినా ఒక్కటైటిల్ దూరంలో నిలిచిపోయింది. తన కెరీర్‌లో ఆస్ట్రేలియా ఓపెన్‌ను ఏడుసార్లు, ఫ్రెంచ్ ఓపెన్‌ను మూడుసార్లు వింబుల్డన్‌ను ఏడుసార్లు,యుఎస్ ఓపెన్‌ను ఆరుసార్లు నెగ్గింది. ఇక డబుల్స్‌లో అక్క వీనస్‌తోకలిసి బరిలోకి దిగిన ఆమె అక్కడా సంచలనాలు నమోదుచేసింది. డబుల్స్ విభాగంలో సెరెనా 14 గ్రాండ్‌స్లామ్‌లు నెగ్గింది. నాలుగు ఒలింపిక్ బంగారుపతకాలను కూడా సాధించింది. 2012లో సింగిల్స్‌లో పసిడిని నెగ్గిన ఆమె 2000, 2008, 2012లలో డబుల్స్‌లోనూ ఘనతసాధించింది. సెరెనా విలియమ్స్ 2017 సెప్టెంబరు ఒకటవ తేదీ పండంటి ఆడశిశువుకు జన్మనిచ్చింది. రెండునెలల గర్భిణిగా ఆస్ట్రేలియన్ ఓపెన్‌ను గెలడం సెరెనాకే సాధ్యమయింది.

# సన్‌రైజర్స్ హెడ్‌కోచ్‌గా లారా



**చెన్నై:** భారత్ టి20 లీగ్‌లో హైదరాబాద్ ఫ్రాంచైజీ కొత్తసీజన్‌కు కొత్తకోచ్‌ను నియమించుకుంది. గత సీజన్‌వరకూ సలహాదారు బ్యాటింగ్‌కోచ్‌గా బాధ్యతలు నిర్వహించిన విండీస్ మాజీ అటగాడు బ్రియాన్ లారాను ప్రధానకోచ్‌గా నియమించింది.ప్రస్తుత ప్రధాన కోచ్ టామహూడీని హైదరాబాద్ ఫ్రాంచైజీ పక్కన పెట్టింది. ఈక్రమంలో టామ్‌మూడీ సేవలు ఏవిధంగా వినియోగించుకుంటుందో ఫ్రాంచైజీ వెల్లడించ లేదు. క్రికెట్ దిగ్గజం బ్రియాన్‌లారాను వచ్చేసీజన్ కోసం హైదరాబాద్ ప్రధానకోచ్‌గా నియమించామని ట్వీట్‌చేసింది. టామ్‌మూడీ ప్రధాన కోచ్‌గా ఉన్న 2013:2019వరకూ హైదరాబాద్ విజయాలతో దూసుకుపోయింది. 2016లో టైటిల్‌ను సొంతంచేసుకుంది. 2020, 21లో మూడీ హైదరాబాద్ ఫ్రాంచైజీకి డైరెక్టర్‌గా వ్యవహరించాడు. ఇక గత సీజన్‌లో లక్ష్మణ్‌స్థానంలో మూడీ ప్రధాన కోచ్‌బాధ్యతలు తిరిగిచేపట్టాడు. అయితే గతసీజన్‌లో మాత్రం హైదరాబాద్ ఎనిమిదోస్థానంలో టోర్నీని ముగించింది. మూడీ కాంట్రాక్టును పొడిగించకుండా ఆతని స్థానంలో బ్రియాన్ లారాను నియమించింది. ఇప్పటికే రెండుదఫాలుగా మూడీ కాంట్రాక్టుపొడిగించిన సన్‌రైజర్స్ మూడోసారి ఛాన్స్ ఇవ్వలేదు. అయితే టామ్‌మూడీ వచ్చే ఏడాదిజనవరిలో ప్రారంభం అయ్యే ఇంటర్నేషనల్ లీగ్ ట్వంటీ20కి డిజర్ట్ వైపర్స్ టీమ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఐపిఎల్,ఎఎల్టీకి ఒకేసారి సేవలు అందించడం కష్టం అవుతున్నందు వల్లనే టామ్ మూడీకూడా సన్‌రైజర్స్‌కు స్వస్తిచెప్పినట్లు తెలుస్తోంది.

# టీమిండియా లాడ్లాస్

## సంపద సృష్టిలో బిసిసిఐకి సాటిలేరు

## పాక్ మాజీ కెప్టెన్ హఫీజ్ తలతిక్క వ్యాఖ్యలు



**కరాచి:** సంపదసృష్టిలో భారత్ క్రికెట్‌మండలి దానికదే సాటి. ఎవరైతే స్పాన్సర్‌షిప్ ఎక్కువ ఉండి క్రికెటర్లు బాగారాణిస్తారో వారికే ఆదరణ ఎక్కువ ఉంటుంది. బిసిసిఐనుంచి పెద్దమొత్తంలో రాబడి వస్తున్నందున అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి)కూడా బిసిసిఐ విషయంలో సానుకూలంగా ఉంటోందని హఫీజ్ ఆరోపించాడు. అలాగే భారత్ జట్టు ఆడే ద్వైపాక్షిక సిరీస్‌లకుకూడా పెద్ద ఎత్తున స్పాన్సర్స్ దొరుకుతున్నారని హఫీజ్ చెప్పాడు. పాకిస్థాన్‌కి ఆవిధమైన సపోర్టు లభించడం లేదని హఫీజ్ పెదవి విరిచాడు. సొసైటీలోఎవరైతే బాగా సంపాదిస్తున్నారో వారిని అందరూబాగాప్రేమిస్తారు. ఆతడిని ఎక్కువమంది ఇష్టపడుతుంటారు. దాంతో అందరినుంచి ఆతనికే ఎక్కువగా ముద్దులు కూడా వస్తాయి. భారత్‌కూడా ఇపుడు క్రికెట్‌లో ఎక్కువ సొమ్ములు ఆర్జిస్తోంది. టీమిండియా ఎక్కడ ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడినాజాక్‌పాట్‌గా స్పాన్సర్‌షిప్ లభిస్తోంది. ఈ విషయాలు ఎవ్వరు కాదనలేని వాస్తవం, అందుకే టీమిండియాను లాడ్లాస్ అని పిలుస్తా. అని హఫీజ్ వ్యాఖ్యలుచేయడంతో టీమిండియాఫాన్ మొత్తంరివర్స్ జోకులతో హఫీజ్‌ను ఒక ఆటాడేసుకుంటున్నారు. షోలో యాంకర్ భారత్ బాగా ఆడుతోంది కాబటి వాళ్లు అందరికీ ఇష్టలయ్యారా లేక బాగా సంపాదిస్తున్నందుకా అని ప్రశ్నిస్తే ఆతడు అది రెండో విషయం అంటూ సమాధానం దాటవేసాడు.

# హైక్యాచ్‌తో ఫుట్‌బాలర్ గిన్నెస్ రికార్డు



**కాన్‌బెర్రా:** క్రికెట్‌లో హైక్యాచ్‌లు, హై ఓల్టేజి గోల్డెన్ డక్‌లు తరచూ చూస్తాం. అయితే ఫుట్‌బాల్‌లో హైక్యాచ్‌లు ఎప్పుడూ చూడలేదు. అలాంటిది గిన్నిస్ ప్రపంచరికార్డులు సాధించేదిశగా ఒక ఫుట్‌బాలర్ అత్యంత ఎత్తునుంచి వచ్చినబాల్‌ను ఒడిసిపట్టుకున్నాడు. ఆస్ట్రేలియాకు చెందిన మాజీ ఫుట్‌బాల్ స్టార్‌బ్రెండన్ ఫెవోలా అత్యంతఎత్తునుంచి విసిరిన ఫుట్ బాల్‌ను అందుకుని రికార్డుసాధించాడు. హెలికాప్టర్‌లో వెళ్లిన బృందం దాదాపు 727.98 అడుగుల ఎత్తునుంచి బంతిని విసిరితే బ్రెండన్ పవోలా అలవోకగా పట్టుకున్నాడు. దీనితో 2021లో అమెరికన్ ఫుట్‌బాల్ ఆటగాడు రికార్డును బ్రేక్ చేసాడు. అంతకుముందు అమెరికన్ ఫుటల్‌బాలర్ రాబ్‌గ్రోన్‌కోవస్కీ 600 మీటర్ల ఎత్తునుంచి విసిరిన బంతిని అందుకుని గిన్నీస్ రికార్డునమోదుచేయగా తాజాగా ఆరికార్డును బ్రెండన్ పవోలా బద్దలుకొట్టి తనపేరిట లికించుకున్నాడు. దీనికి సంబంధించిన విడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

# వరల్డ్ నంబర్ 5 స్థానానికి భారత్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు అనేది మరోసారి రుజువైంది. తన సామ్రాజ్యవాదంలో భారతవనరులను ఏకంగా 200 సంవత్సరాల పాటు కొల్లగొట్టిన బ్రిటన్ ఆర్థికంగా నేడు వెనకబడింది. ప్రపంచంలో బలమైన శక్తిగా ఎదుగుతున్న భారత్ యూకేను వెనక్కి నెట్టింది. దీనిపై యావత్ భారత్‌తో పాటు వ్యాపారవేత్తలు కూడా హర్షం వ్యక్తంచేస్తున్నారు. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో 2008లో వచ్చిన ఆర్థిక మాంద్యం అనేక దేశాలను అతలాకుతలం చేసింది. దాని తర్వాత మళ్లీ కరోనా కారణంగా ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలుమళ్లీ మందగించాయి. వీటికి తోడు కోలుకుంటున్న సమయంలోనే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ద్రవ్యోల్బణం ఊపందుకుంది. సరఫరా వ్యవస్థలు స్తంభించడం, ఇబ్బందులకు గురికావడం వల్ల ఉత్పాదకత మళ్లీ దెబ్బతింది. కరోనా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యంగా అగ్రరాజ్యాలుగా పరిగణించబడే టాప్-10 దేశాల్లో భారీ మార్పు వచ్చింది. అయితే రష్యాకు మిత్రదేశంగా ఉన్న భారత్ సహా పలు దేశాలు మాత్రం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతున్నాయి. దీంతో ప్రపంచంలోని టాప్-10 ఆర్థిక దేశాల జాబితాలో 5వ స్థానంలో ఉన్న బ్రిటన్ ఇప్పుడు 6వ స్థానానికి పడిపోయింది. యూకేను వెనక్కినెట్టి భారత్ ఆస్థానాన్ని దక్కించుకుంది. బ్రిటన్ ఆర్థిక వ్యవస్థ, వ్యాపారం అధ్వాన్న స్థితిలో ఉంది. ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల కారణంగా 5వ స్థానంలో ఉన్న బ్రిటన్ ఆర్థిక వ్యవస్థ 6వ స్థానానికి దిగజారింది. అక్కడి ప్రభుత్వం నుంచి చాలా మంది మంత్రులు రాజీనామా చేశారు. కొత్త ప్రధాన మంత్రి ఎవరు అనే రేసులో లిజ్ ట్రస్ ముందంజలో ఉండగా, బ్రిటన్ భారతీయుడైన రిషి సునక్ వెనుకంజలో ఉన్నారు.

# మూడో రోజూ తగ్గిన పసిడి ధరలు




**ముంబై, సెప్టెంబరు 3:** గత మూడు రోజులుగా బంగారం ధరలు తగ్గుతూ వస్తున్నాయి. ఈ మూడు రోజుల్లో తులం బంగారంపై ఏకంగా రూ.900కుపైగా తగ్గింది. ఇక శనవారం దేశ రాజధాని న్యూఢిల్లీలో 10 గ్రాములకు రూ.170 వరకు తగ్గింది. 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.46,550, 24 క్యారెట్ల బంగారం ధర రూ.50,780గాఉంది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,400వద్ద కొనసాగుతుండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.50,620గా ఉంది. చెన్నైలో శనివారం 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,950గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.51,220 వద్ద కొనసాగుతోంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,450 వద్ద కొనసాగుతుండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.50,670గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ.46,400గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.50,620గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.46,400గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.50,620గా ఉంది. విశాఖపట్నంలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,400గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.50,620గా ఉంది. ఇక వెండి విషయానికి వస్తే రెండు రోజులుగా తగ్గుముఖం పట్టినా, శనివారం మాత్రం స్థిరంగా కొనసాగాయి. అయితే ఇది తెలుగు రాష్ట్రాలకే పరిమితం ఢిల్లీలో మాత్రం కిలో వెండిపై ఏకంగా రూ.700 పెరిగింది. శనివారం న్యూఢిల్లీలో కిలో వెండి ధర రూ.52,300 కాగా, ముంబైలో రూ.52,300 వద్ద కొనసాగుతోంది. ఇక హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో కిలో వెండి ధర రూ.58వేలుగా కొనసాగుతోంది.

# విశ్వ విపణిలో క్రూడ్ ధరల పతనం



**ముంబై, సెప్టెంబరు 3:** అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టాయి. బ్రెంట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో బ్యారెల్ ఒక్కింటికి 93.28 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్‌లో ఈ ధర మరింత తక్కువగా కనిపించింది. 87.16 డాలర్ల వద్ద ట్రేడింగ్ నమోదైంది. ఈ మధ్యకాలంలో స్థిరంగా ఉంటూ వచ్చిన క్రూడాయిల్ ధరలు శనివారం మాత్రం నేలచూపులు చూశాయి. క్రూడాయిల్ ధరలు భారీగా తగ్గుముఖం పట్టినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం వాహనదారులకు ఎలాంటి ఊరట కల్పించట్లేదు. 100 డాలర్ల దిగువన క్రూడాయిల్ ధరలు చేరితే సాధారణంగా ఇంధన ధరలను తగ్గించడం ఆనవాయితీగా భావిస్తుంటారు. అలాంటి పరిస్థితి ఇప్పుడు లేదు. చాలా రోజులుగా 100 డాలర్లకు దిగువనే బ్యారెల్ ధర కొనసాగుతున్నా కేంద్రం మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించడంపై దృష్టిసారించట్లేదు. శనివారం ఢిల్లీలో పెట్రోల్ ధర లీటరుకు రూ.96.72, డీజిల్ ధర రూ.89.62గా నమోదయ్యాయి. ముంబైలో లీటరు పెట్రోల్ ధర రూ.111.35 నుంచి 106.35కి దిగివచ్చింది. డీజిల్ ధర రూ.97.28 నుంచి రూ.94.28 పైసలకు పడిపోయింది. కోల్‌కతాలో పెట్రోల్ ధర రూ.106.03, డీజిల్ ధర రూ.92.76, చెన్నైలో లీటరు పెట్రోల్ ధర రూ.102.63, డీజిల్ ధర రూ.94.24గా నమోదైంది. బెంగళూరులో పెట్రోల్ ధర రూ.101.94, డీజిల్ ధర రూ.87.89, లక్నోలో పెట్రోల్ ధర రూ.96.57, డీజిల్ ధర రూ.89.76, విశాఖపట్నంలో లీటరు పెట్రోల్ ధర రూ.110.48, డీజిల్ ధర రూ.98.38పైసలుగా రికార్డయింది. హైదరాబాద్‌లో లీటరు పెట్రోల్ ధర రూ.109.66, డీజిల్ ధర రూ.97.82, పాట్నాలో పెట్రోల్ ధర రూ.107.24, డీజిల్ ధర రూ.94.04, తిరువనంతపురంలో పెట్రోల్ ధర రూ107.87, డీజిల్ ధర రూ.96.67గా నమోదయ్యాయి.

# చైనా లోన్ యాప్స్‌కు ఇడి షాక్



**బెంగళూరు, సెప్టెంబరు 3:** ఆన్‌లైన్ పేమెంట్ సంస్థలు రేజర్‌పే, పేటిఎం, క్యాష్‌ఫ్రీ సంస్థలకు చైనీస్ లోన్ యాప్‌ల అక్రమ దందా సెగ చుట్టుకుంటోంది. కర్ణాటక రాజధాని నగరంలో ఆరు ప్రాంగణాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ భారీ సోదాలు నిర్వహించింది. ఈ దాడుల్లో చైనీయుల నియంత్రణలో ఉన్న ఈ సంస్థల ఖాతాల్లోని రూ.17 కోట్ల విలువైన నిధులను స్వాధీనం చేసుకున్నట్లు ఇడి తెలిపింది. పేటిఎం పేమెంట్ సర్వీసెస్ లిమిటెడ్, రేజర్‌పే, క్యాష్‌ఫ్రీ పేమెంట్స్‌కు చెందిన బెంగళూరులోని పలు ఆఫీసుల్లో దాడులు కొనసాగుతున్నాయని ఇడి శనివారం తెలిపింది. ఇండియాకు చెందిన వారి నకిలీ ఐడీలతో, డమ్మీ డైరెక్టర్లుగా అవతరించి అనుమానిత, చట్టవిరుద్ధమని ఆదాయాల్ని ఆర్జిస్తున్నారని ఇడి ఆరోపించింది. మొబైల్ ద్వారా తక్కువ మొత్తంలో లోన్ ఎరవేసి, ఆ తర్వాత వారిని తీవ్రంగా వేధించడం లాంటి వాటికి సంబంధించి అనేక సంస్థలపై, వ్యక్తులపై బెంగళూరు పోలీస్ సైబర్ క్రైమ్ స్టేషన్ దాఖలు చేసిన 18 ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా మనీలాండరింగ్ కేసును రూపొందించినట్లు ఇడి తెలిపింది. కాగా పేటిఎం, రేజర్‌పే సహా దేశంలోని పలు పేమెంట్ గేట్‌వే కంపెనీలపై ఇడి ఇప్పటికే నిఘా పెట్టిన విషయం విదితమే.

# లింక్డ్ ఇన్‌కు శంతను దేశ్ పాండే గుడ్‌బై

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** ఉద్యోగాల్లోకి కొత్తగా ప్రవేశించే ఫ్రెషర్లను ఉద్దేశించిచేసిన సూచన కారణంగా బాంబే షేవింగ్ కంపెనీ సిఇఒ శంతను దేశ్ పాండే తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా, ఏకంగా ప్రొఫెషనల్స్ నెట్‌వర్క్ లింక్డ్ ఇన్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఫ్రెషర్లు మొదట్లో 4-5యేళ్లపాటు, రోజుకు 18 గంటల పాటు పనిచేయాలని దేశ్ పాండే సూచించారు. దీనికి నెటిజన్లు విమర్శలతో విరుచుకుపడ్డారు. అంతేకాకుండా దేశ్ పాండే తల్లిదండ్రులకు సైతం మెస్సేజ్‌లు పంపుతున్నారు. దీంతో దేశ్ పాండే తన తాజా స్పందనను వ్యక్తం చేశారు. లింక్డ్ ఇన్ పై చివరి పోస్ట్ పెట్టారు. లింక్డ్ ఇన్‌పైఇదే నా చివరి పోస్ట్. నా పోస్ట్ బాధపెట్టి ఉంటే నన్ను క్షమించండి. సందర్భాన్ని, సూక్ష్మభేదాన్ని నేను అర్థం చేసుకున్నాను అని దేశ్ పాండేపేర్కొన్నారు. మీ కుమారుడు బానిస స్వభావం కలిగిన యజమాని అంటూ తన తల్లిదండ్రులకు కొందరు సందేశాలు పంపినట్లు వెల్లడించారు. నిజానికి కెరీర్ ఆరంభంలో అధిక సమయం పాటు కష్టించి పనిచేయడం ద్వారా మెరుగైన ఫలితాలు రాబట్టొచ్చని, తద్వారా మంచి పునాది వేసుకోవచ్చన్నదే దేశ్ పాండే ఉద్దేశ్యం. కానీ ఫ్రెషర్లు ఉద్యోగం- వ్యక్తిగత జీవనానికి సమ ప్రాధాన్యం ఇవ్వకుండా నిరుత్సాహపరుస్తున్నారంటూ కొందరు తప్పుబట్టడం ఆయన్ను బాధకు గురిచేసింది.

# వాణిజ్యం

## రూ.1.14 లక్షల కోట్ల ఐటీ రీఫండ్



**ముంబై, సెప్టెంబరు 3:** ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 31, 2022 మధ్య 1.97 కోట్ల కంటే ఎక్కువ మంది పన్ను చెల్లింపుదారులకు రూ.1.14 లక్షల కోట్లకుపైగా టాక్స్ రీఫండ్‌లను జారీచేసినట్లు ఆదాయపు పన్ను శాఖ తెలిపింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సిబిడిటి) 1,96,00,998 కేసుల్లో రూ.61,252 కోట్ల రీఫండ్‌లను జారీ చేసింది. 1,46.871 కేసుల్లోరూ.53,158 కోట్ల కార్పొరేట్ పన్ను రీఫండ్‌లు జారీచేసినట్లు ఆ శాఖ వెల్లడించింది. యేడాది క్రితంతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి నాలుగు నెల్లో కార్పొరేట్ పన్ను వసూళ్లు 34శాతం వేగవంతమైన వృద్ధిని కనబరిచినట్లు ఆదాయపు పన్ను శాఖ తెలిపింది. సిబిడిటి చైర్మన్ నితిన్ గుప్తా మాట్లాడుతూ, బడ్జెట్‌లో రూ.14.20 లక్షల కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నామని, ప్రస్తుతం ప్రత్యక్ష పన్ను వసూళ్ల ట్రెండ్ చాలా ప్రోత్సాహకరంగా ఉందని అన్నారు.

# బిల్‌గేట్స్‌కు భారత్ కోర్టు నోటీసులు..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** అమెరికా దిగ్గజ వ్యాపారవేత్త బిల్‌గేట్స్ మరో వివాదంలో చిక్కుకున్నారు. తన కుమార్తె కరోనా టీకా వల్లే మరణించిందంటూ ఒక వ్యక్తి కోర్టును ఆశ్రయించాడు. ఈ తరుణంలో బిల్‌గేట్స్, సెరమ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎస్ఐఐ), డ్రగ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా (డిజిసిఐ), మహారాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికి బాంబే హైకోర్టు నోటీసులు జారీచేసింది. తన కుమార్తె మరణానికి 'వ్యాక్సిన్ డెత్' కారణమంటూ ఒక వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై సమాధానం ఇవ్వవలసిందిగా బాంబే హైకోర్టుపైన పేర్కొన్న వారికి నోటీసులు జారీచేసింది. ఆ వ్యక్తి తన అభ్యర్థనలో కుమార్తె మరణానికి కోవిషీల్డ్ టీకా కారణమంటూ నిందించాడు. భారతీయ వ్యాక్సిన్ తయారీదారు నుంచి రూ.వెయ్యి కోట్ల నష్టపరిహారాన్ని డిమాండ్ చేశాడు. సదరు వ్యక్తి అభ్యర్థనపై సమాధానం చెప్పాలంటూ కోర్టు బిల్‌గేట్స్, సీరమ్ ఇనిస్టిట్యూట్, డిజిసిఐ బాంబే హెచ్‌సి నోటీసు అందుకుంది. దీంతో ప్రపంచ కుబేరుడి పేరు మరోసారి వార్తల్లోకి వచ్చింది. పిటీషనర్ దిలీప్ లున్వత్ మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ ఈ పిటిషన్‌పై ప్రతివాదులుగా చేర్చబడ్డారు. ఆగస్టు 26న పిటీషన్‌లోని ప్రతి వాదులందరికీ న్యాయమూర్తులు ఎస్వీ గంగాపూర్వాలా, మాధవ్ జామ్దార్‌లతో కూడినడివిజన్ బెంచ్ నోటీసులు జారీచేసింది. ఈ కేసు విచారణను నవంబర్ 17కి వాయిదా వేసింది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 100 |
| డ్రెస్డ్ | (Dressed) | 122 |
| విత్ స్కిన్ | (with skin) | 177 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 201 |

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.